మరవరాని మన చరిత్ర
రూ॥40/-
పేజీలు:40

నవచేతన పబ్లిషింగ్ హౌస్
నవచేతన పబ్లిషింగ్ హౌస్
గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ (నాగోల్), హైదరాబాద్-68. ఫోన్: 040-29884453/54
E-mail: navachethanaph@gmail.com
నవచేతన బుక్ హౌస్
బ్యాంక్ స్ట్రీట్(అబిడ్స్),హిమాయత్‌నగర్, కొండాపూర్, బండ్లగూడ(నాగోల్)- హైదరాబాద్ హన్మకొండ.



www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★



రాహుల్ గాంధీపై బిజెపి కుట్రపూరిత కేసు
గ్యాస్ ట్యాంకర్‌ను ఢీకొన్న ట్రక్కు
ప్రపంచ స్థాయికి వ్యవసాయ వర్సిటీ
ఆటో డ్రైవర్ల 'చలో అసెంబ్లీ'
లోపలి పేజీల్లో



సంపుటి 08, సంచిక: 25 | శనివారం | 21-12-2024 | మహబూబ్‌నగర్ Published from: Mahabubnagar, Hyderabad, Khammam, Karimnagar పేజీలు: 12 | వెల రూ. 5.00


# శాసనసభలో బిఆర్‌ఎస్ రచ్చ

● స్పీకర్ వైపు పేపర్లు, పుస్తకాలు విసిరిన గులాబీ పార్టీ ఎంఎల్‌ఎలు ● 'భూ భారతి బిల్లు' అడ్డుకునేందుకు యత్నం ● మార్షల్స్‌ను తోసేసిన సభ్యులు ● ఫార్ములా ఈ – కార్ రేస్ కేసుపై చర్చకు మొండిపట్టు ● స్పీకర్ స్థానం వైపు దూసుకెళ్లేందుకు ప్రయత్నించిన హరీశ్ రావు



ప్రజాపక్షం/హైదరాబాద్

రాష్ట్ర ప్రజలకు అత్యంత ప్రాముఖ్యత కలిగిన 'భూ భారతి బిల్లు'పై శాసనసభలో చర్చ జరగకుండా బిఆర్‌ఎస్ సభ్యులు అడ్డుకునేందుకు తీవ్రంగా ప్రయత్నించారు. 'ఫార్ములా ఈ –కార్ రేస్ కేసు' చర్చకు అవకాశం కల్పిస్తేనే భూ భారతి బిల్లుపై చర్చకు సహకరిస్తామని బిఆర్‌ఎస్ సభ్యులు పట్టుబట్టారు. బిల్లుపై చర్చ సాగకుండా మంత్రి, ప్రతిపక్ష సభ్యులు మాట్లాడకుండా వారు అడ్డుతగిలారు. చివరికి స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌పై కాగితాలు, పుస్తకాలు విసిరేశారు. ఒక దశలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రసంగాన్ని అడ్డుకునేందుకు బిఆర్‌ఎస్‌కు చెందిన సభ్యుడు ప్రయత్నించడం పట్ల సభలో మిగిలిన సభ్యులు తీవ్ర ఆగ్రహం తరువాయి 2లో

## రూ.600 కోట్లు దోచిపెట్టేందుకే..

'ఫార్ములా ఈ –రేస్' నిర్వాహకులు తనను కలిసినప్పుడే కెటిఆర్ బండారం బయటపడిందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. 'ఈ–రేస్'లో రూ.55 కోట్లు కాదని, మొత్తంగా రూ.600 కోట్లు దోచిపెట్టేందుకే మాజీ మంత్రి కెటిఆర్ ఒప్పందం చేసుకున్నారని విమర్శించారు. ఫార్ములా రేసు వ్యవహారంలో తాము ఎక్కడైనా చర్చకు సిద్ధమేనని,అవసరమైతే బిఆర్‌ఎస్ కార్యాలయానికి వెళ్లేందుకు కూడా సిద్ధమని ప్రకటించారు.ప్రస్తుతం దీనికి సంబంధించి ఎసిబి, హైకోర్టులో తరువాయి 2లో

## మాట్లాడనివ్వరా?

**అధికారంలో ఉన్నా... ప్రతిపక్షంలో ఉన్నా... గొంతు నొక్కుతారా? : కూనంనేని**

'ధరణి' పేరుతో భూమాతను, రైతులను గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం బంధిస్తే, ఆ సంకెళ్లను విడిపించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'భూ భారతి' బిల్లును బిఆర్‌ఎస్ ఉద్దేశపూర్వకంగానే అడ్డుకుంటుందని కూనంనేని సాంబశివరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్ల పాలనలో బిఆర్‌ఎస్ ప్రజల గొంతు నొక్కిందని, అప్పుడు అధికారంలో ఉండి ఎవ్వరినీ మాట్లాడనివ్వలేదని, ఇప్పుడు ప్రతిపక్షంలో ఉంటూ శాసనసభలో ఎవరినీ మాట్లాడనివ్వడంలేదని తరువాయి 2లో

## బిఆర్‌ఎస్‌కు కుటుంబ ప్రయోజనాలే ముఖ్యం

**శాసనసభలో అక్బరుద్దీన్ ఒవైసి**

బిఆర్‌ఎస్ సభ్యులకు ప్రజల కంటే, ఒక కుటుంబం, ఒక వ్యక్తి ప్రయోజనాలే ముఖ్యమని ఎంఐఎం శాసనసభాపక్ష నేత అక్బరుద్దీన్ ఒవైసీ దుయ్యబట్టారు. 'బిఆర్‌ఎస్, కెసిఆర్' నేర్పించిన సంస్కారం ఇదేనా? అని నిలదీశారు. తాము తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల కోసం చర్చిస్తుంటే, బిఆర్‌ఎస్ మాత్రం ఒక వ్యక్తి ప్రయోజనాల కోసం చర్చకు పట్టుపడుతోందన్నారు. సభలో బిఆర్‌ఎస్ వ్యవహరించిన తీరును ఆయన విచారకరమైన రోజుగా తరువాయి 2లో

# భూ వివరాలు దేశం దాటాయ్!



"రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, ఆరుట్ల రాంచంద్రారెడ్డి, ఆరుట్ల కమలాదేవి, ధర్మభిక్షం, మల్లు స్వరాజ్యం, భీమిరెడ్డి నర్సింహారెడ్డి ఇలా ఎంతో మంది కమ్యూనిస్టు యోధులు భూపోరాటాలు చేశారు. భూమిని కాపాడుకునే క్రమంలోనే దొడ్డి కొమురయ్య లాంటివారు ప్రాణాలు కోల్పోయారు.పేదల భూములను రక్షించేందుకే పటేల్ పట్వారీ వ్యవస్థను గతంలో రద్దు చేశారు. భూమిలేని పేదలకు ఇందిరాగాంధీ ప్రభుత్వం భూమి ఇచ్చి ఆత్మగౌరవం నిలబెట్టింది. ఆక్రమణలు తొలగించి రైతుల హక్కులు కాపాడేందుకు గతంలో ప్రభుత్వాలు అనేక చట్టాలు తెచ్చాయి."

● నేరగాళ్లకు అందజేత ● అలాంటి నేరాలకు పాల్పడిన వారికి శిక్ష వేయాలంటే చట్టాలన్నీ చదవాల్సిందే ● యువరాజు సన్నిహితుడికి ధరణి పోర్టల్ ● అసెంబ్లీలో సిఎం రేవంత్ రెడ్డి మండిపాటు ● ఆత్మగౌరవం నిలబెట్టేది భూమేనని వ్యాఖ్య

ప్రజాపక్షం/హైదరాబాద్

ధరణి పేరుతో తెలంగాణ రాష్ట్రంలోని భూముల వివరాలన్నీ ఆర్థిక నేరాలకు పాల్పడిన కంపెనీల ద్వారా దేశం దాటించారని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. ప్రజలను మోసం చేసి, వారి భూముల వివరాలను నేరగాళ్లకు అందించారని, ఇటువంటి నేరాలకు పాల్పడిన వారికి ఏ శిక్ష విధించాలో తెలియాలంటే చట్టాలన్నీ చదవాలన్నారు. యువరాజుకు అత్యంత సన్నిహితుడైన గాదె శ్రీధర్‌రాజుకు ధరణి పోర్టల్‌ను అప్పగించారన్నారు.రాష్ట్రంలో ప్రతి సమస్య కూడా భూమితోనే ముడిపడిందని, తెలంగాణలో ప్రజల ఆత్మగౌరవం నిలబెట్టేదే భూమి అని సిఎం అన్నారు. శాసన సభలో "తెలంగాణ భూ భారతి బిల్లు2024" పైన ఈ శుక్రవారం జరిగిన చర్చలో సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. ధరణి పేరుతో బిఆర్‌ఎస్ నాయకుల అరాచకం, దుర్మార్గం చెప్పలేని స్థాయికి వెళ్లిందన్నారు. ధరణి నిర్వహణలో ఎలాంటి మార్పులు చేయాలన్నా తరువాయి 2లో

# వేట కుక్కల్లా భూ దోపిడీ

● ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహిస్తాం ● ధరణి పోర్టల్ తప్పుల తడక అనే విషయం కెసిఆర్‌కు తెలుసు ● సభ్య సమాజం సిగ్గు పడేలా బిఆర్‌ఎస్ వ్యవహారం ● రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



శాసన సభలో భూభారతి బిల్లుకు ఆమోదం

ప్రజాపక్షం/హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రం ఇస్తే చాలు.. రాష్ట్రానికి కాపలా కుక్కలా ఉంటానన్న గత బిఆర్‌ఎస్ ప్రభుత్వ పెద్దలు వేట కుక్కలుగా మారి అందినకాడికి దోచుకున్నారని రాష్ట్ర రెవెన్యూ శాఖమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శాసనసభలో అన్నారు. కాపలా కుక్కలు వేట కుక్కలుగా మారి రాష్ట్రంలో భూదోపిడీ చేశాయని, ఈ దోపిడీపై ఫోరెన్సిక్ ఆడిట్ చేయిస్తామని మంత్రి ప్రకటించారు. భూ భారతి బిల్లుపై చర్చ సందర్భంగా మంత్రి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో రూ.1.50 వేల కోట్ల విలువ చేసే భూములు చేతులు మారాయని మంత్రి అన్నారు. లిటిగేషన్‌లో ఉన్న భూములను పార్ట్‌బిలో పెట్టి ఆ భూములను సక్రమం చేసుకున్నారని తెలిపారు. దోచిన భూములను బిఆర్‌ఎస్ నేతలు తమ అస్మదీయులకు విచ్చలవిడిగా రిజిస్ట్రేషన్‌లు చేశారని మంత్రి తెలిపారు. కొన్ని చోట్ల భూములకు యజమానులు ఇక్కడ లేరని, పాకిస్తాన్ వెళ్లిపోయారని, అధికారులు నో ఆబ్జెక్షన్ చెప్పారంటూ ఆ భూములను కూడా కాజేశారన్నారు. ధరణి వల్ల అక్రమంగా రిజిస్ట్రేషన్ అయిన భూమి ముగ్గురు, నలుగురు వ్యక్తుల మీద మాత్రమే బదలాయింపు అయిందన్నారు. బిఆర్‌ఎస్ నేతలు చేసిన అక్రమాలను నిగ్గు తేలుస్తామని మంత్రి చెప్పారు. బిఆర్‌ఎస్ తరువాయి 2లో

## 'ధరణి' పేరుతో భూ మాత బంధీ



● భూ భారతి బిల్లుతో ఆ సంకెళ్ల నుంచి విముక్తి ● సిపిఐ శాసనసభాపక్ష నేత కూనంనేని సాంబశివరావు ● భూ రికార్డులను సవరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

ప్రజాపక్షం/హైదరాబాద్

'ధరణి' పేరుతో భూమాతను, రైతులను గత ప్రభుత్వం బంధిస్తే, ఆ సంకెళ్లను విడిపించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం 'భూ భారతి' బిల్లును ప్రవేశపెట్టిందని సిపిఐ శాసనసభాపక్ష నాయకులు కూనంనేని సాంబశివరావు అన్నారు. నిజమైన సాగుదారులకు ప్రయోజనం కలగాలంటే రద్దు చేసిన ఎస్టేట్ చట్టాన్ని, రక్షిత కౌలుదారు చట్టం క్లాజ్‌లలో, 1971 పాస్ పుస్తకాల చట్టంలో తొలగించిన సెక్షన్ 26ను పునరుద్ధరించాలని, కాస్తుదారుల కాలాన్ని పెట్టాలని, వారసత్వ రిజిస్ట్రేషన్ తీసేయాలని, 70 శాతం ఉన్న సివిల్ కోర్టు వివాదాలకు విముక్తి కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. 'తెలంగాణ భూ భారతి' బిల్లు తెలంగాణకు ఒక వర ప్రసాదం లాంటిదన్నారు. శాసనసభలో శుక్రవారం "తెలంగాణ భూ భారతి (భూమిపై హక్కుల రికార్డ్) బిల్లు 2024"పై జరిగిన చర్చలో కూనంనేనిసాంబశివరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ రికార్డులలో ఆధార్, పాస్‌పుస్తకాలలో తప్పులు, ఒకరి భూమిని మరొకరి పేరుతో ఉన్నాయని, ఇంకా చనిపోయిన వారి పేర్లతోనే రికార్డులు ఉన్నాయని, విస్తీర్ణం ఎక్కువ, తక్కువగా ఉన్నదని ఇలాంటి తప్పులను సవరించాలని సాంబశివరావు ప్రభుత్వాన్ని కోరారు.1948 తర్వాత రైతులకు అసైన్ చేసిన తరువాయి 2లో

# కెటిఆర్‌పై ఇడి కేసు

ఐఎఎస్ అధికారి అరవింద్‌కుమార్, మాజీ హెచ్‌ఎండిఎ సిఇపై కూడా

ఫార్ములా ఈ-రేసు కుంభకోణంపై రంగంలోకి దిగిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్

నేడోరేపో కెటిఆర్‌తో పాటు నిందితులకు ఇడి నోటీసులు



ప్రజాపక్షం/హైదరాబాద్

ఫార్ములా ఈ –కారు రేస్ కుంభకోణంలో ఎసిబి కేసును ఎదుర్కొంటున్న బిఆర్‌ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కెటిఆర్‌పై డైరెక్టరేట్ ఆఫ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ (ఇడి) అధికారులు మనీలాండరింగ్ నిరోధక చట్టం 2002 (పిఎంఎల్‌ఎ)కింద శుక్రవారం కేసు నమోదు చేశారు. ఈ –కారు రేస్ కుంభకోణంలో కెటిఆర్ అటు ఎసిబి, ఇటు ఇడి కేసులు ఎదుర్కోనున్నారు. ఇడి నమోదు చేసిన తాజా ఇసిఐఆర్‌లో ఏ1గా కెటిఆర్, ఎ2గా అప్పటి పురపాలక శాఖ ప్రత్యేక ముఖ్యకార్యదర్శిగా పనిచేసిన సీనియర్ ఐఎఎస్ అధికారి అరవింద్‌కుమార్, ఎ3గా హెచ్‌ఎండిఎ చీఫ్ ఇంజనీర్ (రిటైర్డ్) బిఎల్‌ఎన్ రెడ్డిల పేర్లను చేర్చింది. ఈ కుంభకోణంపై ఇప్పటికే ఎసిబి అధికారులు కెటిఆర్ సహా మిగతా నిందితులపై ఎఫ్‌ఐఆర్ చేసిన విషయం తెలిసిందే. దీంతో అప్రమత్తమైన ఇడి అధికారులు ఈ –కారు రేస్ కుంభకోణానికి సంబంధించిన ఎసిబి ఎఫ్‌ఐఆర్, ఫిర్యాదు కాపీ, కేసుకు తరువాయి 2లో



హైదరాబాద్ బొల్లారంలో ఉన్న రాష్ట్రపతి నిలయంలో శుక్రవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఏర్పాటు చేసిన ఎట్ హోమ్ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

## కాళేశ్వరం వల్ల అప్పులే తప్ప నీళ్లు రాలే...

డిజైన్‌లో లోపాలను, నిబంధనల ఉల్లంఘనలను విచారణ కమిషన్ ముందు ఉంచా

ఎమ్మెల్సీ ప్రొఫెసర్ ఎం.కోదండరామ్ వెల్లడి

ప్రజాపక్షం / హైదరాబాద్



కాళేశ్వరం ప్రాజెక్టు విచారణకు రావడం మాజీ సిఎం కెసిఆర్ బాధ్యత అని టిజెఎస్ అధ్యక్షులు, ఎంఎల్‌సి ప్రొఫెసర్ ఎం.కోదండరామ్ అన్నారు. తాజాగా బిఆర్‌కెఆర్ భవన్‌లో కాళేశ్వరం ప్రాజెక్టు కమిషన్ చైర్మన్ పి.సి.ఘోష్ జరిపిన బహిరంగ విచారణకు కోదండరామ్ హాజరయ్యారు. కాళేశ్వరం విచారణ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్‌లో లోపాలను, నిబంధనల ఉల్లంఘనలను కమిషన్ ముందు ఉంచామని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల అప్పులు తప్ప నీళ్లు రాలేదని ఆయ న చెప్పారు. తెలంగాణ మలిదశ ఉద్యమం కంటే ముందే గోదావరి జలాలపై చాలా అధ్యయనం చేశామని వివరించారు. ప్రాణహిత–చేవెళ్లను అనే క మంది ఇంజనీర్లు ఆలోచించి డిజైన్ చేశారని కోదండరామ్ తెలిపారు. తెలంగాణకు తక్కువ ఖర్చుతో నీళ్లను ఇవ్వడానికి రూపొందించినది ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టు అని, కాళేశ్వరం తరువాయి 12లో

# అసెంబ్లీ ముట్టడికి ఎఐఎస్‌ఎఫ్ యత్నం

దూసుకువచ్చిన విద్యార్థి నేతలు.. అడ్డుకున్న పోలీసులు

నూతన జాతీయ విద్యావిధానాన్ని రద్దు చేయాలని డిమాండ్



ప్రజాపక్షం/హైదరాబాద్

నూతన జాతీయ విద్యావిధానం రద్దు చేయాలని అసెంబ్లీలో తీర్మానం చేయడంతోపాటు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం అఖిల భారత విద్యార్థి సమాఖ్య(ఎఐఎస్‌ఎఫ్) నాయకులు శుక్రవారం అసెంబ్లీ ముట్టడి చేపట్టారు. అసెంబ్లీ వైపు విద్యార్థులు ఒక్కసారిగా దూసుకువచ్చేందుకు యత్నించడంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీంతో కొద్దిసేపు ఇరువర్గాల మధ్యతోపులాట చోటు చేసుకోవడంతో ఉద్రిక్తత ఏర్పడింది. అప్రమత్తమైన పోలీసులు ఎఐఎస్‌ఎఫ్ నాయకుల అదుపులోకి తీసుకుని వివిధ పోలీసు స్టేషన్లకు తరలించారు. ఈ సందర్భంగా ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పుట్ట లక్ష్మణ్‌లు మాట్లాడుతూ నూతన జాతీయ విద్యా విధానం పేరుతో కేంద్ర ప్రభుత్వం పేద మధ్యతరగతి విద్యార్థులకు విద్యను దూరం చేసే కుట్రను చేస్తోందని దీనిని రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. మతతత్వ భావజాలాన్ని విద్యార్థులపై రుద్దాలని కేంద్ర ప్రభుత్వం చూస్తుందని విమర్శించారు. నూతన జాతీయ విద్యా విధానం రద్దు తరువాయి 12లో

# నిరసనలు, ఆందోళనలు

● ప్రతిపక్ష, అధికారపక్ష సభ్యుల పోటాపోటీ నినాదాలు

● పార్లమెంట్ సమావేశాలు నిరవధిక వాయిదా



**న్యూఢిల్లీ :** పార్లమెంట్ ఉభయసభలు శుక్రవారం నిరవధికంగా వాయిదా పడ్డాయి. నవంబర్ 25న ప్రారంభమైన పార్లమెంట్ శీతాకాల సమావేశాలు డిసెంబరు 20తో ముగిశాయి. అదానీ అంశం, జార్జ్ సోరస్‌తో కాంగ్రెస్‌కు గల సంబంధాలు అంబేద్కర్‌పై వ్యాఖ్యలు తదితర అంశాలతో పార్లమెంట్ ఉభయ సభలు శీతాకాల సమావేశాల్లో అట్టుడికిపోయాయి. డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కు అవమానంపై పార్లమెంట్‌లో ఏ గేట్ల దగ్గరా ప్రదర్శనలు నిర్వహించరాదన్న లోక్‌సభ స్పీకర్ ఓమ్ బిర్లా ఆదేశాలపైన ప్రతిపక్ష, అధికార పక్ష సభ్యుల నిరసనల నేపథ్యంలో లోక్‌సభ శుక్రవారం నిరవధికంగా వాయిదా పడింది. శుక్రవారం ఉదయం లోక్‌సభ సమావేశమైన వెంటనే 'ఒక దేశం, ఒకే ఎన్నికల'కు సంబంధించిన బిల్లుల పరిశీలనకు పార్లమెంట్ సంయుక్త కమిటీ ఏర్పాటు నిమిత్తం తీర్మానం ప్రవేశపెట్టవలసిందిగా న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్‌ను స్పీకర్ కోరారు. పార్లమెంట్ గేట్ల వద్ద ప్రదర్శనలు, నిరసనలను నిషేధిస్తున్న ఆదేశాలను స్పీకర్ చదువుతుండగా సభలో 'జై భీమ్' నినాదాలు ప్రతిధ్వనించాయి. నిరసనలు కొనసాగుతుండడంతో స్పీకర్ సభను నిరవధికంగా వాయిదా వేశారు. సభ కార్యకలాపాలు ప్రారంభం కావడానికి ముందుగానే కాంగ్రెస్ సభ్యులు 'జై భీమ్, జై జై భీమ్' అంటూ నినాదాలు చేయనారంభించారు. ప్రతిపక్ష సభ్యుల నినాదాల నడుమ ప్రధాని నరేంద్ర మోడీ లోక్‌సభ చాంబర్‌లోకి అడుగు పెట్టారు. మేఘ్‌వాల్ తీర్మానాన్ని ప్రవేశపెడుతుండగా, మాణిక్కం ఠాగూర్ నేతృత్వంలో కాంగ్రెస్ సభ్యులు నినాదాలు చేస్తూ వెల్‌లోకి దూసుకుపోయారు. పార్లమెంట్ సెషన్ చివర్లో సంప్రదాయం ప్రకారం, 'వందేమాతరం' గీతం వినిపిస్తుండగా నిరసనకారులైన ప్రతిపక్ష సభ్యులు వెల్‌లో ఉండిపోయారు. టిఎంసి మినహా, డిఎంకె, ఎన్‌సిపి సహా చాలా వరకు ప్రతిపక్షాల సభ్యులు తమ సీట్లలో నుంచి నిరసనల్లో తరువాయి 12లో

## ఆరోగ్యబీమా ప్రీమియంపై పన్ను కోత?

పెట్రోల్,డీజిల్, ఇవి వాహనాలపై పన్నుపెంపు!

నేటి జిఎస్‌టి కౌన్సిల్‌లో 148 వస్తువులపై చర్చ




**జైసల్మేర్ :** జిఎస్‌టి కౌన్సిల్ 55వ సమావేశం శనివారం జరుగుతుంది. జీవిత బీమా, ఆరోగ్య బీమా ప్రీమియంలపై వేసే పన్నులో కోత విధించాలా? వద్దా? అనే విషయంపై ఈ సమావేశంలోనే కౌన్సిల్ నిర్ణయం తీసునకుంటుంది. మొత్తం 148 వస్తువులపై వరుస క్రమంలో ధరలపై చర్చ జరిగినప్పటికీ సమావేశంలో ప్రధాన ఎజెండా మాత్రం జీవిత బీమా, ఆరోగ్య బీమా ప్రీమియంలపై పన్ను కోత గురించే. టెర్మ్ లైఫ్ బీమా పాలసీలకు చెల్లించే బీమా ప్రీమియంను జిఎస్‌టి పరిధి నుండి మినహాయించాలని బీహార్ ఉపముఖ్యమంత్రి సామ్రాట్ చౌధురి నాయకత్వంలో జిఎస్‌టి కౌన్సిల్ ఏర్పాటు చేసిన మంత్రులబృందం నిర్ణయం తీసుకుంది. అదేవిధంగా ఆరోగ్యబీమాకోసం వృద్ధులు చెల్లించే ప్రీమియంను కూడా ఈ పన్ను పరిధినుండి మినహాయించాలని ప్రతిపాదించారు. వృద్ధులు కాకుండా రూ.5 లక్షలలోపు వ్యక్తులు చెల్లించే ఆరోగ్య తరువాయి 12లో

## వేట కుక్కల్లా భూ దోపిడీ

(మొదటి పేజీ తరువాయి)

హయాంలో తీసుకొచ్చిన 'ధరణి' పోర్టల్ తప్పులతడకగా ఉందని మాజీ సిఎం కెసిఆర్‌కు కూడా తెలుసు అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

**భూ భారతి చట్టం.. భూ యజమానుల చుట్టం..**

సమాజంలో అట్టడుగు వర్గాలు మొదలుకొని భూ యజమానులకు మేలు చేసే విధంగా విస్తృత స్థాయిలో ప్రజాభిప్రాయ సేకరణతో రూపొందించిన 2024 భూ భారతి చట్టం అక్షరాలా భూ యజమానులకు చుట్టమన్నారు. ఇటు రాష్ట్రంలో అటు దేశంలో 2014కు ముందు కాంగ్రెస్ ప్రభుత్వాలు తీసుకువచ్చిన రెవెన్యూ చట్టాలు, సంస్కరణలు రైతాంగానికే కాకుండా యావత్తు ప్రజానీకానికి ఎంతో మేలు చేశాయని చెప్పడానికి గర్వపడు తున్నా అన్నారు. అదే నిబద్ధత, అదే ఆశ, ఆశయాలతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతి 2024 రెవెన్యూ చట్టం నిజమైన ప్రజా చట్టం, అక్షరాలా భూమి ఉన్న ప్రతి ఒక్కరికి చుట్టమన్నారు.

**భూ సంస్కరణల త్రయం తెలంగాణ బిడ్డలే..**

దేశ రైతు చరిత్రను సరికొత్త సంస్కరణలతో లిఖించిన ముగ్గురు వ్యక్తుల గురించి ఇక్కడ చెప్పాలని, అదృష్టవశాత్తూ ఈ సంస్కరణల త్రయం తెలంగాణ బిడ్డలే కావడం మరో విశేషమన్నారు. భూకమతాల పరిమితి చట్టం తెచ్చిన నాటి ముఖ్యమంత్రి, తెలుగు ప్రధాని పి.వి. నరసింహారావు, కౌలు రైతులకు మేలు చేసే విధంగా రక్షిత కౌలుదారి చట్టం తీసుకువచ్చిన ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు, జాగీర్ల రద్దులో కీలకంగా వ్యవహరించిన మాజీ ఉప ముఖ్యమంత్రి కొండా వెంకట రంగారెడ్డి తమకు దిశానిర్దేశకులు అని తెలిపారు.

**భూమి కోసం, భూక్తికోసమే తెలంగాణ సాయుధ పోరాటం..**

మన రాష్ట్రానికి సంబంధించి ఒక్కసారి గత చరిత్రను పరిశీలిస్తే భూమి కోసం, భుక్తికోసం, వేలాది పీడిత రైతులు, కూలీలు పాల్గొన్న తెలంగాణ సాయుధ పోరాటం చరిత్రలో చారిత్రాత్మక ఘట్టమని మంత్రి అభివర్ణించారు. ఈ ఉద్యమానికి ప్రధానమైన కారణం నిజాం కాలంనాటి భూ సమస్యలే నిజాం సంస్థానంలోని ఉద్యోగులు, జాగీర్దారులు, దేశ్‌ముఖ్‌లు, దేశ్ పాండే లాంటి భూస్వాములంతా అధికార దర్పంతో ఇష్టానుసారంగా వ్యవహరించారన్నారు. వేలాది పుస్తకాలు చదివిన అపర మేధావిగా, నయా నిజాంగా పేరు ప్రఖ్యాతులు పొందిన గత ప్రభుత్వ పెద్దలు, ధరణి సృష్టికర్త కూడా ఇదే విధంగా వ్యవహరించారని విమర్శించారు.

**సిద్ధిపేట జిల్లాలో దళితరైతు ప్రాణం తీసిన ధరణి**

సిద్ధిపేట జిల్లా మిరుదొడ్డి మండల కేంద్రానికి చెందిన మద్దెల కృష్ణయ్య (73) అనే దళిత రైతు అదే గ్రామానికి చెందిన ఎం. విజేందర్ రెడ్డి నుంచి 35 ఏళ్ల క్రితం 1452 సర్వే నెంబర్‌లో ఏడెకరాల భూమిని కొనుగోలు చేశారని, ధరణి వచ్చిన తర్వాత 35 ఏళ్ల క్రితం కొన్న భూమి వేరే వాళ్ల పేరుపై పట్టాకావడంతో మనస్థాపం చెందిన ఆయన గత సంవత్సరం విషగుళికలు మింగి ఆత్మహత్య చేసుకున్నారన్నారు. ఇటువంటి సంఘటనలు ఎన్నో జరిగాయన్నారు. అటువంటి పరిస్థితి ఇందిరమ్మ రాజ్యంలో మరొకరికి రాకుండా ఉండేలా భూ భారతి చట్టాన్ని రూపొందించామన్నారు.

**రెండు పిల్లుల రొట్టెకథ ఈ ధరణి**

మనం చిన్నప్పుడు చదువుకున్న రెండు పిల్లులు రొట్టె, మధ్యలో కోతి కథ లాగే ఈ ధరణి ఉందన్నారు. ఆ కోతిలాగే గత ప్రభుత్వంలో కొంతమంది పెద్దలు ప్రవర్తించి, భూములను దోచుకున్నారని విమర్శించారు. ధరణిలో నా భూమి నేను చూసుకొనే వీల్లేదని, ఆనాడు అంతా రహస్యమేనని, ఇందిరమ్మ ప్రభుత్వంలో దొరలు, సామాన్యులకు ఒకటే విధానమని, భూ భారతిలో అంతా పారదర్శకమే అన్నారు. ఆనాటి బ్రిటీష్ దొరలు జమీందారులు, భూస్వాముల వంటి దళారులను సృష్టించి, శిస్తుల రూపంలో దోపిడీ చేస్తే ఈనాటి దొరలు భూముల డిజిటలైజేషన్ పేరుతో ధరణిని సృష్టించి భూదోపిడీకి పాల్పడ్డారని దుయ్యబటారు. ఈ రాష్ట్రంలో ఏగ్రామానికి వెళ్లినా మనిషి అనే వాడు ఉన్న ప్రతిచోట ధరణి తెచ్చిన సమస్యలున్నాయన్నారు.

**బిఆర్ఎస్ చిల్లర వేషాలను ప్రజలు హర్షించరు**

శాసనసభలో 'బిఆర్ఎస్ ఎంఎల్‌ఎల చిల్లర వేషాలను ప్రజలు హర్షించరు' అని రెవెన్యూ శాఖమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ సభ్యుల తీరు సభ్యసమాజం సిగ్గుపడేలా ఉందని, సభలో గూండాగరి, దౌర్జన్యం, రౌడీయిజం చేలాయించకుండా స్పీకర్ చర్యలు తీసుకోవాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. భూ భారతి చట్టం ప్రజల చట్టమని, బిఆర్ఎస్ సభ్యులు భూ భారతి బిల్లును ఆమోదించకుండా అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. గతంలో చేసిన తప్పులను సరిదిద్దుకోకుండా బిఆర్ఎస్ సభ్యులు వక్రబుద్ధితో వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యంలో 1971లో చేసిన చట్టం, 49 ఏళ్లుగా ప్రజల్లో ఉందని మంత్రి గుర్తు చేశారు. ప్రధాన ప్రతిపక్ష నేత కెసిఆర్ అసెంబ్లీకి రాకపోవడం సభను, తెలంగాణ ప్రజలను అవమానించడమే అన్నారు.

## భూ మాత బంధీ

(మొదటి పేజీ తరువాయి)

భూములకు పాస్ పుస్తకాలు ఇవ్వాలని, దేవాదాయ, వక్ఫ్ భూముల ను కాస్తు కాలమ్‌లో పెట్టాలని, రుణ గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఆయన కోరారు. సెక్షన్ 3ను సవరించి, అలాగే సెక్షన్ 4ఎ లో కూడా వాస్తవ సాగుదారులను గుర్తించాలన్నారు. తె లంగాణ రాష్ట్రంలో భూమిని కొనుగోలు చేసిన చిన్న, సన్న కారు రైతులకు రిజిస్ట్రేషన్ కాలేదని, దీనికి సంబంధించి క్లాస్ సక్రమంగా పెట్టకపోతే వారు నష్టపోతారని వివరించారు. సాదాబైనామాలను కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన (2023 డిసెంబర్ 7) రోజు నుంచి పరిగణలోకి తీసుకోవాలన్నారు. 2017డిసెంబర్ 31లోపు పేదలు కొనుగోలు చేసిన 2018 మార్చి అసైన్డ్ సవరణలో హక్కును కల్పించాలని, తద్వారా 80వేల రైతులకు ఉపయోగం జరుగుతుందన్నారు. ఆనాడు భూమి, భుక్తి కోసం పోరాటం జరిగిందని, సంస్థాన చట్టాలను, జమీందారి చట్టాలను రద్దు చేసే విధంగా ఒప్పందం జరిగిన తర్వాతనే 'తెలంగాణ సాయుధ పోరాటాన్ని' విరమించారని కూనంనేని వివరించారు. కెసిఆర్ తన ప్రాణాన్ని సోమేశ్ కుమార్ చేతిలో పెడితే, ఆయనకు కోపం వచ్చి గొంతు పిసికేశారన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఐదు గ్రామాల ప్రజలు ఒకే చోట ఉండగా, తెలంగాణాలోని ఒక మండలాన్ని దాటి మరో మండలానికి వెంళ్ళాలంటే ఈ ఐదు గ్రామాలను దాటి వెళ్ళాలని, ఈ సమస్యను ఎపి సిఎంతో మాట్లాడి పరిష్కరించాలని కోరారు. కమ్యూనిస్టు పార్టీల ఆధ్వర్యంలో ప్రభుత్వ స్థలాల్లో పేదల వేసుకున్న గుడిసెలకు పట్టాలు ఇవ్వాలని, ఇందిరమ్మ ఇళ్లను కూడా నిర్మించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కూనంనేని సాంబశివరావు అన్నారు.

**వ్యవసాయ, వ్యవసాయేతర భూముల జాబితాను వేర్వేరుగా ఉండాలి:** వ్యవసాయ, వ్యవసాయేతర భూముల జాబితాను వేర్వేరుగా ఉండాలని కూనంనేని సాంబశివరావు ప్రభుత్వానికి సూచించారు. మొత్తం 1.63 కోట్ల ఎకరాలలో 45 లక్షల ఎకరాలు వ్యవసాయేతర భూములు ఉన్నాయని వివరించారు. గిరిజన గ్రామాల్లో కూడా గిరిజనులకు భూములు రిజిస్ట్రేషన్ కావడంలేదని, పోడు భూములు రిజిస్ట్రేషన్ చేయాలని కోరారు. 1970 సంవత్సరానికి పూర్వం ఉన్న గిరిజనేతరుల సాదాబైనాలమాలను కూడా పరిగణలోకి తీసుకోవాలని సూచించారు. 1940లో సర్వే జరిగిందని, 2014కు ముందు ఉన్న పుస్తకాలను యధాతథంగా కొనసాగిస్తూ, ఇప్పుడు కొత్త సర్వే చేపట్టాలన్నారు. కౌలు రైతుల చట్టం 2011 పొందుపర్చాలని, కౌలు రైతులకు హక్కు ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పట్టేదారులకు ఇబ్బంది రాకుండా కౌలు రైతులకు నష్టపరిహారం ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. విఆర్‌ఒలకు పరీక్ష నిర్వహించకుండానే వారిని సర్వీసును ఉపయోగించుకోవాలని, ఎంఆర్‌ఒ, ఎండిఒల బదిలీలను పరిశీలించాలన్నారు. సీలింగ్, బంచ్‌రాయ్ తదితర భూములకు పేదలకు పట్టాలు ఇవ్వాలని, కోనేరు రంగారావు కమిటీ సిఫార్సులను కూడా పరిగణలోకి తీసుకోవాలని కూనంనేని సాంబశివరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

**సహనానికీ ఒక హద్దు ఉండాలి :**సహనానికి కూడా ఒక హద్దు ఉండాలని, విలువైన బిల్లులపై కూడా చర్చలో మాట్లాడనివ్వకుండా, దురుద్దేశంతో వ్యవహరించే వారెవ్వరైనా సభ నుంచి సస్పెండ్ చేయాలని స్పీకర్ ప్రసాద్ కుమార్‌కు కూనంనేని సాంబశివరావు సూచించారు. ఇక నుంచి సభను సజావుగా నడిపించాలని, నాలుగు కోట్ల మంది గొంతును నొక్కె హక్కును కొద్ది మంది తీసుకుంటే ఇక సహించొద్దన్నారు. ఏ సభ్యులైనా నిలబడి నిరసన వ్యక్తం చేయవచ్చని, నిలబడే ఓపిక కూడా బిఆర్ఎస్‌కు లేదని, చేతికి ఏది అందితే అదే అనే విధంగా వ్యవహరిస్తామంటే ఇదేం పద్ధతి అని ఆయన ప్రశ్నించారు. బిజెపి సభ్యులు రాసుకున్న పేపర్లు కూడా బిఆర్ఎస్ సభ్యులు చించేశారని, తాను రాసిపెట్టుకున్న పేపర్లు కూడా ఎక్కడ చించేస్తారోనని, తాను పక్కన పెట్టుకున్నానని వివరించారు. బిఆర్ఎస్ సభ్యులకు ఆవేశం వస్తే ఏం చేస్తారో కూడా తెలియదా? ఇష్టమొచ్చినట్టు వ్యవహరిస్తారా? అని కూనంనేని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# రష్యా క్షిపణి దాడులు: దద్దరిల్లిన ఉక్రేన్

### 1,030వ రోజుకు చేరిన యుద్ధం





**మాస్కో :** ఉక్రేన్‌పై రష్యా శుక్రవారంనాడు భారీ దాడులు చేసింది. క్షిపణులతో విరుచుకుపడింది. ఈ దాడుల్లో ఒకరు మరణించారు. మరో తొమ్మిది మంది గాయపడ్డారు. ఉక్రేన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ పుట్టినగడడ క్రైవీరిహ్‌పై కూడా దాడులు చేసింది. అమెరికా, బ్రిటన్ సరఫరా చేసిన ఆయుధాలతో తమపై ఉక్రేన్ ఈనెల 18వ తేదీన చేసిన దాడులకు ప్రతీకారంగా క్షిపణులు ప్రయోగించినట్లు రష్యా మిలిటరీ పాలనాధికారిఇ సెర్గీ పోప్‌కోవ్ టెలిగ్రామ్ వేదికగా తెలియజేశారు. జెలెన్‌స్కీ కూడా తమ వైఫల్యాలపై ఇప్పటికే స్పందిస్తూ, అమెరికా, నాటో కూటమి తగినస్థాయిలో తమకు ఆయుధాలు సమకూర్చడంలేదని, అందుకే యుద్ధంలో తాము వెనుకబడుతున్నామని అన్నారు. రష్యా దాడులతో భారీ పేలుడు శబ్దాలతో కీవ్ దద్దరిల్లిపోయింది. కీవ్ నగరంపై ఐదు స్వల్ప శ్రేణి ఇతస్కాందెర్ బాలిస్టిక్ క్షిపణులను రష్యా ప్రయోగించిందని ఉక్రేన్ చెప్పింది. ఈ భారీపేలుళ్ళతో 630 నివాసిత భవనాలు భారీగా వేడెక్కిపోయాయి. ఈ పేలుళ్ళతో 30 స్కూళ్ళు, కిండర్‌గార్టెన్లు, 16 వైద్య కేంద్రాలు దెబ్బతిన్నట్లు పాలనాయంత్రాంగం తెలియజేసింది. మూడు జిల్లాలలో ఈ పేలుళ్ళవల్ల మంటలు చెలరేగాయి. అమెరికాకు చెందిన ఎటిఎసిఎంలు, బ్రిటన్‌కు చెందిన స్ట్రామ్ షాడో ఆయుధాలతో మూడురోజులక్రితం




ఉక్రేన్ దాడులు చేయడంతో రష్యా తీవ్ర ఆగ్రహం చెంది ఈ ప్రతిదాడులకు దిగింది. శుక్రవారంనాటితో ఉక్రేన్‌పై రష్యా యుద్ధం 1,030 రోజులకు చేరుకుంది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమీర్ పుతిన్ ఇయర్ ఎండింగ్ పత్రికాగోష్ఠిలో మాట్లాడుతూ తమ దళాలు రోజు రోజుకూ పురోగతి సాధిస్తున్నాయని, వాటి భూభాగాలను స్వాధీనం చేసుకుంటూ ముందుకు వెళుతున్నామని చెప్పిన మరునాడే రష్యా సేనలు తీవ్రస్థాయిలో ఉక్రేన్‌పై విరుచుకుపడ్డాయి. యుద్ధంలో తాము విజయానికి చేరువలో ఉన్నామనీ, ఐతే కుర్స్క్ రీజియన్‌పూ తిరిగి ఎప్పుడు నియంత్రణ సాధిస్తామనే విషయాన్ని మాత్రం తాను చెప్పలేనని అన్నారు. ఉక్రేన్‌కు మద్దతుగా ఉండాలని జర్మనీ ఛాన్సలర్ ఓలాఫ్ షుల్జ్, డోనల్డ్‌ట్రంప్ మధ్య టెలిఫోన్ సంభాషణల సందర్భంగా నిర్ణయించుకున్నారు. రాబోయే కొత్త సంవత్సరంలో ఉక్రేన్‌కు అదనంగా 30 బిలియన్ యూరోలు సమకూరుస్తామని యూరోపియన్ యూనియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా బ్రస్సెల్స్‌లో యూరోపియన్ యూనియన్ నాయకుల సమావేశం అనంతరం చెప్పారు.

## గాజాలో దాడులు: 77 మంది మృతి

**గాజా :** గాజాలో ఇజ్రాయెల్ దాడులు కొనసాగిస్తున్నది. శుక్రవారం గాజాలో పలుప్రాంతాల్లో జరిగిన దాడుల్లో 77 మంది మరణించారు. మరో 74మంది గాయపడ్డారు. పాలస్తీనా భూభాగంలో ఇజ్రాయెల్ జాతి నిర్మూలనకు పాల్పడుతోందని ''గాజా డెత్ ట్రాప్'' పేరుతో డాక్టర్స్ విత్‌ఔట్ బోర్డర్స్ ప్రచురించిన ఒక నివేదిక వెల్లడించింది. యుద్ధం వల్ల బలవంతంగా ఇళ్ళుఖాళీచేసి పాఠశాలల్లో తలదాచుకుంటున్న 15 మంది ఇజ్రాయెల్ దాడుల్లో మరణించారు. రెండు పాఠశాలలపై ఇజ్రాయెల్ సైన్యం దాడులు చేసింది. 2023 అక్టోబరు 7వ తేదీ తర్వాత గాజాలో మొదలైన యుద్ధంవల్ల ఇప్పటివరకూ 45,206 మంది పాలస్తినా ప్రజలు మరణించారు. మరో 1,07,512 మంది గాయపడ్డారు. గత ఏడాది అక్టోబరు ఏడో తేదీన హమాస్ ఉగ్రవాదులు ఇజ్రాయెల్‌పై జరిపిన సామూహిక దాడిలో 1,136మందిని కాల్చి చంపారు. మరో 200 మందిని బందీలుగా తీసుకుపోయారు. ఈ బందీలను విడుదల చేసేనెపంతో ఇజ్రాయెల్ గాజాపై యుద్ధం ప్రారంభించింది. ఇళ్లిల్లూ గాలిస్తూ విధ్వంసం సృష్టించింది.



# బిఆర్ఎస్ రచ్చ

(మొదటి పేజీ తరువాయి)

వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ సభ్యుల తీరు పట్ల స్పీకర్ తీవ్ర అసహనం వ్యక్తం చేయగా, కాంగ్రెస్, సిపిఐ, ఎంఐఎం, బిజెపి సభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అత్యంత ప్రాముఖ్యత కలిగిన బిల్లుపై జరిగే చర్చకు సహకరించాలని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌తో సహ విపక్ష సభ్యులు సైతం పలు మార్లు బిఆర్ఎస్ సభ్యులకు విజ్ఞప్తి చేశారు. అయినా వారు వెనక్కి తగ్గకపోగా స్పీకర్ పోడియం వైపు దూసుకేళ్లేందుకు ప్రయత్నించి, సభలో తీవ్ర గందరగోళం సృష్టించారు. స్పీకర్ ఎంతో సహనంతో బిల్లుపై చర్చను కొనసాగించారు. బిఆర్ఎస్ సభ్యుల ఆందోళనల మధ్యనే 'భూ భారతి బిల్లు'పై మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సిపిఐ శాసనసభ పక్ష నేత కూనంనేని సాంబశివ రావు, ఎంఐఎం పక్ష నేత అక్బరుద్దీన్ ఓవైసీ, బిజెపి పక్షనేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ప్రసంగించారు. చివరకు బిల్లుపై చర్చ జరుగుతుండగానే, బిల్లుపై ఎలాంటి అభిప్రాయాలు చెప్పకుండానే బిఆర్ఎస్ సభ్యులు సభ నుంచి నిష్క్రమించడం గమనార్హం. శాసనసభ సమావేశాలు ఆరవరోజు శుక్రవారం ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యాయి. బిఆర్ఎస్ సభ్యులు సభను అడ్డుకోవడంతో 10: 20 గంటలకు, తిరిగి 11: 30 గంటలకు రెండు సార్లు సభను స్పీకర్ వాయిదా వేశారు. స్పీకర్ ప్రశ్నోత్తరాలను రద్దు చేశారు. భూ భారతి 2024 బిల్లుపై స్పీకర్ అనుమతితో రెవెన్యూ శాఖమంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చర్చను ప్రారంభించారు. బిఆర్ఎస్ ఎంఎల్‌ఎలు నల్ల బ్యాడ్జీలు ధరించి సభలోకి ప్రవేశించారు. ఫార్ములా ఇ– కార్ రేస్ కేసు చర్చించాలని పట్టుబట్టారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అందుకు అనుమతించకపోవడంతో.. శాసనసభలో బిఆర్ఎస్ సభ్యులు వీరంగం సృష్టించారు. మంత్రి పొంగులేటి మాట్లాడుతుండగానే బిఆర్ఎస్ సభ్యులు చర్చ జరగకుండా సభను అడ్డుకున్నారు. బిఆర్ఎస్ ఎంఎల్‌ఎ తమ స్థానాల నుంచి స్పీకర్ పోడియం వైపు దూసుకొచ్చారు. ఫార్ములా ఇ– కార్ రేసింగ్ అంశంపై చర్చ జరపాలంటూ ఆందోళనకు దిగారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ బీభత్సం సృష్టించారు.

**మార్షల్స్‌ను తోసేసిన హరీశ్ రావు**

బిఆర్ఎస్ సభ్యులు తమ సీట్లలో కూర్చోకుండా ప్లకార్డులతో నిరసనకు దిగారు. స్పీకర్ ఎంత సర్దిచెప్పినా వినకుండా.. నిబంధనలకు విరుద్ధంగా పోడియం వైపు దూసుకొచ్చారు. బిఆర్ఎస్ ఎంఎల్‌ఎ హరీశ్ రావుతో పాటు ఎంఎల్‌ఎలు పోడియం దగ్గరకు వెళ్ళారు. స్పీకర్ పోడియం చుట్టూ రక్షణ వలయంలా మార్షల్స్ నిలబడ్డారు. అయినా వినకుండా మార్షల్స్‌ను గట్టిగా తోసుకుంటూ దూసుకెళ్లారు. ఈ సమయంలో బిఆర్ఎస్ ఎంఎల్‌ఎలు, మార్షల్స్ మధ్య తోపులాట జరిగింది. మార్షల్స్‌ను నెట్టేస్తూ పోడియం దగ్గరకు చేరుకున్న బిఆర్ఎస్ ఎంఎల్‌ఎలు పేపర్లు చింపి గాల్లోకి ఎగరేశారు. వాటర్ బాటిల్ సైతం విసిరివేశారు. బిఆర్ఎస్ సభ్యులు విసిరేసిన కాగితాలు, వాటర్ బాటిల్ స్పీకర్‌పై పడకుండా మార్షల్స్ అడ్డుకున్నారు. స్పీకర్ ప్రసాద్ కుమార్ వారికి పదే పదే విజ్ఞప్తి చేసినా ప్రయోజనం లేకుండా పోయింది. మంత్రి పొంగులేటి ప్రసంగిస్తుండగా, ఆయన వైపు బిఆర్ఎస్ సభ్యులు కౌశిక్ రెడ్డి, వివేకానంద దూసుకొచ్చేందుకు ప్రయత్నించారు. దీంతో కాంగ్రెస్ సభ్యులు మంత్రి పొంగులేటి చుట్టూ రక్షణవలయంగా నిలబడ్డారు. కాంగ్రెస్ సభ్యులు బిఆర్ఎస్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కాంగ్రెస్ సభ్యులపై సైతం బిఆర్ఎస్ సభ్యులు కాగితాలు విసిరేశారు.దీంతో తన వద్ద పడిన కాగితాన్ని కాంగ్రెస్ సభ్యుడు వీర్లపల్లి శంకర్ బిఆర్ఎస్ సభ్యులపై విసిరేసేందుకు ప్రయత్నించగా మరో కాంగ్రెస్ సభ్యుడు వేముల వీరేశం ఆయనను వారించారు. దీంతో శాసనసభలో రభస చోటుచేసుకుంది. స్పీకర్ పోడియం వైపు దూసుకురావడంతో ఒక్కసారిగా సభలో ఎమి జరుగుతందో అర్థం కాక వెల్‌లోని అధికారులు కూడా భయాందోళనకు గురయ్యారు. సభ జరుగుతుండగా బిఆర్ఎస్ సభ్యులు వెల్‌లోకి వెళ్లి నినాదాలు, అరుపులు, కేకలు, ఈలలతో గందరగోళం సృష్టించారు. బిఆర్ఎస్ సభ్యుల వ్యవహారశైలిపై సిపిఐ, బిజెపి, ఎంఐఎం, కాంగ్రెస్ సభ్యులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజలకు ఉపయోగపడే ఎంతో ముఖ్యమైన బిల్లుపై చర్చ జరుగుతుంటే బిఆర్ఎస్ సభ్యుల తీరును తీవ్ర స్థాయిలో ఆక్షేపించారు. అయితే సభ జరుగుతున్న సమయంలో బిఆర్ఎస్ సభ్యుడు కెటిఆర్ శాసన సభ ప్రాంగణంలోని బిఆర్ఎస్‌ఎల్‌పి కార్యాలయంలోనే ఉన్నారు. కానీ ఆయన సభలోకి రాకపోవడం గమనార్హం.

**హరీశ్‌రావుపై స్పీకర్ ఆగ్రహం**

బిఆర్ఎస్ సభ్యుడు హరీశ్‌రావుపై స్పీకర్ ప్రసాద్‌కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. భూ భారతి బిల్లు రాష్ట్రంలోని లక్షలాది మంది రైతుల జీవితాలకు సంబంధిచినదన్నారు. అత్యంత ప్రాధాన్యత బిల్లు అన్నారు. బిల్లుపై చర్చించిన అనంతరం తన ఛాంబర్‌కు పిలుస్తానని, అప్పుడు చర్చించి నిర్ణయం తీసుకుందామని సర్దిచెప్పే ప్రయత్నం చేశారు. ఒక వ్యక్తి కోసం లక్షలాది మంది జీవితాలతో ముడిపడిన భూభారతి బిల్లుపై చర్చను అడ్డుకోవద్దు అని స్పీకర్ బిఆర్ఎస్ సభ్యులకు సూచించారు. హరీశ్‌రావు తీరు రాష్ట్ర ప్రజలకు తీరని అన్యాయం చేసేలా ఉందని స్పీకర్ ఆసహనం వ్యక్తం చేశారు. సభను తప్పుదోవ పట్టించడం సరికాదన్నారు. ప్రజలకు సంబంధించిన బిల్లులపై చర్చల సమయంలో ఇలా ప్రవర్తించడం సరైంది కాదన్నారు.ఈ బిల్లు ఆమోదం పొందడం ఇష్టం లేదా? రైతులకు సాయం చేయడం ఇష్టం లేదా? అని ప్రశ్నించారు. తాను రైతునేనని, నీవు రైతువే అని స్పీకర్ అన్నారు.

**నేను సభలోనే ఉన్నాను :** మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సభ ప్రారంభంలోనే బిఆర్ఎస్ సభ్యుడు హరీశ్‌రావు మంత్రులు శాసనసభలో లేరని బిఆర్ఎస్ సభ్యుడు హరీశ్ రావు అన్నారు. తాను సభలోనే ఉన్నప్పటికీ బిఆర్ఎస్ సభ్యులు హరీశ్‌రావు మంత్రులెవరూ లేరని అంటున్నారని, హరీశ్‌రావు తనను మంత్రిగా గుర్తించడంలేదా, ఇది అన్యాయమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. తాను సభలో ఉన్న విషయాన్ని హరీశ్‌రావు గమనించాలన్నారు.

# దేశం దాటాయ్!

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వ అనుమతి ఉండాలని.. ధరణి సాఫ్ట్‌వేర్‌లో ఏ మార్పు చేయాలన్నప్పటికీ ప్రభుత్వ కార్యాలయంలోనే పని చేయాలని, కానీ నిబంధనలను ఉల్లంఘించి కంపెనీలు ఒప్పందాలు చేసుకున్నాయని ఆరోపించారు. ధరణి పోర్టల్‌ను వివిధ రాష్ట్రాలు, దేశాల నుంచి ఆపరేట్ చేశారన్నారు. ప్రజలు ప్రభుత్వాన్ని విశ్వసించి,తమ భూములకు సంబంధించిన వివరాలను అప్పగిస్తే,ఆ వివరాలను గత ప్రభుత్వం ప్రైవేటు వ్యక్తులకు అప్పగించిందని, అనుమతి లేకుండా పౌరుల వ్యక్తిగత సమాచారాన్ని సేకరించడం నేరమని, వ్యక్తిగత సమాచారం ఎవ్వరికీ ఇవ్వకూడదని చట్టాలు చెబుతున్నాయని అన్నారు.కెసిఆర్, కెటిఆర్‌లు ఇతర దేశానికి చెందిన వ్యక్తులకు భూముల సమాచారాన్ని అప్పగించారని, ఇది తీవ్రమైన నేరమన్నారు. ధరణి పోర్టల్‌ను కెసిఆర్ సొంతంగా కనిపెట్టలేదని, 2010లోనే ఒడిస్సాలో 'ఈధరణి'ని ఐఎల్‌ఎఫ్‌ఎస్ అనే సంస్థకు అప్పగించిందని సిఎం తెలిపారు. అనుభవం, నైపుణ్యంలేని ఆ కంపెనీకి 'ఈధరణి' పోర్టల్‌ను అప్పగించడాన్ని 2014లో కాగ్ తప్పుపట్టిందని, అలాంటి లోపభూయిష్టమైన ధరణిని, కెసిఆర్ ఎందుకు తెలంగాణ ప్రజలపై రుద్దారో చెప్పాల్సిన బాధ్యత తనపైన ఉందన్నారు. 2018లో ఐఎల్‌ఎఫ్‌ఎస్‌తో పాటు గాదెశ్రీధర్‌కు చెందిన 'ఈ సెంట్రిక్,విసెన్ ఇన్‌ఫోటెక్' సంయుక్తంగా కాంట్రాక్టు సాధించుకున్నాయని, ఇటువంటి క్రిమినల్ నేపథ్యం ఉన్న కంపెనీలను టెండర్లలో నిషేధించే విధానం ఉన్న ప్పటికీ కెసిఆర్ ఆ పని చేయలేదని విమర్శించారు.భూ రిజిస్ట్రేషన్లకు సంబంధించి అన్ని రకాల బాధ్యతలను కూడా ఆ కంపెనీకి అప్పగించారని, ఆ తర్వాత ఐఎల్‌ఎఫ్ ఎస్ సబ్సిడరీ కంపెనీ అయిన టెరాసిస్ ధరణి కాంట్రాక్టును దక్కించుకున్నదని సిఎం వివరించారు.

**కెటిఆర్ సన్నిహితునికి ధరణి పోర్టల్**

ఈ టెర్రాసిస్‌లో 99 శాతం షేర్లను ఫిలిప్పిన్స్ దేశానికి చెందిన ఫాల్కాన్ ఎస్‌జి అనే సంస్థ రెండు దఫాలుగా 2021లో కొనుగోలు చేసిందని, మిగిలిన ఒక్క శాతం షేర్లను మాత్రం కెటిఆర్ సన్నిహితుడు గాదె శ్రీధర్ రాజు కొనుగోలు చేశారని, ఒక్క శాతం షేరు కలిగిన ఆయన టెరాసిస్‌కు సిఇఒగా అవతారం ఎత్తారని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఫిలిప్పిన్స్ సంస్థలోని వంద శాతం షేర్లు సింగపూర్‌కు చెందిన ఫాల్కాన్ ఇన్వేస్ట్‌మెంట్ (సింగాపూర్)అనే సంస్థ కొనుగోలు చేసిందని, ఈ వాటాను స్వారో, జిడబ్ల్యు స్కై, హిల్‌బుక్స్ ఇన్వేస్ట్‌మెంట్ , క్వెంటిల్ల ఐఎన్‌సి, ఫాల్కాన్ ఇన్వేస్ట్‌మెంట్ ఇలా మొత్తం ఐదు సంస్థలు కొనుగోలు చేశాయని తెలిపారు. ఈ కంపెనీ మూలాలు పన్ను ఎగవేతలకు,ఆర్థిక నేరాలకు స్వర్గధామంగా పేరుగాంచిన కెమెన్స్ ఐలాడ్ దివిలోఉన్నాయని, మరో హిల్ బుక్స్ ఇన్వేస్ట్‌మెంట్ కంపెనీ మూలాలు కూడా బ్రిటీష్ వర్జిన్ ఐలాండ్స్‌లో ఉన్నాయని వివరించారు. ధరణి పోర్టల్ నిర్వహిస్తున్న వారిలో ఎవ్వరూ ఈ దేశానికి చెందిన వ్యక్తులు కాదని, అలాంటి వ్యక్తుల చేతుల్లోకి తెలంగాణ రైతుల భూముల వివరాలు పెట్టారని, రెవెన్యూ డిపార్ట్‌మెంట్, భూ యజమానికి మధ్య ఉండాల్సిన డేటాను డిజిటల్ పోర్టల్ నెపంతో ప్రయివేట్ వ్యక్తుల చేతుల్లో పెట్టారని తెలిపారు.

**ఈశాన్య రాష్ట్రాల నుంచి ధరణిని నిర్వహించారు**

తెలంగాణ రాష్ట్రంలో కాకుండా విజయవాడలో, బెంగుళూరుకు, ఈశాన్య రాష్ట్రాల నుంచి ధరణిని నిర్వహించారని సిఎంరేవంత్ రెడ్డి తెలిపారు.ధరణిలో అనేక ఎకరాల భూదాన్ భూములు, ప్రైవేటు భూ యజమానుల పేర్లు మారాయని, అగ్రిమెంట్‌లోని 9.20 క్లాజ్ ప్రకారం యజమాని పేరు మార్చడానికి ప్రభుత్వ అనుమతి తీసుకోవాలని,9.20.4 క్లాజ్‌లో పొందపర్చినట్టుగా రెవెన్యూ శాఖకు సంబంధించిన సిసిఎల్‌ఎ కార్యాలయం నుంచి పనులు చేయాలన్నారు. కానీ విదేశీయులకు అప్పగించి ఆర్థిక నేరాలకు పాల్పడ్డారన్నారు. ప్రభుత్వం స్పష్టమైన విధానంతో ముందుకు వెళ్లేందుకు చాలా సమావేశాలు నిర్వహించి భూ భారతి చట్టాన్ని సభ ముందుకు తీసుకొచ్చామని వివరించారు.

**అర్ధరాత్రి 'ధరణి రిజిస్ట్రేషన్లు'**

పగలు జరగాల్సిన రిజిస్ట్రేషన్లు ధరణిలో అర్ధరాత్రి కూడా జరిగాయని, అర్ధరాత్రి రిజిస్ట్రేషన్లు చేసే వ్యవస్థ ఏ రాష్ట్రంలోనైనా ఉన్నదా ? అని సిఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు.ఈ బండారమంతా బయటపడుతుందనే ఉద్దేశంతోనే బిఆర్ఎస్ సభలో (అసెంబ్లీ ) చర్చ జరగకుండా ప్రయత్నించిందన్నారు. ఆనాడు కేంద్ర హోం మంత్రి కిషన్ రెడ్డి ఫిర్యాదు చేసినప్పటికీ గత బిఆర్ఎస్ ప్రభుత్వం లెక్కచేయలేదని, తిమ్మాపూర్ భూదాన్ భూములను ప్రైవేట్ వ్యక్తుల పేరుపైన మార్చారని వివరించారు. దీనిపైన తమ ప్రభుత్వం కేసు నమోదు చేశామన్నారు. రంగారెడ్డి, సంగారెడ్డి, సిద్దిపేట, మెదక్ జిల్లాలతో పాటు ఇతర ప్రాంతాల్లో వేల ఎకరాల భూములను బదిలీ చేశారని విమర్శించారు. ఎక్కడి నుంచైనా , ఏ పేరుకైనా మార్చేలా స్వేర విహారం చేసే అధికారం ఆ సంస్థకు అప్పగించారని మండిపడ్డారు. ధరణి వాస్తవంగా అద్భుతమైతే శాసనసభలో ఉండి ప్రభుత్వాన్ని నిలదీయాలి కదా...?,80వేల పుస్తకాల జ్ఞానంతో సృష్టించిన ధరణి గురించి సంపూర్ణంగా వివరించచ్చు కదా. అని సిఎం ఎద్దేవా చేశారు. ఎట్టి పరిస్థితుల్లో చర్చ జరగొద్దని బిఆర్ఎస్ తొండి చేయాలని ప్రయత్నించి, సభలో నుంచి వెళ్లిపోయిందని సిఎంఅన్నారు.

## దోచిపెట్టేందుకే..

(మొదటి పేజీ తరువాయి)

విచారణ కొనసాగుతున్నందున తాను ఎక్కువగా మాట్లాడలేనని, త్వరలోనే ఫార్ములా ఇ– రేస్‌కు సంబంధించిన అన్ని వివరాలను వెల్లడిస్తామన్నారు. శాసన సభలో శుక్రవారం తెలంగాణ భూ భారతి బిల్లు 2024'పైన జరిగిన చర్చను బిఆర్ ఎస్ సభ్యులు అడ్డుకోవడాన్ని సిఎం తప్పుపట్టారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ఇ– ఫార్ములా అంశం సంవత్సరం నుంచి నానుతున్నదని,పైగా నాలుగు రోజులుగా అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో ఫార్ములా ఇ– రేస్‌పైన చర్చించాలని బిఆర్ఎస్ ఎందుకు పట్టుపట్టలేదని ప్రశ్నించారు. కుట్రపూరితంగా భూ భారతి బిల్లుపైన చర్చ జరగకూడదని బిఆర్ఎస్ ప్రయత్నిస్తోందన్నారు. అవుటర్ రింగ్ రోడ్‌ను లీజుకు ఇచ్చుకున్నా, హెచ్ఎండిఎ ఖజానా నుంచి కోట్లు బదిలీ చేసినా తమను ఏమీ అనొద్దనే తరహాలో బిఆర్ఎస్ వ్యవహరిస్తోందని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తామనే తీరును, ఆ పార్టీ ప్రవర్తనను తమ ప్రభుత్వం ఏ మాత్రం సహించబోదని స్పష్టం చేశారు. హెచ్ఎండిఎ ఖాతా నుంచి కోట్ల డబ్బు లండన్‌లోని కంపెనీకి వెళ్లిందని, రేసింగ్ నిర్వాహకులకు పౌండ్స్‌లో నిధులు చెల్లించారని, ఆర్‌బిఐ అనుమతి లేకుండానే ప్రభుత్వ సొమ్మును ఏ విధంగా విదేశాలకు తరలిస్తారని సిఎం ప్రశ్నించారు. న్యాయనిపుణులతో పాటు అన్ని అంశాలు పరిశీలించిన తర్వాతనే గవర్నర్ అనుమతి ఇచ్చారన్నారు. సభలో బిఆర్ఎస్ వ్యవహార శైలి చూసిన తర్వాత ఇక స్పీకర్ కొరడా ఝుళిపించాల్సిన సమయం వచ్చినట్టుగా ఉన్నదని సిఎం అన్నారు.

**ఇంటికి పోతే హరీశ్‌కు కొరడా దెబ్బలే**

హరీష్‌రావు పరిస్థితి తమకు అర్థమైందని, ఇక్కడ చొక్కాలు చించుకోకపోతే, ఇంటి వద్ద కొరడా దెబ్బలు ఉంటాయని, ప్రజల కోసం కొన్ని కొరడా దెబ్బలు తినాలని, మరీ మామకు అంత విశ్వాసం చూపాల్సిన అవసరం లేదని సిఎం రేవంత్‌రెడ్డి అన్నారు. అవుటర్ రింగ్ రోడ్ విచారణను కావాలనే హరీశ్ రావు కోరినట్టు వారి ఇంట్లో బావించే పరిస్థితి ఉన్నదని అన్నారు.

**నేను 'ఊ' అంటే రూ. 600 కోట్లు పోయేవి...**

'ఇ– కార్ రేసు' వ్యవహారంలో తాను రూ 55 కోట్ల నిధుల వద్దనే పట్టుకున్నానని, ఒక వేళ తాను కూడా 'ఊ' అని ఉంటే రూ.600 కోట్లు పోయేవని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. 'కెటిఆర్‌తో చీకట్లో మాట్లాడుకున్నామని, మీరు కూడా ఊ'' అని అనాలని ఈ రేస్ నిర్వాహకులు చెప్పారని, కానీ తాము ఆ ఒప్పందాన్ని అంగీకరించలేదని స్పష్టం చేశారు. రూ.55 కోట్ల ప్రజాధనం పోతే అది చిన్నమొత్తమా?, ప్రభుత్వ సొమ్ముకు జవాబుదారిగా ఉండాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై లేదా అని నిలదీశారు. రేసింగ్ నిర్వహకులతో తాను సమావేశం కావడంతోనే అసలు విషయం వెలుగుచూసిందన్నారు. మంత్రివర్గం, ఆర్‌బిఐ అనుమతి లేకుండానే పౌండ్స్ రూపంలో నిధులను చెల్లించారని, అందుకే ఆ అక్రమాల బాగోతాన్ని నిగ్గు తేల్చేందుకే విచారణకు ఆదేశించామని వివరించారు.

## ప్రయోజనాలే ముఖ్యం

(మొదటి పేజీ తరువాయి)

అభివర్ణించారు. పదేళ్ల రాష్ట్రంలో ఒక 'కచరా' ప్రభుత్వం కొనసాగిందని శాసనసభలో బిఆర్ఎస్ సభ్యులు చింపేసిన కాగితాలను చూపిస్తూ అక్బరుద్దీన్ వ్యాఖ్యానించారు.శాసనసభలో 'తెలంగాణ భూ భారతి2024 బిల్లుపైన శుక్రవారం జరిగిన చర్చలో అక్బరుద్దీన్ ఒవైసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో అధికార ఫలాలను అనుభవించారని, మరో ఏడు తరాలకు సరిపడ ఫలాలను దోచుకున్నారని విమర్శించారు. ఒక వ్యక్తి కోసం బిఆర్ఎస్ ఎంఎల్‌ఎలు ఇంత రచ్చ చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా బిఆర్ఎస్ సభ్యులు చర్చకు సహకరించాలని, లేదా వారిని సభ నుంచి సస్పెండ్ చేయాలని ఆయన స్పీకర్‌ను కోరారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణితో వేల కోట్ల నష్టం జరిగిందని, అనేక మంది ఇబ్బంది పడ్డారని తెలిపారు. ధరణి పోర్టల్‌ను కేవలం ఒక కుటుంబం కోసమే తీసుకొచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సభలో తానా షాహి నహీ చలేగా అని బిఆర్ఎస్ చేసిన వ్యాఖ్యలపై అక్బరుద్దీన్ మండిపడ్డారు. అధికారంలో, ప్రస్తుతం ప్రతిపక్షంలో వారే తానా షాహి చెలాయించేందుకు ప్రయత్నించారని, కానీ అది సాధ్యం కాబోదన్నారు.రాష్ట్ర ప్రయోజనాలు, ప్రజల కోసం తాము ప్రసంగిస్తున్నామని, ఒక వ్యక్తి కోసం బిఆర్ఎస్ ఆందోళన చేస్తుందని, చివరకు రాష్ట్ర ప్రజల ప్రయోజనాలే నెగ్గాయని,తమ ముందు ఒక వ్యక్తి గత ప్రయోజనాలు సభలోనిలబడలేక పోయాయని అక్బరుద్దీన్ అన్నారు.

## మాట్లాడనివ్వరా?

(మొదటి పేజీ తరువాయి)

కూనంనేని సాంబశివరావు విమర్శించారు.శాసనసభలో బిఆర్ఎస్ సభ్యుల వ్యవహార శైలిని పరిశీలిస్తే ధరణిలోని తప్పులు, లోపాలు బయటపడకుండా ఉండేలా ఒక కుట్రతోనే ఈ సమావేశాలను అడ్డుకునేందుకు బిఆర్ఎస్ ప్రయత్నిస్తున్నట్టుగా అర్థమవుతోందన్నారు. తెలంగాణ రాష్ట్రం అంటేనే నాలుగు కోట్ల ప్రజల సంపద అని, ప్రజల గుండె చప్పుడు వినిపించే శాసనసభలో తమ గొంతును నొక్కే అధికారం బిఆర్ఎస్ సభ్యులకు ఎవరిచ్చారని సాంబశిరావు మండిపడ్డారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రేవంత్‌రెడ్డిని శాసనసభలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఐదు నిమిషాలు కూడా మాట్లాడనివ్వలేదని సాంబశివరావు గుర్తు చేశారు. కేసుల పేరుతో సభలో ప్రతిపక్షాల గొంతులను నొక్కె హక్కు బిఆర్ఎస్ సభ్యులకు ఎవరిచ్చారని ప్రశ్నించారు. ''మీ మీద' కేసు నమోదు చేస్తే, మమ్మల్ని మాట్లాడనివ్వకుండా చేస్తారా?, తెలంగాణ రాష్ట్రం మీ ఒక్కరిదేనా?, ఒక్కరి పోరాటంతోనే వచ్చిందా?, తాము ఆందోళన చేయలేదా?, తాను కూడా జైలులో ఏడు రోజుల పాటు నిరాహర దీక్ష చేపట్టానని, ఖమ్మం జిల్లాలో పాదయాత్ర నిర్వహించామని కూనంనేని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని 'మీరే పరిపాలించాలా?, ఇంకేవరు పరిపాలించొద్దా?, అధికారంలో ఉన్నప్పుడు ఎవ్వరూ మాట్లాడొద్దని, మాట్లాడితే బయటవేయాలని, ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా మాట్లాడకూడదా?, ఇదేమైనా ప్రజాస్వామ్యమా?' అని అన్నారు.

## కెటిఆర్‌పై ఇడి కేసు

సంబంధించిన ఆధారాలు, డాక్యుమెంట్లు తెప్పించుకుని ఇడి కూడా కేసు (ఇసిఐఆర్) న మోదు చేసింది. దీంతో ఈ కేసులో ఇడి కూడా రంగంలోకి దిగినట్లయ్యింది. ఈ కేసు విచారణ నిమిత్తం ఫిర్యాదుదారులైన ఐఎఎస్ అధికారి దానకిషోర్‌తో పాటు, కెటిఆర్, మిగతా నిందితులకు నోటీసులు జారీ చేసే అవకాశాలు ఉన్నాయి.

**ఇటు ఎసిబి అటూ ఇడి..**

ఫార్ములా ఇకారు రేస్ కుంభకోణంపై ఇటు ఎసిబి అధికారులు, అటు ఇడి అధికారులు విచారణ వేగవంతం చేయనున్నారు. ఈ మేరకు నిందితులకు ఎసిబి, ఇడి అధికారులు నోటీసులు కూడా జారీ చేసే అవకాశాలు ఉన్నాయి. విదేశీ సంస్థకు నగదు చెల్లింపులు ఎలా జరిగాయి,హెచ్ఎండిఎ, రాష్ట్ర ఆర్థికశాఖ, ఆర్‌బిఐ అనుమంతి లేకుండానే నేరుగా విదేశీ సంస్థకు రూ.55 కోట్ల చెల్లింపులు జరిగాయి. వీటిలోనూ రూ.46 కోట్ల వరకు నేరుగా డాలర్ల రూపంలో చెల్లించడం ఉల్లంఘనే అనేది కేసులో ప్రధాన అభియోగం. విదేశీ సంస్థకు నగదు చెల్లింపులు ఎలా జరిగాయనే కోణంలో ఎసిబి దర్యాప్తు చేయనుంది. ఇడి కూడా తాజాగా కెటిఆర్‌పై కేసు నమోదు చేయడంతో బిఆర్ఎస్ శ్రేణుల్లో, నేతల్లో ఆందోళన అంతకంతకూ పెరిగిపోతుంది. ఫార్ములా ఈకార్ రేస్ నిర్వహణలో నిబంధనలకు విరుద్ధంగా విదేశీ సంస్థకు చెల్లింపులు జరిగాయని ఆరోపణలున్నాయి. హెచ్ఎండిఎ బ్యాంక్ అకౌంట నుంచి ఏఏ అకౌంట్‌కు డబ్బులు బదిలీ అయ్యింది బ్యాంక్ వివరాలు కూడా ఇడి సేకరిస్తుంది.ఆర్‌బిఐకి సమాచారం లేకుండా విదేశాలకు రూ. 45.71 కోట్లు ట్రాన్స్‌ఫర్ చేసినందుకు హెచ్ఎండిఎకు ఇన్‌కమ్‌ట్యాక్స్ డిపార్ట్‌మెంట్ 8 కోట్ల 6 లక్షల 75 వేల 404 రూపాయల ఫైన్ వేసింది. దీంతో పాటు వివిధ ఫీజుల రూపంలో ఫెడరేషన్ ఇంటర్నేషనల్ ఆటో మొబైల్, ఫెడరేషన్ ఆఫ్ మోటార్ స్పోర్ట్స్ క్లబ్స్ ఆఫ్ ఇండియాకు మరో కోటి 10 లక్షల 51 వేల 14 రూపాయలను హెచ్ఎండిఎ చెల్లించింది. ఇట్ల ఫార్ములా ఈ రేస్ సీజన్ 10 కోసం మొత్తంగా 54 కోట్ల 88 లక్షల 87 వేల 43 రూపాయలను హెచ్ఎండిఎ చెల్లింపులు జరిపింది. హెచ్ఎండిఎ రూల్స్ ప్రకారం రూ. 10 కోట్ల కంటే ఎక్కువ చెల్లింపులు చేయాలంటే ప్రభుత్వం, ఆర్థిక శాఖ అనుమతి తప్పనిసరి. కానీ.. నాడు ఈ నిబంధన లేవీ పట్టించుకోలేదు.

**కెటిఆర్ ఆదేశాలతోనే నిధులు బదిలీ...**

హెచ్ఎండిఎ బోర్డు నిధుల దుర్వినియోగంపై వివరణ ఇవ్వాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి జనవరి 6న ఐఎఎస్ అధికారి అర్వింద్ కుమార్‌కు మెమో జారీ చేసింది. దీనికి వివరణ ఇస్తూ జనవరి 24న ఆయన సిఎస్‌కు వివరణ లెటర్ రాశారు. ఫార్ములా ఈ ఆపరేషన్స్, ఎక్స్ నెక్ట్స్ జెన్ సహా ఎంఎయుడి ఒప్పందాలు, డబ్బులు ట్రాన్స్ఫర్ చేసిన వివరాలను వెల్లడించారు. అప్పటి మున్సిపల్ మినిస్టర్ కెటిఆర్ ఆదేశాల మేరకే హెచ్ఎండిఎ బోర్డు నిధులను ఫార్ములా ఈ ఆపరేషన్‌కు చెల్లించినట్లు వివరించారు. అక్టోబర్ 18న ఎంఎయుడి ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిశోర్ ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారు. ఇదే క్రమంలో రంగంలోకి దిగిన ఎసిబి.. అవినీతికి సంబంధించి పక్కా ఆధారాలు సేకరించింది.

# షో కేస్ సైన్స్

# కొత్త పుంతలు తొక్కుతున్న సాంకేతిక విజ్ఞానం



ఇది ముమ్మాటికీ సాంకేతిక విప్లవ యుగం. అందుకే, కొత్తపుంతలు తొక్కుతున్నది. ప్రత్యేకించి భౌతిక శాస్త్రం నిరంతరం అభివృద్ధి చెందుతూ, పలు ఆవిష్కరణల్లో కీలక పాత్ర పోషిస్తున్నది. ఏరోస్పేస్ ఇంజనీరింగ్, ఆటోమోటివ్ తయారీ వంటి పరిశ్రమల్లో దీని ప్రాధాన్యం మరింత పెరిగింది. ఇప్పటికే ఉన్న పరికరాలు లేదా పదార్థాలను మెరుగుపరచడం నుంచి కొత్త పరికరాలు లేదా పదార్థాలను అభివృద్ధి చేయడం వరకూ ఎన్నో రకాలుగా భౌతిక శాస్త్రం ఉపయోగపడుతున్నది. రోగ్య సంరక్షణ, శక్తి రవాణా, ఎలక్ట్రానిక్స్ వంటి వివిధ పరిశ్రమల అభివృద్ధికి మెటీరియల్ సైన్స్ ఊతమిస్తున్నది. ఇటీవల దూసుకొస్తున్న సాంకేతిక విజ్ఞానంలో ముందుగా నానో టెక్నాలజీని ప్రస్తావించుకోవాలి. మెటీరియల్ సైన్స్‌లో నానోటెక్నాలజీ రంగం గేమ్‌ఛేంజర్. ఇది ప్రత్యేకమైన లక్షణాలతో పదార్థాలను సృష్టించడానికి పరమాణు, పరమాణు స్థాయిలో పదార్థం యొక్క వినియోగానికి సహకరిస్తుంది. ఈ పరిజ్ఞానానికి గ్రాఫేన్‌ను ఉదాహరణగా పేర్కోవచ్చు. ఇది ఉక్కు కంటే 200 రెట్లు బలమైన, అధిక వా హకమైన కార్బన్ అణువులతో కూడిన సన్నని షీట్. ఈ పురోగతి పదార్థం ఎలక్ట్రానిక్స్, ఎనర్జీ స్టోరేజ్, బయోమెడికల్ పరికరాలతో సహా వివిధ పరిశ్రమలలో విప్లవాత్మక మార్పులను తీసుకొచ్చే సామర్థ్యాన్ని అందుబాటులోకి తెచ్చింది.

## రోదసిలలో ఏముంది?



రోదసి లేదా స్పేస్‌లో ఏముంటుంది? ఇది ఆసక్తికరమైన ప్రశ్న. తెలుసుకోవాలన్న కుతూహలం కలిగించే విషయం. రోదసి మొత్తం దట్టమైన వాయువులు, ధూళితో కూడిన మేఘాలు వ్యాపించి ఉంటాయి. వీటిని 'నెబ్యుల్లా' అంటారు. ఈ మేఘాల్లో 99 శాతం హైడ్రోజన్, కొద్దిపాటి వాయువులు, సూక్ష్మ హిమ కణాలు, కాస్మిక్ ధూళి ఉంటాయి. ఈ వాయు ధూళి మేఘాల ఉష్ణోగ్రత మైనస్ 263 డిగ్రీల సెల్సియస్ ఉంటుంది. ఇవన్నీ గురుత్వాకర్షణ శక్తి వల్ల కుదించుకుపోతుంటాయి. దాంతో వాటి ఉష్ణోగ్రత పెరుగుతుంది. ఎంత ఎక్కువగా కుదించుకుపోతే అంత ఎక్కువ వేడి పుడుతుంది. ఈ చర్య కొనసాగడం వల్ల వాయుధూళి మేఘాల మధ్య భాగంలో ఉష్ణోగ్రత పది మిలియన్ డిగ్రీల సెల్సియస్కు చేరుకుంటుంది. సరిగ్గా ఆ స్థితిలోకే అక్కడి హైడ్రోజన్ అణువులు సంయోగం చెంది హీలియం ఏర్పడుతుంది. ఈ సంయోగం వల్ల ఉత్పన్నమైన అత్యధిక శక్తి కాంతి రూపంలో ఉంటుంది. అదే నక్షత్రం, దీని మధ్య భాగం నుంచి కాంతి కిరణాలు బయటకు దూసుకుపోతుంటాయి.

## 3డి ప్రింటింగ్



సంకలిత తయారీ అని కూడా పిలి చే 3డి ప్రింటింగ్ ఇప్పటి వరకూ అనుసరిస్తూ వస్తున్న విధానాలను మార్చి వేస్తున్నది. ఈ సాంకేతికత పదార్థాన్ని తీసివేయడం లేదా అ చ్చు వేయడం కంటే పొర మీద పొరను జోడించడం ద్వారా సంక్లిష్ట నిర్మాణాలను రూపొందించడానికి అనుమతిస్తుంది. నిర్దిష్ట అనువర్తనా ల కోసం పదార్థాలను అనుకూలీకరించడంలో, వ్యర్థాలు, ఉత్పత్తి సమయాన్ని తగ్గించడంలో, తేలికైన, మన్నికైన పదార్థాలను రూపొందించడంలోఇది ముఖ్యభూమిక పోషిస్తున్నది. నూతన ఆవిష్కరణలకు శ్రీ కారం చుడుతున్నది. మెడికల్ ఇంప్లాంట్స్‌నుండిఏరోస్పేస్ కాంపోనెం ట్స్ వరకు అనేక వస్తువులను ఉత్ప త్తి చేయడానికి 3డి ప్రింటింగ్‌ను ఇప్పటికే ఉపయోగిస్తున్నారు. ఈ టెక్నాలజీకి అద్భుతమైన భవిష్యత్తు ఉందనడంలో అనుమానం లేదు.

## బయోమెటీరియల్స్



బయోమెటీరియల్స్ అనేది వైద్య చికిత్సలో భాగంగా లేదా దానితో కలిపి జీవన వ్యవస్థలతో సంకర్షణ చెందే పదార్థాలు. సహజ కణజాలాలు, అవయవాలను అనుకరించేలా ఈ పదార్థాలను అభివృద్ధి చేశారు. వీటిని మానవ శరీరానికి అనుకూలంగా మార్చవచ్చు. తిరస్కరణ ప్రమాదాన్ని చాలా వరకూ తగ్గించవచ్చు. డ్రగ్ డెలివరీ సిస్టమ్స్, టిష్యూ ఇంజినీరింగ్, రీజెనరేటివ్ మెడిసిన్‌తో సహా అనేక రకాల వైద్య అనువర్తనాల్లో బయోమెటీరియల్స్ వినియోగం పెరుగుతున్నది. మానవ ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు తమ సామర్థ్యాన్ని ఉపయోగించుకునేందుకు పరిశోధకులు కొత్త మార్గాలను కనుగొన్నందున బయోమెటీరియల్స్ రంగం విస్తరిస్తూనే ఉంది.

## సస్టెయినబుల్ మెటీరియల్స్



పర్యావరణ స్థిరత్వం గురించి పెరుగుతున్న ఆందోళనలతో, పర్యావరణ అనుకూలమైన, స్థిరమైన పదార్థాలను అభివృద్ధి చేయడంపై శాస్త్రవేత్తలు దృష్టి పెట్టారు. పునరుత్పాదక వనరుల వినియోగం, ఉత్పత్తి ప్రక్రియలలో శక్తి వినియోగాన్ని తగ్గించడం, రీసైకిల్ లేదా బయోడిగ్రేడెడ్ చేయగల పదార్థాలను సృష్టించడం వంటి అంశాలు ఇందులో ఉన్నాయి. ఉదాహరణకు, పెట్రోలియం నుండి పొందిన సాంప్రదాయ ప్లాస్టిక్‌లను భర్తీ చేయడానికి పరిశోధకులు మొక్కల ఆధారిత పదార్థాల నుండి బయోప్లాస్టిక్స్‌ను అభివృద్ధి చేశారు. ఈ స్థిరమైన పదార్థాలు పర్యావరణంపై మన ప్రభావాన్ని తగ్గించడమే కాకుండా వ్యయపొదుపు, వృద్ధికి కొత్త అవకాశాలను కూడా అందిస్తుంది.

## మెటీరియల్ సైన్స్‌లో ఎఐ



ఇదీ.. అదీ అని లేకుండా అన్ని వ్యవస్థల్లోకీ కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లేదా ఎఐ) చొచ్చుకుపోతున్నది. మెటీరియల్ సైన్స్‌పైన కూడా దీని ప్రభావం ఎక్కువగా ఉంది. పరిశోధకులకు స్పష్టంగా కనిపించని నమూనాలు, లక్షణాలను గుర్తించడానికి ఎఐ అల్గారిథమ్స్ విస్తారమైన డేటాను విశ్లేషిస్తాయి. అధిక బలం, ఉష్ణ వాహకత వంటి నిర్దిష్ట లక్షణాలతో కొత్త పదార్థాల ఆవిష్కరణ, అభివృద్ధిని వేగవంతం చేయడంలో ఇది సహాయపడుతుంది. మెటీరియల్ డిజైన్ ప్రక్రియలను స్థిరీకరించడంలో,వివిధపరిస్థితులలో పదార్థాల ప్రవర్తనను అంచనా వేయడంలో కూడా ఎఐ కీలక పాత్ర పోషిస్తున్నది.

## సర్వం.. ప్లాస్మామయం



విజ్ఞాన శాస్త్రంలో... ప్రత్యేకించి ఖగోళ శాస్త్రంలో ప్లాస్మా అనే పదాన్ని తరచు వింటునే ఉంటాం. అర్థమైనట్టుగానే ఉంటూ, అర్థంకాకుండా గందరగోళంలోకి నెట్టే విషయం ఏమైనా ఉందా? అంటే మొదటగా ప్లాస్మా గురించే చెప్పాలి. ఒక పదార్థానికి ప్రాథమికంగా ఘన రూపం ఉంటుంది. ద్రవ, వాయు రూపాలు కూడా మనకు తెలుసు. అయితే, ఈ మూడూ కాకుండా ఉండే నాలుగో ప్రాథమిక స్థితినే ప్లాస్మా అంటారు. మరో రూపంలో చెప్పాలంటే, ఈ మూడు స్థితులు ఆకుండా, వేరే లక్షణాలను కలిగి ఉండే పదార్థమే ప్లాస్మా. వాయువును వేడి చేయడం ద్వారా ప్లాస్మాను సృష్టించవచ్చు. లేజర్ లేదా మైక్రోవేవ్ జనరేటర్‌తో అనువర్తితం చేసి, బలమైన విద్యుదయస్కాంత క్షేత్రానికి గురి చేయడం ద్వారా కూడా ప్లాస్మాను సృష్టించే అవకాశం ఉంటుంది. సాధారణ స్థితిలో ఎలక్ట్రాన్ల సంఖ్య తగ్గటం లేదా పెరగటం జరుగుతుంది, అయాన్లని పిలిచే ధనాత్మక లేదా నరణాత్మక ఆవేశ రేణువులు ఇందులో నుంచి ఉద్భవిస్తాయి. పరమాణు బంధాల విఘటనచే సమేతమై ఉంటాయి. ఛార్జ్ వాహకాల గణనీయమైన సంఖ్య యొక్క ఈ ఉనికి ప్లాస్మా విద్యుత్ వాహక చేస్తుంది అలా అది విద్యుదయస్కాంత క్షేత్రాలకు బలంగా స్పందిస్తుంది. వాయువు మాదిరిగా ప్లాస్మా ఒక కంటైనర్ నడుమ తప్ప కచ్చితమైన ఆకారం లేదా కచ్చితమైన ఘనపరిమాణం కలిగి ఉండదు.

ఉదాహరణకు నియాన్ లైట్లు ను మరింత ఖచ్చితంగా చెప్పేటప్పుడు ప్లాస్మా లైట్లు అని చెబుతారు, ఎందుకంటే వాటి నుంచి వచ్చే కాంతి దాని లోపల ఉన్న ప్లాస్మా నుండి వస్తుంది. ఒక పదార్థాన్నికి ఎక్కువ వేడికలు గచేసినప్పుడు అది వాయువుగా మారుతుంది. ఆ వాయువుకు అత్యంత తీవ్రమైన ఉష్ణోగ్రతను కల్పించినప్పుడు ప్లాస్మా స్థితిలోకి మారుతుంది. ఈ స్థితిలో ఇతర ఘన, ద్రవ, వాయు పదార్థములలోని అణువులలో వలె కేంద్రకం చుట్టూ ఎలక్ట్రాన్లు తిరుగుతూ ఉండవు, కేంద్రకాలు, ఎలక్ట్రానులు వేటికవి స్వేచ్ఛగా తిరుగుతుంటాయి. ఇలా అవి వేటికవి తిరగడానికి కారణం అత్యంత ఉష్ణశక్తి వాటిని అత్యంత వేగంగా చలించేలా చేయటం. అలా ప్లాస్మాలో కణాలు దూరదూరమవుతాయి, సాంద్రత తక్కువవుతుంది, ఆకర్షించుకునే అవకాశాలు తక్కువవుతాయి. ఈ విశ్వంలో దాదాపు 99 శాతం పదార్థం ప్లాస్మా స్థితిలోనే ఉంటుంది. సూర్యునిలో, నక్షత్రాలలో, భూమి యొక్క అయానావరణంలో ప్లాస్మా ఉంటుంది.

## ధూళిని జయిస్తున్న నక్షత్రాలు!



సహజంగా అంతరిక్ష ధూళి కారణంగా నక్షత్రాలు వెలవెలపోతాయి. కొన్ని సందర్భాల్లో ఈ ధూళి ఏకంగా నక్షత్రాలను మింగేస్తుంది. అయితే కారినా నెబ్యులా (కారినా పాలపుంత)లో నక్షత్రాలు విచిత్రంగా ప్రవర్తించడాన్ని ఖగోళ శాస్త్రవేత్తలు కనుగొన్నారు. అవి ధూళిని జయిస్తున్నట్టు తేల్చారు. మరింత ఖచ్చితంగా చెప్పాలంటే, కొత్తకా ఏర్పడిన భారీ నక్షత్రాల నుంచి వచ్చే శక్తివంతమైన కాంతి, గాలుల వల్ల, వాటి ఏర్పాటు కారణంగా ఏర్పడిన ధూళి, ఇతరత్రా మురికి ఆవిరయ్యారు. కొన్ని సందర్భాల్లో దూరంగా చెదరిపోయాయి. కారిభా నెబ్యులా, మిస్టిక్ మౌంటైన్ అని పిలిచే ప్రాంతంలో ఉన్న ఈ స్తంభాల రూపాన్ని చాలా వరకూ స్పష్టమైన హైడ్రోజన్ వాయువుతో కూడినవిగా చెప్తున్నారు. అయితే, గోధుమ ధూళి అక్కడ ఆధిపత్యాన్ని చెలాయిస్తున్నది. కొన్ని ధూళి స్తంభాలు మార్చ్ మాదిరి కనిపించినప్పటికీ, వాటి చివరలు మంటల్లో లేని విషయాన్ని గమనించవచ్చు. బదులుగా అవి సమీపంలోని నక్షత్రాల నుంచి కాంతిని గ్రహించి ప్రకాశిస్తున్నాయి. దాదాపు 7,500 కాంతి సంవత్సరాల దూరంలో ఉన్న ఈ చిత్రాన్ని హబుల్ స్పేస్ టెలిసోప్ తీసింది. దాదాపు కాంతి సంవత్సరంలో విస్తరించి ఉన్న హెచ్‌హెచ్1066 అని పిలిచే కారినా యొక్క అంతర్గత ప్రాంతాన్ని ఇది హైలైట్ చేస్తుంది. కొన్ని మిలియన్ సంవత్సరాలలో, ధూళిపై నక్షత్రాలు పూర్తిగా విజయం సాధించగలవని శాస్త్రవేత్తలు అంటున్నారు.

---

## త్యాగాల చరిత్ర కమ్యూనిస్టులది

### సిపిఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం




**ప్రజాపక్షం/మునుగోడు :** పేద ప్రజల పక్షాన నిరంతరం పోరాటాలు నిర్వహించిన త్యాగాల చరిత్ర సిపిఐదని పార్టీ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో జరిగిన మండల కౌన్సిల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. దేశ స్వాతంత్రం కోసం, రాజ్యాంగ పరిరక్షణ ,లౌకిక తత్వం, సమానత్వం కోసం అసమాన త్యాగాలు చేసిన చరిత్ర కమ్యూనిస్టులదని గుర్తు చేశారు.1925 డిసెంబర్ 26న కాన్పూర్‌లో ఏర్పడిన సిపిఐ 100 వసంతాల సందర్భంగా డిసెంబర్ 30న నల్లగొండ పట్టణంలోని ఎన్జీ కళాశాలలో జరిగే భారీ బహిరంగ సభకు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ముందుండి వేల ఎకరాల భూమి పంచిన చరిత్ర సిపిఐ దని అన్నారు. నిరుపేదలకు ఇల్లు, రేషన్ కార్డులు,పింఛన్లు దక్కే వరకు పోరాటాలు సాగించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గురిజా రామచంద్రం, బొలుగురి నరసింహ్మా, తీర్పారి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి చాపల శ్రీను, మాజీ జెడ్పిటిసి గోసుకొండ లింగయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యులు సురిగి చలపతి, బి లాలు, మండల సహాయ కార్యదర్శులు బండమీది యాదయ్య, మందుల పాండు, ఈదులకంటి కైలాష్,దుబ్బ వెంకన్న, వనం వెంకన్న, ఉప్పునూతల రమేష్, కాగితం వెంకన్న, కృష్ణయ్య,జానీ, బండారు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కష్టజీవుల పార్టీ సిపిఐ : విలాస్




**ప్రజాపక్షం/బైంసా :** కష్టజీవుల పార్టీ సిపిఐ అని సిపిఐ జిల్లా కార్యదర్శి .ఎస్.విలాస్ అన్నారు. శుక్రవారం బైంసా పట్టణంలోని బస్టాండ్ వద్ద సిపిఐ వంద వసంతాల ఉత్సవాలు నిర్వహించారు. కార్యక్రమానికి విలాస్ హాజరై సిపిఐ పతకాన్ని అవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్.విలాస్ మాట్లాడుతూ ప్రజల కొరకు అనేక సంక్షేమ చట్టాలు తేవడానికి సిపిఐ అనేక పోరాటాలు చేసిందన్నారు. కార్యక్రమంలో పి.ముత్యం, సోమేశ్, విట్టల్, లాతీఫ్, హాజీ, సత్యజీ, జావీద్ తదితరులు పాల్గొన్నారు.

**ముధోల్ :** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆవిర్భవించి డిసెంబర్ 26 నాటికి 100వ సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా సిపిఐ నిర్మల్ జిల్లా సమితి పిలుపు మేరకు వాడవాడలా శత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని సిపిఐ నిర్మల్ జిల్లా కార్యదర్శి విలాస్ పిలుపునిచ్చారు. శుక్రవారం ముధోల్ మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో సీపీఐ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10 లక్షల ఎకరాల భూములను పేద కూలీలకు రైతాంగానికి పంచిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీదన్నారు. కార్యక్రమంలో నిర్మల్ జిల్లా సహకార్యదర్శి ఎల్లా రూపాలి, జిల్లా కౌన్సిల్ సభ్యులు కోండిబా, సిపిఐ నాయకులు శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## అమిత్‌షాను మంత్రిపదవి నుంచి బర్తరఫ్ చేయాలి

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు బాల్‌నర్సింహ్మా




**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి :** భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌పై పార్లమెంట్‌లో అహంకార పూరిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని సిపిఐ రాష్ట్రకార్యదర్శి వర్గ సభ్యుడు ఎం.బాల్‌నర్సింహ్మా డిమాండ్ చేశారు. శుక్రవారం నాగర్‌కర్నూల్ జిల్లాకేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సిపిఐ ఆధ్వర్యంలో కేంద్రహోంమంత్రి అమిత్‌షా దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంద్వారా ఓట్లతో ఎన్నికై పార్లమెంటులో భారత హోంశాఖ మంత్రి కావడం జరిగిందని,, అదే పార్లమెంటు లో హక్కుని ఆయనకు కల్పించిన మహామనిషి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురించి అహంకార వైఖరిని ప్రదర్శించిన అమిత్‌షాను తక్షణమే మంత్రిపదవినుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రపంచమంతా ప్రపంచ మేధావులు అంబేద్కర్ ఒకడని కారల్‌మార్క్స్ తర్వాత రెండో అతిపెద్ద మేధావిగా ఖ్యాతి పొందిన అంబేద్కర్ పట్ల మనదేశంలోనే ఇలాంటి అవమానాలు జరగడం అత్యంత బాధాకరమైన విషయమన్నారు. తక్షణమే అమిత్‌షాపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎస్‌ఎండి ఫయాజ్, వార్ల వెంకటయ్య, కేశవులుగౌడ్, జిల్లాకార్యవర్గ సభ్యులు యేసయ్య, ఈర్ల చంద్రమౌళి, జిల్లా సమితి సభ్యులు దళితహక్కుల పోరాటసమితి జిల్లాప్రధాన కార్యదర్శి లక్ష్మిపతి, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆలేరు అంజి, తుమ్మల శివుడు, రవిశంకర్, పరుషరాం, కిరణ్,శివశంకర్, బాలగౌడ్, కురవయ్య,ఈర్లభూపేష్, సిహెచ్ శ్రీనివాస్, రమణ, శివ తదితరులు పాల్గొన్నారు.

## అమిత్‌షాకు మతిభ్రమించింది

### సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి



**కరీంనగర్ ప్రతినిధి :** డా.బిఆర్ అంబేద్కర్ పేరును రాజ్యసభలో అవహేళన చేస్తూ మాట్లాడిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షాకు మతిభ్రమించిందని సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి అన్నారు. డా.బాబా సాహెబ్ అంబేద్కర్‌పై అమిత్‌షాకు ఉన్న గౌరవమేమిటో దేశం మొత్తం చూసిందన్నారు. బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ కుట్రలు పన్ని రాజ్యాంగాన్ని, అందులో చట్టాలను మార్చాలనే ప్రయత్నాన్ని తిప్పికొట్టాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందన్నారు. పార్లమెంటులో అమిత్‌షా చేసిన వ్యాఖ్యలను సిపిఐ ఖండిస్తుందని, ఆ వ్యాఖ్యలు వెనక్కు తీసుకుని అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పాదాభివందనాలు చేసి తప్పును సరిదిద్దుకోవాలని, లేనిపక్షంలో ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని వెంకటస్వామి హెచ్చరించారు.

## సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి : ఎస్‌టియు

**ప్రజాపక్షం/వెంకటాపూర్ :** సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని ఎస్‌టియు ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏళ్ళ మధుసూదన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని నర్సాపూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో సమగ్ర శిక్ష ఉద్యోగులకు మద్దతుగా నిరసన చేపట్టారు. ఈ సందర్బంగా మధుసూదన్ మాట్లాడుతూ పాఠశాల విద్యాశాఖలో భాగంగా తెలంగాణ సమగ్ర శిక్ష (ఎస్ఎస్ఎ) లో పనిచేస్తున్న బోధన, బోధనేతర ఉద్యోగ, ఉపాధ్యాయులను రెగ్యులరైజ్ చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, టైం స్కేల్ ఇవ్వాలని న్యాయమైన డిమాండ్ల సాధన కోసం స్టేట్ టీచర్స్ యూనియన్ ఎస్‌టియు ములుగు జిల్లా శాఖ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామన్నారు. సమాన పనికి తగిన సమాన వేతనం అమలు చేయాలని, మహిళా ఉద్యోగస్తులకు రెగ్యులర్ ఉద్యోగస్తుల లాగా ప్రసూతి సెలవులు 180 రోజులు ఇవ్వాలని, అసెంబ్లీ సమావేశాలలో గా వారి సమస్యలకు పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఠాకూర్ మంజుల, కవిత, విమల, వంక సాంబయ్య, మెరుగు యాకయ్య, ఉమ తదితరులు పాల్గొన్నారు



## సింగరేణి రిటైర్డ్ కార్మికులకు పెన్షన్ పెంపునకు కృషి

### వాసిరెడ్డి సీతారామయ్య




**ప్రజాపక్షం/రామకృష్ణాపూర్ :** రిటైర్డ్ కార్మికులకు పెన్షన్ పెంచే విధంగా, పదో వేజ్ బోర్డులో దిగిపోయిన సింగరేణి కార్మికులకు పెరిగిన గ్రాడ్యూటీని ఇప్పించడానికి కృషి చేస్తామని సింగరేణి కార్మిక సంఘం ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య హామీ ఇచ్చారు. మందమర్రి ఏరియా రామకృష్ణాపూర్ సింగరేణి కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన విశ్రాంత ఉద్యోగుల ప్రత్యేక సమావేశానికి ముఖ్యఅతిథిగా సీతారామయ్య హాజరై మాట్లాడారు. సింగరేణి వ్యాప్తంగా పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన ప్రతి కార్మికుడు ఎలాంటి సమస్యలను ఎదుర్కొంటున్నారన్నారు. అందుకొరకు ప్రతి వార్డులో కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని, రిటైర్డ్ అయినా కార్మికులతో పాటు గోల్డెన్ సెకండ్ ద్వారా దిగిపోయిన కార్మికులు ఆరోగ్య భీమా పథకం కొరకు సిపిఆర్‌ఎంఎస్ కార్డు పొందడానికి వచ్చే సంవత్సరం మార్చి వరకు అవకాశం ఉందన్నారు. కార్డు ద్వారా 40 వేలు రూపాయలు యాజమాన్యానికి చెల్లిస్తే 8 లక్షల రూపాయల వరకు ఆరోగ్య బీమా వర్తిస్తుందని పేర్కొన్నారు. రిటైర్డ్ కార్మికులకు ఖాళీ క్వార్టర్లను కేటాయించాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. సమావేశంలో యూనియన్ సెంట్రల్ సెక్రటరీ అక్బర్ అలీ, బ్రాంచ్ ఉపాధ్యక్షుడు ఇప్పకాయల లింగయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, పట్టణ కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించమంటే.. అక్రమ అరెస్టులా?

### ఎఐఎస్‌ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** విద్యారంగ సమస్యలు పరిష్కరించమంటే అక్రమ అరెస్టులు చేయడం సరికాదని ఎఐఎస్‌ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం అన్నారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో తలపెట్టిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి తరలివెళ్తున్న ఎఐఎస్‌ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం, కోశాధికారి ఎల్కపల్లి సురేష్, రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు మాతంగి సాగర్, సహాయ కార్యదర్శి ఆవునూరి అరవింద్‌లను పోలీసులు అర్ధరాత్రి ముందస్తు అరెస్టులు చేసి గోదావరిఖని 1వపట్టణ పోలీస్ స్టేషన్ కి తరలించారు. ఈసందర్భంగా రేణుకుంట్ల ప్రీతం మాట్లాడుతూ విద్యార్థి నాయకులు అక్రమ అరెస్టులు సరి కాదన్నారు. నూతన జాతీయ విద్యా విధానం రద్దుకు అసెంబ్లీలో తీర్మానం చేయాలని, పెండింగ్ స్కాలర్‌షిప్, ఫీజురీయింబర్స్‌మెంట్ నిధులు వెంటనే విడుదల చేయాలని, కార్పొరేట్ విద్యాసంస్థల్లో జరుగుతున్న విద్యార్థుల ఆత్మహత్యలపై విచారణ జరిపి, కళాశాలల గుర్తింపు రద్దు చేయాలని, ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల్లో జరుగుతున్న ఫుడ్ పాయిజన్ ఘటనలు నివారించాలని, మగ్ర శిక్ష ఉద్యోగులందరిని రెగ్యులర్ చేసి, ఉద్యోగ భద్రతతో కూడిన పే స్కేల్ ఇవ్వాలని ముఖ్యమైన డిమాండ్లతో అసెంబ్లీ ముట్టడికి పిలుపు ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలు పరిష్కరించకుండా నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తుందని, అసెంబ్లీ ముట్టడికి పిలిపిస్తే ముందస్తు అరెస్టులు చేయడం సిగ్గు చేటని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరారు.




## విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

### ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రవీణ్ కుమార్

**జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** ఎఐఎస్‌ఎఫ్ నాయకులను అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించడం సరైంది కాదని ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోతుకు ప్రవీణ్ కుమార్ అన్నారు. చలో అసెంబ్లీ ముట్టడికి ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర నాయకత్వం పిలుపులో భాగంగా ముందస్తుగా భూపాలపల్లి ఎఐఎస్‌ఎఫ్ నాయకులను అరెస్టు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లు, గురుకులాలులో ఫుడ్ పాయిజన్ అయ్యి చనిపోతున్న రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పట్టించుకోకపోవడంపై, నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు కొరకు అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రనికి పంపాలని. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీ రియంబర్స్మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని, విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని. ఎస్‌ఎస్‌ఏ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని చలో అసెంబ్లీ ముట్టడికి పిలుపునివ్వడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎఐఎస్‌ఎఫ్ నాయకులు నేరెళ్ల జోసెఫ్, పోతుల పవన్, మెట్టు అనిల్ కిరణ్, పంగ మహేందర్,గుడికందుల లక్ష్మణ్, జంపాల పవన్ తదితరులు పాల్గొన్నారు.



# రాహుల్‌గాంధీపై బిజెపి కుట్రపూరిత కేసు

ఆయనపై ఎఫ్‌ఐఆర్ నమోదు 'ప్రభుత్వ నైరాశ్యానికి చిహ్నం'

డాక్టర్ బిఆర్.అంబేద్కర్‌కు జరిగిన అవమానాన్ని దేశం సహించదు

పార్లమెంట్ ఆవరణలో విలేకరుల ప్రశ్నలకు ప్రియాంకా గాంధీ సమాధానం



**న్యూఢిల్లీ :** ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీపై దాఖ లైన ఎఫ్‌ఐఆర్ ప్రభుత్వ నైరాశ్యానికి చిహ్నం అని కాంగ్రెస్ ఎంపి ప్రియాంకగాంధీ వాద్రా ఆరోపించారు. దీనిని బిఆ ర్.అంబేద్కర్‌కు జరిగిన అవమా నంగా దేశం సహించదని తెలిసి బిజెపి పరధ్యాన ంలో కూరుకుపోతున్నదని ఆమె ధ్వజమెత్తారు. అంబేద్కర్‌పై అసలు భావాలు బయటప డుతున్నాయని, అందుకే ఈ అంశాన్ని లేవనెత్తుతున్న ప్రతిపక్షాలకు భయపడుతు న్నామని బిజెపికి తెలుసని నిజస్వరూపాన్ని శుక్రవారం కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ రాజ్యసభలో ఎండగట్టారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా సభలో చేసిన ప్రసంగాన్ని ఆమె ప్రత్యేకంగా ప్రస్తావించారు.'ఈ ప్రభుత్వం భయ పడుతోంది. అదానీ అంశంపై చర్చకు జంకుతోంది. ప్రభుత్వం సభలో ఎలాంటి చర్చ చేసినా భయపడుతోంది. అంబేద్కర్ పట్ల వారికున్న నిజమైన భావాలేమిటి అనేవి బహి రంగం అవుతున్నాయని వారికి స్పష్టంగా తెలుసు. అందుకే ఈ అంశాన్ని మేం లేవనె త్తుతున్నందున వారు ప్రతిపక్షానికి భయపడుతున్నారు' అని ఆమె లోక్‌సభ నిరవధి కంగా వాయిదాపడ్డ అనంతరం పార్లమెంట్ ఆవరణలో ఈ అంశంపై విలేకరులతో మాట్లాడారు. 'మన రాజ్యాంగాన్ని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ అందించారు. ఈ దేశ ప్ర జలు స్వాతంత్ర్యం కోసం పోరాడారు. ఈ దేశం డాక్టర్ బిఆర్.అంబేద్కర్‌కు జరిగిన అవమానాన్ని ఎంతమాత్రం సహించరు' అని ఆమె చెప్పారు. రాహుల్ గాంధీపై ఎఫ్ ఐఆర్ నమోదు చేసిన విషయమై విలేకరులు అడిగిన ప్రశ్నకు ఆమె సమాధానం ఇస్తూ 'ఇది ప్రభుత్వ నైరాశ్యానికి చిహ్నం. వారు తప్పుడు ఎఫ్‌ఐఆర్‌లు నమోదు చేస్తున్నం దుకు చాలా నిరాశకు గురై ఉంటారు. రాహుల్‌గాంధీ ఎప్పుడూ ఎవరినీ నెట్టివేయరు. ఆయన సోదరిగా నాకు ఆయన గురించి బాగా తెలుసు.ఆయనెప్పుడూ అలా చేయరు'. కుట్రపూరిత ఎఫ్‌ఐఆర్‌లు నమోదు చేస్తున్నందుకు వారు ఎంత నిరాశాలో ఉన్నారన్నది దేశానికి బాగా తెలుసు. రాహుల్‌గాంధీపై పోలీసులు గురువారం నాడు ఎఫ్‌ఐఆర్ నమోదు చేశారు. పార్లమెంట్ ఆవరణలో జరిగిన గొడవ సందర్భంగా భౌతికదాడికి రెచ్చగొట్టారని రాహుల్‌గాంధీపై బిజెపి ఫిర్యాదు చేసిన కొన్ని గంటల తర్వాత పోలీ సులు గురువారం రాహుల్‌గాంధీపై ఎఫ్‌ఐఆర్ నమోదు చేశారు. రాహుల్‌గాంధీ సీనియర్ సభ్యుడిని నెట్టారని బిజెపి ఆరోపించింది. అయితే దానిని కాంగ్రెస్ నేత తోసిపుచ్చారు.

## పాకిస్థాన్ బాలిస్టిక్ మిస్సైల్ ప్రోగ్రాంతో అందరికీ ముప్పే : అమెరికా

**వాషింగ్టన్ :** పాకిస్థాన్ బాలిస్టిక్ మిస్సైల్ (ఖండాంతర క్షిపణి) కార్యక్రమాన్ని విస్తరిం చడం దక్షిణాసియా దేశాలతోపాటు తమకు కూడా ముప్పేనని అమెరికా ప్రకటించిం ది. ఇందులోభాగంగా ఈ బాలిస్టిక్ మిస్సైల్ కార్యక్రమానికి సహకరిస్తున్న పాకిస్థా న్‌కు చెందిన నాలుగు సంస్థలపై అమెరికా ఇప్పటికే ఆంక్షలు విధించింది. పాకిస్థాన్ అంతరి క్ష, రక్షణ ప్రభుత్వ విభాగంతోపాటు మరోమూడు సంస్థలపై కూడా ఆంక్షలు విధిం చింది. పాకిస్థాన్ అత్యాధునికమైన క్షిపణి టెక్నాలజీని అభివృద్ధి చేస్తోందని, దీనివల్ల దక్షిణ ఆసియాతోపాటు అమెరికాను కూడా లక్ష్యంగా చేసుకుని దాడులు చేయగల సా మర్థ్యం వస్తుందని వైట్‌హౌస్‌కు చెందిన ఉన్నతస్థాయి అధికారి ఒకరు చెప్పారు. పాకి స్థాన్‌కు చెందిన నాలుగు సంస్థలపై ఆంక్షలు విధించిన మరునాడే వైట్‌హౌస్‌లో ఉన్న తాధికారి శుక్రవారంనాడు ఈ వ్యాఖ్యలు చేశారు. పాకిస్థాన్ ప్రభుత్వరంగ ఏరోస్పేస్– డిఫెన్స్ ఏజెన్సీ నేషనల్ డవలప్‌మెంట్ కాంప్లెక్స్ ఇస్లామాబాద్‌లో పనిచేస్తుండగా, అఖ్తర్ అండ్ సన్స్ ప్రైవేట్ లిమిటెడ్,ఇంటర్నేషనల్ అండ్ రాక్‌సైడ్ ఎంట్రప్రైజెస్ సంస్థలన్నీ కరాచీ కేంద్రంగా పనిచేస్తున్నాయి. పాకిస్థానీ బాలిస్టిక్ మిస్సైల్ ప్రోగ్రాంకు మద్దతు ఇస్తున్న పాకిస్థానీయేతర సంస్థలపై మూడు విడతలుగా గత ఏడాదిలో బైడెన్ ప్రభుత్వం ఆంక్షలు విధించింది.

# జెపిసికి జమిలీ ఎన్నికల బిల్లులు

తీర్మానాన్ని ఆమోదించిన లోక్‌సభ

బడ్జెట్ సెషన్ చివరి నాటికి నివేదిక

చైర్మన్‌గా భర్తృహరి మహ్‌తాబ్ ?



**న్యూఢిల్లీ :** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా వ్యాఖ్యలపై నిరసనల మధ్యనే లోక్ సభలో శుక్రవారం నాడు జమిలి ఎన్నికలకు సంబంధించిన రెండు బిల్లులను సంయుక్త పార్ల మెంటరీ కమిటీ (జెపిసి) పరిశీలనకు పంపారు. అంబేద్కర్‌ను పొగుడుతూ, అమిత్ షాను విమ ర్శిస్తూ ప్రతిపక్షాలు పెద్ద ఎత్తున నినాదాల నడుమ సభ ప్రారంభమైంది. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ప్రశ్నోత్తరాల సమయాన్ని చేపట్ట కుండా జమిలి ఎన్నికలకు సంబంధించి 129వ రాజ్యాంగ సవరణ బిల్లు 2024, కేంద్ర పాలిత ప్రాంతాల చట్ట సవరణ బిల్లు 2024ను జెపిసి పరిశీలనకు పంపించే తీర్మానాన్ని ప్రవేశపెట్టా లని న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వా ల్‌ను కోరారు. ఆయన ప్రవేశపెట్టిన తీర్మానం గందరగోళం మధ్యనే మూజువాణి ఓటుతో సభ ఆమోదం పొందింది. తదుపరి సెషన్ (బడ్జెట్ సమావేశాల)లో చివరి వారం మొదటి రోజు లోగా జెపిసి నివేదిక సమర్పించాల్సి ఉంటుం దని తీర్మానంలో గడువు విధించారు. అయితే, అవసరమైతే గడువును కమిటీ పొడిగించుకో వచ్చు. అనంతరం లోక్‌సభను నిరవధికంగా వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు. దీం తో ఈ నెల 25న ప్రారంభమైన లోక్‌సభ శీతాకాల సమావే శాలు శుక్రవారంతో ముగి సాయి. లోక్‌సభలో మంగళవారం ప్రవేశపెట్టిన ఒక దేశం ఒక ఎన్నిక బిల్లుపై వాడీవేడి చర్చ జరిగింది. దీనికి సంబంధిం చిన బిల్లులను జెపిసికి పంపాలని శుక్రవారం సభ తీర్మానించింది. ఇప్పటికే 27 మంది లోక్‌సభ , 12 మంది రాజ్యసభ సభ్యులతో జెపిసి ఏర్పా టైంది. దీనికి చైర్మన్‌గా బిజెపి సభ్యుడు భర్తృ హరి మహతాబ్ పేరును పరిశీలిస్తున్నట్లు సమా చారం. పార్లమెంటరీ అనుభవం రీత్యా ఆయనవైపు మొగ్గు చూపుతున్నట్లు తెలిసింది. ఎక్కువ మంది పార్టీలకు స్థానం కలించేందుకు వీలుగా జెపిసి సంఖ్యను 31 నుంచి 39కి పెంచారు. సభ్యులుగా బిజెపికి చెందిన పి.పి.చౌధరి, అను రాగ్ ఠాకూర్ , కాంగ్రెస్ తరుపున ప్రియాంక గాంధీ వంటి ప్రముఖులు ఉన్నారు. జెపిసిలో లోక్‌సభ నుంచి బిజెపి నేతృత్వంలోని 17 మంది సభ్యు లు ఉండగా, అందులో 12 మంది బిజెపి వారే.

**జెపిసిలో రాజ్యసభ సభ్యులు వీరే**

జమిలీ ఎన్నికలకు సంబంధించిన రెండు బిల్లు లనుక పరిశీలించే జెపిసిలో 12 మంది రాజ్య సభ సభ్యులను నామినేట్ చేస్తూ కేంద్ర న్యాయ శాఖమంత్రి అర్జున్‌రామ్ మేఘ్‌వాల్ శుక్రవారం ప్రవేశపెట్టిన తీర్మానాన్ని రాజ్యసభ ఆమోదిం చింది. జెపిసిలో రాజ్యసభ నుంచి ఘన్‌శ్యామ్ తివారి, భువనేశ్వర్ కలీతా, డాక్టర్ కె.లక్ష్మ ణ్, కవితా పాటీదార్ (బిజెపి), సంజయ్ కుమార్ ఝా (జెడి – యు), రణ్‌దీప్ సింగ్ సూర్జేవాలా, ముకుల్‌వాస్నిక్ (కాంగ్రెస్), సాకేత్ గోఖలే (టి ఎంసి), పి.విల్సన్ (డిఎంకె), సంజయ్ సింగ్ (ఆప్), మానస్ రంజన్ మంరాజ్ (బిజెడి), వి.వియజసాయిరెడ్డి (వైఎస్‌ఆర్‌సిపి)లను ఎంపిక చేశారు.

## ధన్‌ఖడ్‌పై మరోసారి అవిశ్వాసం

బడ్జెట్ సమావేశాలలో నోటీసు ఇస్తాం : జైరామ్ రమేశ్



**న్యూఢిల్లీ :** ఉపరాష్ట్రపతి, రాజ్యసభ చైర్మన్‌కు జగ్‌దీప్ ధన్‌ఖడ్‌కు వ్యతిరేకంగా మరోసారి అవిశ్వాస తీర్మానం అనుమతి కోరుతూ బడ్జెట్ సమావేశాల సంద ర్భంగా నోటీసు ఇస్తామని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జైరామ్ రమేశ్ వెల్ల డించారు. ఆయనకు వ్యతిరేకంగా ఇచ్చిన నోటీసు తిరస్కరణకు గురవడం 'ట్రై లర్ మాత్రమే' అని అన్నారు. ఉపరాష్ట్రపతి పదవి నుంచి ధన్‌ఖడ్‌ను తొలగిలం చాలని కోరుతూ ప్రతిపక్షాలు ఇచ్చిన నోటీసును గురువారం నాడు రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్ తిరస్కరించారు. ప్రతిపక్షాల నోటీసు ఉపరాష్ట్రపతి ప్రతిష్టను దిగజార్చేందుకు అమర్యాదకరమైన, తీవ్రమైన తప్పులు, తొందరపా టుతో కూడిన చర్య అని పేర్కొన్నారు. తామిచ్చిన అవిశ్వాసం నోటీసును ఆమోదించలేదని, ఎన్ని సార్లు అవిశ్వాస తీర్మానం నోటీసు ఇవ్వాలనే అంశంపై రాజ్యాంగంలో పరిమితి ఏమీ విధించలేదన్నారు. బడ్జెట్ సమావే శాలు జనవరి 30 నుంచి ప్రారంభమవుతాయని, అప్పుడు నోటీసు విషయం చూస్తామని జైరామ్ రమేశ్ శుక్రవారం మీడియాతో అన్నారు. బడ్జెట్ సమావే శాలలో మరోసారి నోటీసులు ఇస్తారా? అని విలేకరులు ప్రశ్నించగా, తప్ప కుండా అని ఆయన సమాధానమిచ్చారు. అవిశ్వాస తీర్మానానికి సంబం ధించి ఇప్పుడు వేసింది తొలి అడుగు మాత్రమేనని, ఇది ట్రైలర్ మాత్రమేనని చెప్పారు. పేరు సరిగా రాయలేదని అవిశ్వాస తీర్మానం నోటీసును తిరస్క రించి కారణాలు నవ్వుకునే విధంగా, పిల్లతనంగా ఉన్నాయని ఎద్దేవా చేశారు. తిరస్కరణకు బలమైన కారణమేమి చెప్పలేదన్నారు.

## డల్లేవాల్‌ను ఆసుపత్రిలో చేర్చాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే

సుప్రీంకోర్టు ద్విసభ్య ధర్మాసనం స్పష్టీకరణ



**న్యూఢిల్లీ :** ఆమరణ నిరాహారదీక్ష చేస్తున్న రైతు నాయకుడు జగ్జిత్‌సింగ్ డల్లేవాల్ హాస్పిటల్‌లో చేరాల్సిన నిర్ణయం బాధ్యతను సుప్రీంకోర్టు శుక్రవారం ప్రభుత్వ అధికారులు, డాక్టర్లకే వదిలివేసినట్లు పేర్కొంది. సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సూర్యకాంత్, ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం పిటిషన్ విచారణ సందర్భంగా మాట్లాడుతూ గత 24రోజులుగా దీక్ష కొనసాగిస్తున్న డల్లేవాల్ ఆరోగ్యాన్ని చూసుకోవాల్సిన బాధ్యత పంజాబ్ ప్రభుత్వానిదే అన్నారు. డల్లేవాల్ వైద్య పరిస్థితులపై జనవరి2 లోగా పంజాబ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఆరోగ్య అధికారుల నుంచి నివేదికలు కోరింది. అవసరమైతే రాష్ట్ర ప్రభుత్వం కోర్టును ఆశ్రయించవచ్చని ద్విసభ్య ధర్మాసనం సూచించింది. 70సంవత్సరాల రైతు నేత డల్లేవాల్ పంజాబ్‌హర్యానా రాష్ట్రల మధ్య ఖనౌరీ సరిహద్దు నిరసన స్థలానికి 700మీటర్ల దూరంలోనున్న హాస్పిటల్‌కు చికిత్సకోసం తీసుకెళ్ల వచ్చని బెంచ్ తెలియజేసింది. పంజాబ్ అడ్వకేట్ జనరల్ గుర్మిందర్ సింగ్ డల్లే వాల్ ఆరోగ్య పరిస్థితిపై ప్రభుత్వ ప్రధానకార్యదర్శికి హామీ ఇచ్చారు. అతడిని బలవంతంగా అక్కడినుంచి తరలించడం వల్ల గాయం, పరిస్థితిని తీవ్రతరం చేస్తుందని చెప్పారు. అయితే అధికారులు డల్లేవాల్‌ను హాస్పిటల్‌కు తరలించే విషయమై అంగీకరింపజేసేందుకు తమ ప్రయత్నాలను ఇంకా కొనసాగించాలని బెంచ్ చెప్పింది. అంతకుముందు బెంచ్ విచారణ సందర్భంగా పంజాబ్ ప్రభుత్వాన్ని డల్లేవాల్ ఆరోగ్య పరిస్థితిపై హామీ ఇవ్వాలని, అతడి ఆరోగ్యాన్ని 24 గంటలపాటు సంరక్షించడానికి సమీపంలో ఉన్న హాస్పిటల్ సదుపాయాన్ని వినియోగించుకోవచ్చని ధర్మాసనం సూచించింది. డిసెంబరు 19న గుర్మిందర్ సింగ్ డల్లేవాల్ గురించి మాట్లాడుతూ ఆయన ఇసిజి సహా రక్త పరీక్షలు, పలు ఇతర పరీక్షలు నిర్వహించేందుకు సహకరించారని ధర్మాసనానికి తెలియజేశారు. డిసెంబరు 19న ద్విసభ్యధర్మాసనం పంజాబ్ ప్రభుత్వాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ పౌరహక్కుల కార్యకర్త ఇరోమ్ షర్మిళ వైద్యుల పర్యవేక్షణలోదశాబ్దకాలం పాటు తన నిరసనను కొనసాగించిన తరహాలోనే డల్లేవాల్ కూడా వైద్యుల పర్యవేక్షణలో తన నిరసనను కొనసాగించేలా డల్లేవాల్‌ను ఆరోగ్యపరీక్షలు చేయించుకునేందుకు ఒప్పించాలని కోరింది. డల్లేవాల్ వైద్య పరీక్షలు చేసుకునేలా ఒప్పించకపోవడంపై సుప్రీంకోర్టు మండిపడింది. ఖనౌరీ సరిహద్దు పాయింట్ వద్ద డల్లేవాల్ రైతుల పంటలకు కనీస మద్దతు ధర ఇవ్వడంపై (ఎంఎస్‌పి)చట్టబద్ధమైన హామీ సహా, పలు డిమాండ్ల పరిష్కారం కోరుతూ నవంబరు 26నుంచి నిరవధికంగా నిరాహారదీక్ష కొనసాగిస్తున్న విషయం తెలిసిందే. సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం), కిసాన్ మజ్దూర్ మోర్చా (కెఎంఎం) బ్యానర్ కింద రైతులు పంజాబ్ హర్యానా రాష్ట్రల మధ్య ఖనౌరీ సరిహద్దు కేంద్రాల వద్ద ఫిబ్రవరి 13న వారి నిరసన ప్రదర్శనను ఢిల్లీకి వెళ్లకుండా భద్రతా బలగాలు నిలువరించినప్పటి నుంచి ఆందోళన కొనసాగిస్తున్నారు. ఫిబ్రవరిలో హర్యానా ప్రభుత్వం అంబాలన్యూఢిల్లీ జాతీయ రహదారిపై బారికేడ్లను ఏర్పాటుచేసి రైతులను అడ్డుకోవడంతో అప్పటి నుంచి రైతులు తమ ఆందోళనను తీవ్రతరం చేస్తున్నారు.

## బంగ్లాదేశ్‌లో హింసకు సంబంధించి 2,200 కేసులు నమోదు




**న్యూఢిల్లీ :** ఈ ఏడాది డిసెం బర్ 8వ తేదీ వరకు బంగ్లాదే శ్‌లో హిందువులు,ఇతర మైనా రిటీలకు వ్యతిరేకంగా హింసకు సంబంధించి 2,200 కేసులు నమోదయ్యాయని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. మైనారిటీల భద్రతకు సంబం ధించి అవసరమైన చర్యలను ఢాకా తీసుకోవాలనేది భారతదేశం ఆకాంక్ష అని పేర్కొంది. లోక్‌సభలో అడిగిన ప్రశ్నకు కేంద్ర విదేశాంగ సహాయమంత్రి కీర్తి వర్ధన్ సింగ్ శుక్రవారం లిఖిత పూర్వక సమాధానమిచ్చారు. మైనారిటీ, మానవ హక్కుల సంఘాల సమాచారం ప్రకారం పాకిస్తాన్‌లో హిందువులు, ఇతర మైనారిటీలపై హింసకు సంబంధించి అక్టోబర్ నాటికి 112 కేసులు నమోదయ్యాయని తెలిపారు. 2022లో బంగ్లాదేశ్‌లో ఇలాంటి కేసులు 47, పాకిస్తాన్‌లో 241, 2023లో బంగ్లాదేశ్‌లో 302, పాకిస్తాన్‌లో 103 ఉన్నా యన్నారు. మతపరమైన అసహనాన్ని, మతపరమైన హింస, పథకం ప్రకారం అణిచివేత, మైనారిటీ సమూహాలపై దాడులను నిరోధించేందుకు, వారి భద్ర తకు చర్యలు తీసుకోవాలని పాకిస్తాన్‌ను భారత ప్రభుత్వం కోరినట్లు వెల్లడిం చారు.అంతర్జాతీయ వేదికలపై పాకిస్తాన్‌లో మైనారిటీల దుస్థితి గురించి భారత్ నిరంతరం లేవనెత్తుతూనే ఉందని మంత్రి కీర్తి వర్ధన్ తెలిపారు. పాకి స్తాన్, బంగ్లాదేశ్ కాకుండా ఇతర పొరుగుదేశాలలో హిందువుల, ఇతర మైనా రిటీలపై హింసకు సంబంధించిన కేసులేవి లేవన్నారు.

## విజయ్ చౌక్ వద్ద ఇండియా కూటమి

# ఎంపిల నిరసన ప్రదర్శన

**న్యూఢిల్లీ :** బాబా సాహెబ్ అంబేద్కర్‌ను అవమానించినందుకు కేంద్ర హోంమంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ప్రతిపక్ష ఎంపిలు విజయ్ చౌక్ వద్ద శుక్రవారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. అదే విధంగా విజయ్ చౌక్ నుంచి పార్లమెంట్ వరకు నిరసన ర్యాలీ తీశారు. ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీపై ఎఫ్‌ఐఆర్ దాఖలు చేయడంపై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంకాగాంధీ వాద్రా బిజెపిపై మండిపడ్డారు. ఈ చర్య ఆ పార్టీ నిస్పృహస్థాయిని తెలియజేస్తుందన్నారు. రాహుల్‌గాంధీపై అనేక కేసులు బనాయించడాన్ని యావత్ దేశం చూస్తోందని, కొత్తగా ఎఫ్‌ఐఆర్ నమోదు చేశారని, అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. కాగా, అంబేద్కర్‌పై అమిత్ షా వ్యాఖ్యలకు వ్యతిరేకంగా విజయ్ చౌక్ వద్ద నిర్వహించిన నిరసన ప్రదర్శనలో ఇతర ఇండియా కూటమి ఎంపి లతో పాటు ప్రియాంక కూడా పాల్గొన్నారు. కేంద్ర హోంమంత్రి క్షమాప ణలు చెప్పాలని డిమాండ్ చేశారు. 'బాబాసాహెబ్ కా అప్‌మ్యాన్ నహీ సహేగా హిందుస్థాన్' అని రాసి ఉన్న ప్లకార్డులను ప్రియాంక పట్టుకో వడం కనిపించింది. ఎంపిలు 'జైం భీమ్, అమిత్ షా మాఫియా మాంగో', ఇస్తిఫా దూ' అంటూ నినాదాలు చేశారు. గురువారం అంబే ద్కర్ వ్యాఖ్యల అంశంపై ప్రతిపక్ష, అధికార పక్ష ఎంపిలు వేర్వేరుగా ర్యాలీ, నిరసన ప్రదర్శనలు నిర్వహించగా, ఎంపిల మధ్య ఘర్షణ చెలరే గింది. ఒకరునొకరు తోసేసుకున్నారు. ఈ ఘర్షణలో ఇద్దరు బిజెపి ఎంపిలకు స్వల్ప గాయాలయ్యాయి.

**పార్లమెంట్ ఆవరణలో నిరసనలు చేస్తే చర్యలు : బిర్లా**

సభ్యులు ఎవరైనా పార్లమెంటు ఆవరణలో ప్రదర్శనలు, నిరసనలకు



దిగితే చర్యలు తప్పవని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా శుక్రవారం హెచ్చరిం చారు. బిఆర్ అంబేద్కర్‌ను అవమానించారంటూ పార్లమెంటు ఆవర ణలో విపక్షాలు, ట్రెజరీ సభ్యులు పెద్ద ఎత్తున నిరసనలు తెలిపిన తర్వాత స్పీకర్ ఆదేశాలు జారీ చేయడం గమనార్హం. 'పార్లమెంట్ ఆవరణలో ఏ గేటు వద్ద లేదా ఎక్కడైనా ప్రదర్శన లేదా నిరసనలను చేయవద్దని, ఒక వేల చేస్తే సభ తీవ్రమైన చర్య తీసుకోవలసి ఉంటుంది' అని బిర్లా సభ్యు లను హెచ్చరించారు. 'పార్లమెంటు గేట్ల వద్ద ఎలాంటి నిరసనలు లేదా ప్రదర్శనలు నిర్వహించడం సరికాదు. ఈ విషయంలో మీరు నిబంధన లను పాటించాలి. ఈ హెచ్చరికను సీరియస్‌గా తీసుకోవాలని మిమ్మల్ని మరోసారి కోరుతున్నాను' అని బిర్లా సభలో అన్నారు. అయితే శుక్ర వారం పార్లమెంటు ఆవరణలో కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా బిజెపి సభ్యులు నిరసన ప్రదర్శనలు చేపట్టారు.

# గ్యాస్ ట్యాంకర్‌ను ఢీకొన్న ట్రక్కు

- 11 మంది మృత్యువాత, 35 మందికి గాయాలు • క్షతగాత్రుల్లో అనేక మంది పరిస్థితి విషమం • రాజస్థాన్‌లోని జైపూర్‌లో ఘోర ప్రమాదం




**జైపూర్:** రాజస్థాన్‌లోని జైపూర్‌లో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. శుక్రవారం తెల్లవారుజామున జైపూర్–అజ్మీర్ జాతీయ రహదారిపై పెట్రోల్ బంకు సమీపంలో ఎల్‌పిజి ట్యాంకర్‌ను ట్రక్కు ఢీకొట్టడంతో భారీ ఎత్తున మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో 11 మంది ప్రాణాలు కోల్పోగా, 37 వాహనాలు దగ్ధ మయ్యాయి. దాదాపు 35 మంది గాయపడ్డారు. క్షత గాత్రులైన వారిలో దాదాపు సగం మంది పరిస్థితి విష మంగా ఉన్నట్లు రాష్ట్ర ఆరోగ్యశాఖమంత్రి గజేంద్ర సింగ్ ఖిమ్‌సార్ తెలిపారు. ఈ ప్రమాదంలో మొత్తం 11 మృతి చెందగా, ఐదుగురు ప్రమాదస్థిలిలోనే సజీ వనం దహనం కాగా, మృతతేహాలను ఎస్ఎంఎస్ ఆసుపత్రికి తరలించామన్నారు. మరో ఆరుగురు చికిత్స పొందుతూ మరణించారన్నారు. ఘటనాస్థలిని పరిశీలించిన జైపూర్ పోలీస్ కమిషనర్ బిజు జార్జ్ జోసఫ్ మాట్లాడుతూ ప్రమాదంలో ఎల్‌పిజి ట్యాంకర్ నోజల్ ధ్వంసం కావడంతో గ్యాస్ లీక్ అయి మంటలు చెలరేగాయన్నారు. ట్యాంకర్ వెనుక ఉన్న వాహనాలు మంటల్లో చిక్కుకున్నాయని, ఎదురుగా వస్తున్న ఇతర వాహనాలు కూడా మంటల్లో చిక్కుకున్నాయని, మరి కొన్ని వాహనాలు ఒకదానికొకటి ఢీకొన్నాయని జోసఫ్ చెప్పారు. గ్యాస్ లీక్ కావడంతో ఒక్కసారిగా మంటలు వ్యాపించడంతో పక్కనే ఉన్న వాహనాల్లో ఉన్న వారు బయటకు వచ్చే అవకాశం లేకుండా పోయింది. మంటల్లో చిక్కుకున్న జనం పరుగెత్తి బట్టలు తీయడం కనిపించింది. క్షతగాత్రులను 25 అంబులెన్స్‌లలో జైపూర్‌లోని ఎస్ఎంఎస్ ఆసుపత్రికి తరలించారు. 43 మందిని ఆసుపత్రికి తీసుకువచ్చా రని, వారిలో ఏడుగురు వెంటిలేటర్‌పై ఉన్నారని డాక్టర్ మహేశ్వరి తెలిపారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. రాజస్థాన్ ప్రభుత్వం మృతుల బంధువులకు రూ.5 లక్షలు, గాయపడిన వారికి రూ.లక్ష సాయం ప్రకటిం చింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రాజస్థాన్ గవర్నర్ హరిభౌ బగాడే, ముఖ్య మంత్రి భజన్‌లాల్ శర్మ, ఆయన ముం దున్న అశోక్ గెహ్లాట్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. మరణించిన వారి బంధు వులకు ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి నుండి రూ. 2 లక్షలు, గాయపడిన వారికి రూ. 50,000 ఎక్స్‌గ్రేషియాను మోదీ ప్రకటిం చారు. ఘటనపై ఆరా తీసేందుకు సిఎం శర్మతో మా ట్లాడిన మోదీ, అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఇదిలా ఉండగా, శుక్ర వారం తెల్లవారుజామున, దట్టమైన నల్లటి పొగ ఆకా శంలో నిండిపోవడంతో దాదాపు కిలోమీటరు దూరం నుండి మంటలు ఎగిసిపడుతున్నట్లు స్థానికులు పేర్కొ న్నారు. పొగ కారణంగా కళ్లలో దురద, శ్వాస తీసు కోవడంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని స్థానికులు వాపోయారు. సమీపంలో కొన్ని పక్షులు చనిపోయా యని కొందరు చెప్పారు. ఈ ఘటనలో హైవే పక్కనే ఉ న్న పైపుల ఫ్యాక్టరీకి నష్టం వాటిల్లింది. రాజస్థాన్ ఉప ముఖ్యమంత్రి ప్రేమ్ చంద్ బైర్వా, హోం శాఖ సహాయ మంత్రి జవహ్వార్ సింగ్ బేధం కూడా ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. కిలోమీటరు దూరం నుంచి మంటలు కనిపిస్తున్నాయని, హైవేపై భయాందోళనలు నెలకొ న్నాయని స్కూల్ వ్యాన్ డ్రైవర్ పిటిఐకి తెలిపారు.

## నోరు మెదపలేని కాంగ్రెస్.. బిజెపి ఎంపిలపై భౌతికదాడులకు దిగుతోంది

పార్లమెంట్ వ్యవహారాల శాఖ మంత్రి కిరెణ్ రిజిజు



**న్యూఢిల్లీ :** నోరు మెదపలేక కాంగ్రెస్ పార్టీ భౌతిక దాడులకు దిగుతోందని పార్ల మెంట్ వ్యవహారాల శాఖ మంత్రి కిరెణ్ రిజిజు ఆరోపించారు. పాలక ఎన్‌డిఎ (నేషనల్ డెమొక్రటిక్ అలయన్స్) దశాబ్దాలుగా దాని దుష్ప్రవర్తనను స్థాపించిం దని, ప్రధాన ప్రతిపక్షపార్టీని నోరు మెదపకుండా చేసిందన్న ఆరోపణలను ఆయన నిరాధారమైనవన్నారు. కిరెణ్ రిజిజు శుక్రవారం నాడు ఇక్కడ విలేకరు లతో మాట్లాడుతూ బిఆర్.అంబేద్కర్‌ను అవమానించారని ఆరోపించినందుకు, కేంద్ర హోం మంత్రి అమిత్‌షాను లక్ష్యంగా చేసుకుని బిజెపి తీరని చర్యలను అవలంభించిందని కాంగ్రెస్ పార్టీ తాజాగా చేసిన ఆరోపణలను మంత్రి రిజిజు కొట్టిపారేశారు. 'మా ఎంపీలు ఎలా గాయపడ్డారనేది అందరూ చూశారు. ప్రియాంకగాంధీ అది చూసి ఉండకపోవచ్చు.ఎంపీకిరక్తంకారింది'అనిరిజిజుచె ప్పారు.కాంగ్రెస్‌నాయకుడురాహుల్‌గాంధీతమకుగాయాలుకలిగించారు.ఒకమ హిళాబిజెపిఎంపితోకూడాఅనుచితంగాప్రవర్తించారు' అని ఆరోపణను ఆయన పునరుద్ఘాటించారు. ఆసుపత్రిలో చేరిన ఎంపీల పరిస్థితి గురించి రిజిజును అడి గినప్పుడు వారి పరిస్థితి ఇప్పుడు 'చాలా తీవ్రంగా లేదు'అని సమాధానమి చ్చారు. రాహుల్‌గాంధీ దేశానికి క్షమాపణ చెప్పాలని, ఆయనపై పోలీస్ చర్యలు తీసుకోవాలని ఎన్‌డిఎ సభ్యులు చేస్తున్న డిమాండ్ చెల్లుబాటు అవుతుందని రిజిజు చెప్పారు. ఎన్‌డిఎ ఎంపీలు చాలా కలతచెందారని, ఆయనపై ఆగ్రహం చెందారని పార్లమెంట్ వ్యవహారాల మంత్రి రిజిజు వివరించారు.

## ఫిబ్రవరిలో మాల్దీవుల స్పీకర్ ప్రతినిధి బృందం భారత్ పర్యటన

విదేశీ వ్యవహారాల శాఖ సహాయమంత్రి

పబిత్ర మార్గెరిటా లోక్‌సభకు వెల్లడి



**న్యూఢిల్లీ :** వచ్చే ఏడాది (2025 సంవత్సరం) ఫిబ్రవరి 10,14వ తేదీలలో పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ మాల్దీవ్స్ స్పీకర్ ప్రతినిధి బృందంతో దేశాన్ని పర్యటించనున్నారని శుక్రవారం భారత్ తెలియజేసింది. విదేశీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి పబిత్ర మార్గెరిటా ఈ విషయాన్ని లోక్‌సభలో అడిగిన ఒక ప్రశ్నకు లిఖిత పూర్వక సమాధానంగా తెలియజేశారు. ఇటీవలి సంవత్సరాలలో అనుసరించిన 'నైబర్‌హుడ్ ఫస్ట్'పాలసీకి అనుగుణంగా ప్రభుత్వం ఇటీవల అనేక పార్లమెంటరీ మార్పిడిని నిర్వహించిందా అనే ప్రశ్నను ఒక సభ్యుడు అడిగారు. ఈ ప్రశ్న కు'ఇటీవలి సంవత్సరాలలో పీపుల్స్ మజ్లిస్ ఆఫ్ మాల్దీవ్స్ ప్రత్యేక సూచనతో అడిగిన అన్ని పార్లమెంటరీ ఎక్స్ఛేంజీల వివరాలను కూడా కోరింది. ప్రజల మధ్య సంబంధాలను పెంపొందించడానికి 'నైబర్‌హుడ్ ఫస్ట్' విధానం లక్ష్యాలకు అనుగుణంగా , మన పొరుగుదేశాలతో క్రమం తప్పకుండా పార్లమెంటరీ మార్పిడి సంవత్సరాలుగా జరుగుతున్నాయి' అని ఆయన లోక్‌సభకు తెలిపారు.తన ప్రతిస్పందనగా, అతను మాల్దీవులతో సహా పొరుగుదేశాలతో ఇటీవలి పార్లమెంటరీ మార్పిడి వివరాలను కూడా పంచుకున్నాడు.'గౌరవనీయమైన లోక్‌సభ స్పీకర్ ఆహ్వానం మేరకు పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ మాల్దీవ్స్ స్పీకర్, పార్లమెంటరీ ప్రతినిధి బృందంతో కలిసి 2025 ఫిబ్రవరి 10వ తేదీ నుంచి 14వరకు భారతదేశాన్ని సందర్శిస్తారు' అని మంత్రి మార్గెరిటా తెలిపారు.లోక్‌సభ స్పీకర్ 2019లో సెప్టెంబరు 14తేదీల వరకు మాల్దీవులను సందర్శించారని మంత్రి దిగువసభకు చెప్పారు. డిసెంబరు 2019లో, ఏప్రిల్ 2022, ఆగష్టు 2022లో మాల్దీవుల స్పీకర్ భారత్‌ను సందర్శించారని తెలియజేశారు.

## హర్యానా మాజీ సిఎం ఓం ప్రకాశ్ చౌతాలా కన్నుమూత



**గురుగ్రామ్ :** ఇండియన్ నేషనల్ లోక్ దళ్ అధ్యక్షుడు, హర్యానా మాజీ ముఖ్యమంత్రి ఓం ప్రకాశ్ చౌతాలా (89) శుక్రవారం కన్నుమూ శారు. గురువారం రాత్రి ఆయనకు గుండె పో టురాగా, ఆయనను వెంటనే ఆసుపత్రికి తరలిం చినప్పటికీ ఆయనను వైద్యులు రక్షించలేకపో యారని పార్టీ అధికార ప్రతినిధి తెలిపారు. చౌతులాకు ఇద్దరు కుమారులు, ముగ్గురు కు మార్తెలు ఉన్నారు. ఆయన భార్య స్నేహ ఐదేళ్ల క్రితమే మరణించింది. కాగా, మాజీ ఉపప్రధాని దేవీలాల్ కుమారుడైన ఓం ప్రకాశ్ చౌతాలా హర్యానాకు ఐదు సార్లు (1989 నుంచి 2005 వరకు) ముఖ్యమంత్రిగా పనిచేశారు.

**మోదీ సంతాపం**

హర్యానా మాజీ ముఖ్యమంత్రి ఓం ప్రకాశ్ చౌతాలా మృతి పట్ల ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపం తెలిపారు. 'చౌతాలా చాలా ఏళ్లుగా రాష్ట్ర రాజకీయాల్లో చురుగ్గా పని చేశారు. తన తండ్రి దేవీ లాల్ పనులను మరింత ముందుకు తీసుకెళ్లడానికి నిరంతరం కృషి చేశారు' అని ఎక్స్ వేదికగా మోదీ ట్వీట్ చేశారు. ఓం ప్రకాశ్ చౌతాలా మృతిపై హర్యానా ముఖ్యమంత్రి నాయబ్ సింగ్ సైనీ ట్వీట్ చేశారు. 'చౌతాలా మరణం చాలా బాధాకరం. ఆయనకు నా నివా ళులు. ఆయన తన జీవింతాంతం రాష్ట్రానికి, సమాజానికి సేవ చేశారు. ఆయన మరణం రాష్ట్రానికి తీరని లోటు' అన్నారు. ఓం ప్రకాశ్ చౌతాలా మృతి పట్ల హర్యానా మాజీ సిఎం, కాంగ్రెస్ నేత భూపేంద్ర సింగ్ హుడా తీవ్ర విచారం వ్యక్తం చేశారు. 'ఓం ప్రకాశ్ చౌతాలా సిఎంగా ఉన్నప్పుడు నేను లోక్‌సభ సభ్యునిగా ఉన్నాను. మా మధ్య మంచి స్నేహ సంబంధం ఉండేది. చౌతాలా ప్రజలకు ఎంతో సేవ చేశారు. ఆయన ఎప్పుడూ యాక్టివ్‌గా ఉండేవారు. ఆయన ఇంత తొందరగా మనల్ని విడిచి వెళ్లిపోతారని నేను ఊహిం చలేదు. ఆయన చాలా మంచి వ్యక్తి, నాకు పెద్ద న్నయ్య లాంటివారు' అని అన్నారు. 'ఓం ప్రకాశ్ చౌతాలా మరణవార్త చాలా బాధాకరం. ఆయన హర్యానాకు, దేశానికి ఎంతో సేవ చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలి యజేస్తున్నాను. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నాను' అని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ట్వీట్ చేశారు.

**ఓం ప్రకాశ్ చౌతాలా ప్రస్థానం**

హర్యానాలో చౌతాలా కుటుంబం చాలా పేరున్న రాజకీయ కుటుంబం. మాజీ ప్రధాని చౌదరీ దేవీలాల్ ఐదుగురు సంతానంలో ఓం ప్రకాశ్ చౌతాలా పెద్దవారు. 1935 జనవరి 1న జన్మించారు. ప్రాథమిక విద్య తరువాత చౌతాలా చదువు మానే శారు. టీచర్ రిక్రూట్‌మెంట్ కుంభకోణం సమయంలో ఆయన తీహార్ జైలుకు వెళ్లారు. అప్పుడే 82 ఏళ్ల వయస్సులో ఆయన 10వ తరగతి, 12వ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణులయ్యారు. 2021లో జైలు నుంచి విడుదలైన ఆయన మళ్లీ రాజకీయాల్లో క్రియాశీలకంగా పని చేశారు. చౌతాలా పెద్ద కుమారుడైన అజయ్ సింగ్ చౌతాలా కూడా టీచర్ రిక్రూట్‌మెంట్ కుంభకోణంలో నేరస్థుడిగా తీహార్ జైలుకు వెళ్లారు. తరువాత ఆయన ఎంపి కూడా అయ్యారు. తరువాత తమ పార్టీతో విభేదించి 2018 డిసెంబర్‌లో జననాయక్ జనతా పార్టీని స్థాపించారు. ఈయన కుమారులు దుష్యంత్, దిగ్విజయ్ జెజెపి పార్టీ నేతలుగా కొనసాగుతున్నారు. వీరిలో దుష్యంత్ చౌతాలా హర్యానా ఉపముఖ్యమంత్రిగా పని చేశారు. చౌతాలా చిన్న కుమారుడు అభయ్ సింగ్ చౌతాలా ఇండియన్ నేషనల్ లోక్ దళ్ సీనియర్ నాయకుడిగా కొనసాగుతున్నారు. ఈయన కుమారుడు అర్జున్ ఎమ్మెల్యేగా ఉన్నారు. చౌతాలాకు చెందిన ఐఎన్‌ఎల్‌డి పార్టీ గతంలో బిజెపితో కలిసి పనిచేసింది. 2005 నుంచి ఆ పార్టీ అధికా రానికి దూరంగానే ఉంది.

ప్రజాపక్షం
శనివారం, డిసెంబరు 21

# అవినీతి 'ఫార్ములా'!

సక్రమంగా ట్రాక్ ఎక్కని ఫార్ములా ఇ–రేస్ ట్రాక్ వీధికెక్కింది. అప్పటి రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కెటిఆర్‌ను ఎ1గా పేర్కొంటూ సిబిఐ ఎఫ్‌ఐఆర్ దాఖలు చేయడంతో, ఎప్పుడో అటకెక్కిందనుకున్న అంశం మళ్లీ తెరపైకి వచ్చింది. ఈ కేసు విచారణకు హైకోర్టు అనుమతించడం మరో కీలక పరిణామం. నిందితులకు సిబిఐ నోటీసులు జారీ చేసి, ఆ తర్వాత ఏ క్షణమైనా అరెస్టుచేసే అవకాశం ఉన్నప్పటికీ, ఈనెల 30 వరకూ అరెస్టు చేయవద్దని హైకోర్టు ఆదేశాలు జారీచేయడం కెటిఆర్‌కు ఊరట. అత్యంత నాటకీయ పరిణామాలు చోటు చేసుకుంటున్న తరుణంలో, నాటి పురపాలక శాఖ కార్యదర్శి అర్వింద్ కుమార్‌ను ఎ2గా, హెచ్‌ఎండిఎ చీఫ్ ఇంజనీర్ బిఎల్‌ఎన్ రెడ్డిని ఎ3గా పేర్కొన్న సిబిఐ, మరికొందరు అధికారుల పేర్లను కూడా ఎఫ్‌ఐఆర్‌లో చేర్చినా ఆశ్చర్యం లేదు. అవినీతి జరిగిందా? లేదా? అన్నది పక్కకు ఉంచితే, అధికార దుర్వినియోగం జరిగిందన్న వాదనను ఖండించలేని పరిస్థితి. అవినీతి జరగలేదని, కాబట్టి కేసుకు అర్థంలేదని కెటిఆర్ వాదిస్తున్నా, ఫార్ములా ఇ–కార్ రేస్‌తో ఎలాంటి సంబంధంలేని హెచ్‌ఎండిఎ ఖాతా నుంచి ఏకంగా రూ.54.88 కోట్లను ఎందుకు చెల్లించాల్సి వచ్చిందనేది ప్రశ్న. పురపాలక మంత్రి హోదాలో ఆయన అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని అనుమానం. ఫార్ములా ఇ–కార్ రేస్‌లో భాగంగా 9, 10, 11, 12 సీజన్ల రేసులను హైదరాబాద్‌లో నిర్వహించే ప్రతిపాదన బ్రిటన్‌కు చెందిన ఫార్ములా ఇ–ఆపరేషన్స్ లిమిటెడ్ (ఎఫ్‌ఇఒ) చేసింది. స్పాన్సర్‌షిప్ బాధ్యతను ఏస్ నెక్ట్స్ జెన్ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ తీసుకుంది. ఈ రెండు కంపెనీల మధ్య ఒప్పందాలు కుదరడంతో, మౌలిక వసతులు కల్పించడానికి తెలంగాణ ప్రభుత్వం ముందుకొచ్చింది. కానీ 2023 ఫిబ్రవరి 11న జరిగిన తొలి రేస్‌తోనే లుకలుకలు బయటపడ్డాయి. ఫీజు, ఇతర మొత్తాల్లో కొంత భాగాన్ని స్పాన్సర్ కంపెనీ భరించింది. అయితే, ప్రభుత్వం తరఫున హెచ్‌ఎండిఎ రూ.12 కోట్లు చెల్లించడం వివాదాస్పదమైంది. ఫార్ములా వన్ సంస్థతో తెగతెంపులు చేసుకున్న స్పాన్సర్ సంస్థ చెల్లించాల్సిన బకాయిలను ప్రభుత్వం భుజానికెత్తుకోవడం విచిత్రం. ప్రభుత్వమే స్పాన్సరర్‌గా వ్యవహరిస్తుందని కెటిఆర్ మౌఖికంగా చెప్పగా, అధికార యంత్రాంగం యుద్ధ ప్రాతిపదికన ఎందుకు స్పందించిందనేది చిదంబర రహస్యం. స్పాన్సరర్‌గా పురపాలక శాఖ వ్యవహరిస్తుందని మంత్రి చెప్పడం, సదరు ఫైల్ చకచకా కదలి, చివరికి రూ.160కోట్ల డీల్ కెటిఆర్ సంతకంతో పూర్తికావడం ఓ సంచలనం. ఫైలు ఆయనకు వెళ్లకముందే, ప్రమోటర్ ఫీజు కింద ఎఫ్‌ఇఒ కంపెనీకి ఇవ్వడానికి తొలుత రూ.22.69కోట్లు, మరో నాలుగు రోజుల్లో రూ.23.01కోట్లకు ఇన్వాయిస్ జారీకావడం ఆశ్చర్యకరం. లిఖితపూర్వక ఒప్పందం కుదరకముందే, ఎఫ్‌ఇఒకి ఉదారంగా చెల్లింపులు చేసేందుకు ఉబలాటం ఎందుకో? ఫార్ములా రేసుతో హెచ్‌ఎండిఎకు సంబంధం ఏమిటి? పురపాలక శాఖ స్పాన్సరర్‌గా వ్యవహరించాలన్నది ఎవరి నిర్ణయం? ఎఫ్‌ఇఒతో ఒప్పందం కుదిరింది ఎప్పుడు...చెల్లింపుల ఫైలు కదిలింది ఎప్పుడు? ఎప్పుడో అమల్లోకి రాబోయే ఒప్పందానికి ముందుగానే చెల్లింపులు ఎలా చేస్తారు? అసలు విదేశీ మారక చెల్లింపుల అనుమతులు ఉన్నాయా? ఈ మొత్తం వ్యవహారంపై రాష్ట్ర కేబినెట్ చర్చించిందా? చెల్లింపులను ఆమోదించిందా? ఇలాంటి ప్రశ్నలు కోకొల్లలు. అవినీతి జరగలేదని, తామంతా సత్యసంధులమని నిందితులు చేస్తున్న వాదనలో నిజానిజాలు ఎలావున్నా, అనుమానాలకు తెరపడాలి. ఇ–కార్ రేస్ పారదర్శకత నిరూపణ కావాలి. అంతా సవ్యంగా జరిగితే ఇబ్బందేమీ లేదు. అవకతవకలు ఎప్పటికీ క్షమార్హం కాదు. ప్రజాధనాన్ని దోచుకునే హక్కు ఎవరికీ లేదు. రాష్ట్ర భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టే ప్రయత్నాలను జనం ఎన్నటికీ ఆమోదించరు. పార్టీలు.. వాటి మధ్య విభేదాలతో ఈ వ్యవహారానికి సంబంధం లేదు. ఇది కేవలం అధికార దుర్వినియోగ ఆరోపణల కేసు. నిజానిజాలు తేలాల్సిందే. దోషులు శిక్ష అనుభవించాల్సిందే. చట్టానికి ఎవరూ అతీతులు కారు.

# కార్పొరేట్ వర్గాలపై సంపద పన్ను అనివార్యం



ఉజ్జిని రత్నాకరరావు
9490952646

పాలకులు అనుసరిస్తున్న ప్రపంచీకరణ, సరళీకరణ ఆర్థిక విధానాల కారణంగా దేశంలో సగానికి పైగా జనాభా పేదరికంలోకి నెట్టివేయ బడింది. ఆ క్రమంలోనే ఏటా పేదరికాన్ని గుర్తించడం, గణించటం జరుగుతుంది. ఏదిఏమైనా ప్రభుత్వాలు కూడా అంగీకరించిన పేదల సంఖ్య దేశంలో 20 కోట్లు. కరోనా మహమ్మారి మరో 7 కోట్ల మందిని పేదరికంలోకి తోసేసింది. ఈ క్రమంలోనే మధ్యతరగతిగా ఉన్నవారిలో మరో 3కోట్లమంది పేదరికంలోకి దిగజారారు. ఎలా చూసినా కనీసంగా దేశంలో 30కోట్ల మంది ప్రజలు కటిక దరిద్రం లో ఉన్నారని పాలకులు ఒప్పుకున్న మాట నిజం. వికసిత్ భారత్ అంటు దేశం వెలిగిపోతున్నదని, ప్రపంచంలోనే ఐదో ఆర్థికశక్తిగా భారత్ ఆవిర్భవించిందని, తమ సుస్థిర సమర్థపాలనలోనే భారత్ విశ్వగురుగా అవతరించిందని మోదీ ఘనంగా చెప్పుకొంటున్నాడు. తాము అనుసరిస్తున్న ఆర్థిక విధానాలతోనే దేశంలో 20 కోట్లమంది పేదరికం నుంచి బయటపడ్డారని మోదీ ప్రచారంతో ఊదరగొడుతూనే రెండవవైపు దేశ జనాభాలో సగానికి పైగా 80కోట్ల మందికి ఉచిత ఆహారభద్రత కల్పిస్తున్నామని చెప్పటం హాస్యాస్పదం.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అనుసరిస్తున్న కార్పొరేట్ల అనుకూల ఆర్థిక విధానాల ఫలితంగా గత 10 సంవత్సరాల కాలంలో భారతదేశ బిలీయనీర్ల వార్షిక ఆదాయం ఏకంగా 123 శాతం వృద్ధి కనిపించింది. బిలియనీర్ల సంఖ్య రోజురోజుకు పెరుగుతుంది. మోదీ ప్రభుత్వం సామాజిక న్యాయాన్ని పాటించడం లేదు. ఫలితంగా ఆర్థిక అసమానతలు పెరిగిపోతున్నాయి. భారతీయ బిలియనీర్ల మొత్తం సంపద ఈ సంవత్సరం లో 42.1 శాతం పెరిగి, 905.6 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ప్రపంచ వ్యాప్తంగా బిలయనీర్ల సంఖ్య 2015లో 1,757 నుంచి ఈ ఏడాది 2,682 కు పెరిగింది. వీరందరి సంచిత సంపద 6.3 ట్రిలియన్ డాలర్ల నుంచి 14 ట్రిలియన్ డాలర్లకుపెరిగింది. వార్షికంగా 121 శాతం పెరుగుదల ఉంది, భారత్‌లో మాత్రం బాగా పెరిగింది. ఇండియా ఆర్థిక అభివృద్ధికి ఫ్యామిలీ బిజినెస్‌లు ఎంతో దోహదం చేశాయి. వ్యాపార కుటుంబాలకు చెందిన లిస్టెడ్ కంపెనీల సంఖ్య ఇండియాలో 108కి చేరింది.

**కోటీశ్వరుల ఆదాయంపై పన్నులు విధించాలి :**

భారతదేశంలో సంపన్నుల ఆదాయంపై కనీసం రెండు శాతం పన్ను విధిస్తే సంవత్సరానికి రెండు లక్షల కోట్ల ఆదాయం అదనంగా వస్తుందని, దానిని పేదల అభ్యున్నతికి వినియోగించవచ్చని 'ఫ్రెంచ్ ఆర్థికవేత్త' థామస్ పిక్కెట్టి ఢిల్లీకి చెందిన 'థింక్ ట్యాంక్ రీసెర్చ్ అండ్ ఇన్ఫర్మేషన్ సిస్టం ఫర్ డెవలపింగ్ కంట్రీస్' ఢిల్లీ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న థామస్ పికెట్టి సూచించారు. భారత్‌లోని ప్రజల మధ్య అత్యధిక స్థాయిలో ఆదాయ అసమానతలు ఉన్నాయని ఫ్రెంచ్ ఆర్థికవేత్త, 'క్యాపిటల్ ఇన్ 21వ సెంచరీ'లో భారత ఆర్థిక వ్యవస్థ గురించి ప్రసంగించారు. 1.18 మిలియన్ డాలర్లు (రూ.10కోట్లు) కంటే ఎక్కువ ఆస్తులు కలిగిన వ్యక్తులపై రెండు శాతం సంపద పన్ను విధించడం ద్వారా భారత దేశం తన స్థూల దేశీయ ఉత్పత్తిలో 2.73శాతం విలువైన వార్షిక ఆదాయాన్ని పెంచుకోవచ్చని తెలిపా రు. ఆ విలువైన ఆస్తిపై 33% వారసత్వపు పన్ను విధించవచ్చని పేర్కొన్నారు.

భారతదేశంలో ఒక శాతం అగ్రశేణి సంపన్న భారతీయులు కలిగి ఉన్న జాతీయాదాయ నిష్పత్తి ప్రస్తుతం యునైటెడ్ స్టేట్స్, బ్రెజిల్‌లోని వారి ప్రత్యర్థులను మించిపోయిందని ప్రపంచ అసమానత ల్యాబ్ ప్రచురించిన 3024 నివేదికను ఉటంకిస్తూ పికెట్టి చెప్పారు. 2022–23 వార్షిక సంవత్సరంలో భారతదేశ జనాభాలో అత్యంత ధనవంతులైన 1 శాతం మంది దేశానికి చెందిన మొత్తం సంపదలో 40.1 శాతాన్ని కలిగి ఉన్నారని తెలియజేశారు.

ఇటీవల విడుదలైన ఫోర్బ్స్ జాబితా ప్రకారం భారత్‌లో 100 మంది అత్యంత ధనవంతుల మొత్తం సంపద ట్రిలియన్ డాలర్లు దాటేసిందని వెల్లడించింది. దేశంలో అపర కుబేరుల సంపద 1.1 ట్రిలియన్ డాలర్లు ఉందని పేర్కొంది. రిలయన్స్ అధినేత ముఖేష్ అంబానీ 119.5 బిలియ న్ డాలర్లతో టాప్ వన్ స్థానంలో నిలిచినట్టు తెలిపింది. ఆదానీ గ్రూప్ చైర్మన్ గౌతమ్ ఆదానీ 116 బిలియన్ డాలర్ల సంపదతో రెండవ స్థానంలో నిలిచిన విషయం విదితమే.

భారతదేశంలో కార్మికుల నిజ వేతనాలు వేగంగా తగ్గిపోతున్నాయి. గ్రామీణప్రాంతంలో కొంతమేర పేదరికం తగ్గుతోంది. కానీ, బిలియనీర్లు రోజురోజుకు పెరుగుతున్నారు. మోదీ ప్రభుత్వ సామాజిక న్యాయాన్ని పాటించడం లేదు. ఫలితంగా ఆర్థిక అసమానతలు పెరిగిపోతున్నాయి.

తెలుసుకొని పరిమితికిమించి చేసే ఖర్చుపై పన్ను విధించాలని ప్రజల నుంచి డిమాండు వస్తున్నది.

దేశంలో 167 మంది బిలీయనీర్లు ఉన్నారని అంచనా. వీరి సంఖ్య అమితంగా పెరుగుతుంది. రెండు శాతం పన్ను అదనంగా విధిస్తే కనీసం రూ.1.5లక్షల కోట్లు సమీకరించవచ్చు. ఈ మొత్తాన్ని అభివృద్ధి కార్యక్రమాలకు, ఉద్యోగాల కల్పనకు, కార్మికులకు ఎక్కువగా వినియోగించే ప్రాజెక్టుల కోసం ఖర్చు చేయాలి. వారసత్వ సంపద మీద భారత్ లో పన్నులు లేవు. అమెరికాతో పోల్చుకుంటే పెట్టుబడులపై వచ్చే ఆదాయంమీద పన్నులు చాలా తక్కువగా ఉన్నాయి. ప్రస్తుత పన్నుల విధానం సంపన్నులకు అనుకూలంగా ఉన్నది. కరోనా మహమ్మారి దేశాన్ని వణికించిన సందర్భంగా మోదీ ప్రభుత్వం కార్పొరేట్లపై పన్ను రేటును తగ్గించింది. ఫలితంగా ప్రభుత్వ ధనాగారం రూ.1.84 ట్రిలియన్లు కోల్పోయింది. ఒక ట్రిలియన్ నిధులతో 20 మిలియన్ల ఉద్యోగాలను సృష్టించవచ్చునని ఆర్థిక వేత్తలు చెప్పుతున్నారు. దేశంలోనూ ప్రపంచవ్యాప్తంగా పన్నులు ఎగవేసిన కంపెనీలపై అధ్యయనం చేయాలి. 2003లో జరిగిన టాక్స్ జస్టిస్ నెట్వర్క్ అద్వకసి గ్రూప్ అధ్యయనం ప్రకారం,



దేశంలోని కార్పొరేటర్లు విపరీతమైన లాభాలు మూటగట్టుకుంటున్నారు. వారికే మోదీ ప్రభుత్వం అనేక రాయితీలు ఇస్తు గ్రామీణ అభివృద్ధికి నిధులు పెంచలేదు. పేదలకు ఉపాధి కల్పిస్తున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి నిధులు గత ఏడాది కన్నా తగ్గించింది. అత్యంత సంపన్నులపై పన్ను విధించి దేశ అభివృద్ధిలో ప్రధాన భూమిక పోషిస్తున్న వ్యవసాయ, గ్రామీణాభివృద్ధికి, విద్య, వైద్య అభివృద్ధికి, పేదరిక నిర్మూలనకు పాటుపడాలని కోరుతున్నారు.

ప్రస్తుతం భారత ఆర్థిక వ్యవస్థ రెండు ప్రధానమైన సవాళ్లను ఎదుర్కొంటోంది. భారీ స్థాయిలో ఉద్యోగాలను సృష్టించాలి. తక్కువ ఆదాయాలు కలిగిన వర్గాల ప్రజలకు ఆదాయాన్ని పెంచాలి. ఈ రెండు సమస్యలను తీర్చడానికి గత దశాబ్దిలో అనుసరించిన విధానాలను విడనాడా లి. ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచాలంటే కేంద్రప్రభుత్వం అత్యంత సంపన్నులపై కొంత భారాన్నిమోపక తప్పదు.

అత్యంత సంపన్నులపై పన్ను విధించాలన్న ప్రతిపాదనను ప్రపంచ స్థాయిలో చర్చిస్తున్నారు. ఈ ఏడాది నవంబర్ 18,19 తేదీలలో బ్రెజిల్ లో జి20 దేశాల శిఖరాగ్రసమావేశం ఈ సమస్యను చర్చించింది. ఈ ప్రతిపాదనను బ్రెజిల్, దక్షిణాఫ్రికా ఆమోదించింది. ఈ సమావేశాల్లో పాల్గొన్న ప్రధాని మోదీ ఈ ప్రతిపాదనపై మౌనం వహించారు. మన దేశంలో బిలియనీర్లపై పన్ను విధించడానికి సంబంధించిన అంశాలపై కాంగ్రెస్ ప్రశ్నిస్తుంది. ఇటీవల ముఖేష్ అంబానీ తన కుమారుడి పెండ్లికి అత్యంత భారీగా ఖర్చుచేశారు. సంపన్నులు వివాహాలకు ఏవిధంగా ఖర్చు చేస్తున్నది అంబానీ ఇంట జరిగిన పెండ్లి తెలియజేస్తుంది. భారత్ లో వివాహాలకు అత్యంత సంపన్నులు ట్రిలియన్ డాలర్లు ఖర్చు చేస్తున్నా రు. ఇలా ఖర్చు చేస్తున్న వారిలో పారిశ్రామికవేత్తలు, క్రీడాకారులు చలనచిత్ర రంగానికి చెందిన కళాకారులు, అత్యంత సంపన్నులైన రాజకీయవేత్తలు ఉన్నారు. వీరు వివాహాలకు ఎంత ఖర్చు చేస్తున్నారో ఖచ్చితంగా

ప్రపంచం 4.8 ట్రిలియన్ డాలర్లు కోల్పోతుందని అంచనాకు వచ్చింది. వీరిలో అనేకమంది భారతదేశానికి చెందినవారు. ఈ టాక్స్ అబ్జర్వేటరీ ఈ సంవత్సరం అందించిన నివేదిక ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా బిలియనీర్లు 0.05శాతం మధ్య తమ సంపదపై పన్ను చెల్లిస్తున్నారు. ఇదే సమయంలో బడా కంపెనీల అత్యంత సంపన్నుల లాభా లు పెరిగాయి.

ఆక్స్ ఫామ్ ఇటీవల వివిధ సంస్థల నుంచి వెలువడిన నివేదికల ప్రకారం, అత్యంత సంపన్నులపై పన్ను అదనంగా విధించడం ఎప్పుడో జరిగి ఉండవలసి ఉందని అభిప్రాయపడ్డారు. ఈ సంవత్సరం నూతన నివేదికను విడుదల చేసింది. 2020 నుంచి ప్రపంచంలో అత్యధిక సంపన్నులైన ఐదుగురి సంపదలు రెట్టింపు పెరిగాయి. మోదీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి అనుసరిస్తున్న ఆశ్రిత పెట్టుబడిదారీ విధానాల ఫలితంగా దేశంలోని కార్పొరేటర్లు విపరీతమైన లాభాలు మూటగట్టుకుంటున్నారు. వారికే మోదీ ప్రభుత్వం అనేక రాయితీలుఇస్తు.. గ్రామీణ అభివృద్ధికి నిధులు పెంచలేదు. పేదలకు ఉపాధి కల్పిస్తున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి నిధులు గత ఏడాది కన్నా తగ్గించింది. అత్యంత సంపన్నులపై పన్ను విధించి దేశ అభివృద్ధిలో ప్రధాన భూమిక పోషిస్తున్న వ్యవసాయ, గ్రామీణాభివృద్ధికి, విద్య, వైద్య అభివృద్ధికి, పేదరిక నిర్మూలనకు పాటుపడాలని కోరుతున్నారు.

# చరిత్రను భావితరాలకు తెలిపేవి పుస్తకాలే

మానవాళికి ఆలోచించడం నేర్పింది అక్షరమైతే.. .ప్రపంచ గతిని మార్చేలా చేసింది పుస్తకం. అనుభవం, జ్ఞానం ఒకతరం నుంచి మరొక తరానికి అందించే ఏకైక సాధనమే పుస్తకం. పట్టుకుంటే పూర్తయ్యేదాకా వదిలిపెట్టనివ్వవు...పిడుగు పడ్డా తెలియనంతగా మరోలోకంలోకి తీసుకుపోతాయి. ఎంత గొప్ప వక్తనైనా మౌనంగా మార్చేస్తా యి. ఈ ఉపోద్ఘాతమంతా దేనిగురించో ఈపాటికే మీకు అర్థమయింటుంది అదేనండి పుస్తకం. మన వ్యక్తిత్వాన్ని మెరుగుపరుచుకోవడానికి, విజ్ఞానా న్ని అందించడానికి మన ఆలోచనా శక్తిని మెరుగుపరచుకోవడానికి పుస్తకాలు ఎంతగానో దోహదపడతాయి. పుస్తకం ఆనందాన్నిస్తుంది, అలవాట్ల ను మారుస్తుంది, మంచి స్నేహితుడిలా మార్గనిర్దేశనం చేస్తుంది. అక్షర రూపం దాల్చిన ఒక సిరా చుక్క లక్ష మెదళ్ళకు కదలిస్తుంది అన్నారు కాళోజీ. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ పుస్తకాలు చదివి అపారమైన విజ్ఞానాన్ని సొంతం చేసుకున్నారు. గ్రంథ పఠనానికే ప్రాముఖ్యతనిచ్చి భోజనం చేయడం మర్చిపోయిన సందర్భాలెన్నో ఆయన జీవితంలో ఉన్నాయి. చిరిగిన చొక్కా తొడుక్కో కానీ ఒక మంచి పుస్తకం కొనుక్కో అని కందుకూరి వీరేశలింగం ఏనాడో సెలవిచ్చారు. అయితే చెడ్డ పుస్తకాలను చదవడం విషం సేవించడంతో సమానమని టాల్‌స్టాయ్ ప్రవచించారు.



పుస్తకాలు చదవడం వలన జ్ఞానాన్ని సంపాదించడమే కాకుండా, మానసిక ఒత్తిడి తగ్గుతుంది. మహానుభావుల విజయగాథలు, ఆత్మకథలు, విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి దోహదపడుతా యి. పుస్తక పఠనంతో విజ్ఞానాన్ని సంపాదించి ఎందరో ఉన్నత శిఖరాలకు చేరుకున్నారు. అందమైన అక్షరాలు, పదాల పలకరింపుతో పాఠకున్ని తనలో లీనం చేసుకుంటుంది పుస్తకం. ఇక విజ్ఞానాన్ని అందించే భాండాగారం పుస్తకం. ఉదయా న్నే ఛాయ్ తాగినప్పుడు మొదటి చప్పరింపు ఎంత హాయినిఇస్తుందో పుస్తకం అంతే ఆహ్లాదాన్ని ఇస్తుంది అంటారు కొందరు. అందువలన అందరూ కనీసం రోజుకు ఒక్క పుస్తకమైనా చదవాలని చెబుతుంటారు పెద్దలు.

జీవితం బాగుంటే నల్లేరుమీద నడక, లేకుంటే నిరంతర నరకయాతన. ఆ నడవడిని శాసించేది చదువైతే, పాటించేది మన చేతుల్లోని మంచి పుస్తకం. చదువూ సంస్కారం, విద్యాబుద్ధులు వంటి పదబంధాల అర్థతాత్పర్యాలు పుస్తకాల్లోనే లభిస్తాయి. అమ్మ లాలన, నాన్న పాలన, గురువుగా హితబోధన, ఆప్తమిత్రునిగా అనుశీలన అన్నారందుకే. 'వ్యక్తి చక్కబడిన వర్ధిల్లు జగమెల్ల' అని సుగుణజాల కృతికర్త అభిభాషణ. తనను తాను తెలుసుకోవాలన్నా, సహచరుల్లా తెలియజేయాల న్నా పుస్తకాలే ఏకైక మార్గాలు. కనిపెట్టి చూస్తే.. మెదడును పాడు చేసే, శరీరాన్ని క్షీణపరిచే, ఏ దిక్కూ మొక్కూ లేకుండా చేయగలిగే చెడ్డ పుస్తకా లూ బోలెడన్ని గుట్టలుగా పడి ఉన్నాయిప్పుడు. వాటన్నింటినీ పక్కకునెట్టి, మనకూ తోటి వారికీ మేలు కలిగించే పుస్తక నేస్తాన్ని ఎంచుకోవడమే విజ్ఞత. ఫోన్లు, కంప్యూటర్లు, ల్యాప్‌ట్యాప్‌లు, ఇంకా ఎన్నెన్నో ఇప్పటికీ మన మదిగదిని ఆక్రమించాయి. వాటిల్లో కుప్పలు తెప్పలుగా వచ్చిపడేవాటి ని ఇలా చూసి అలా పక్కకి వెళ్లిపోవడం కాదు, చదువంటే. చూడటం, చదవడం ఏనాడూ ఒక్కటి కాలేవు. అక్షరాల వెంట చూపులు పరుగులు తీయడమే పుస్తకపఠనం అనిపించుకోదు. కళ్లతో చూసే వి మనసు లోపలికి చేరినప్పుడే చదివినట్లు లెక్క. మిగతావన్నీ కట్టలుకట్టిన మాటల మూట లే. వాటిని విప్పి చూడకుండా మనం ఏదీ తెలుసుకోలేం. ఆ కారణంగానే – పుస్తకాన్ని చూడటం కన్నా, ఆసాంతం చదవడమే అన్ని విధాలా మిన్న.

ప్రస్తుతం పుస్తకాలు చదవడానికి ఎవరూ ఆసక్తి చూపడం లేదు. గతానికి ప్రస్తుతానికి చాలా తేడా ఉంది. గతంలో చాలా పుస్తకాలు గ్రంథాలయాల్లో ఉండేవి. కానీ చదువుకోవాలని ఆశ ఉన్నవారికి మాత్రం డబ్బులు ఉండేవి కాదు. ఉదా : అంబేద్కర్‌కు పుస్తకాలంటే చాలా ఇష్టం కానీ కొనుక్కోవడానికి అతని దగ్గర డబ్బులు ఉండేవి కాదు. అందువలన ఆయన ఒక రోజు లైబ్రెరీలో ఉండి ఒక పుస్తకం చదువుకొని దాన్ని తిరిగి ఇచ్చి మరొక పుస్తకం తెచ్చుకునే వారు. ఈ తరం అంటే మన తరం చెప్పడానికి ఏం ఉంది సగం జీవితం పుస్తకం అయితే ఇంకో సగం జీవితం ఇంటర్నెట్‌లో గడపడానికే సమయం కుదరడం లేదు. ఇప్పటి పిల్లలకు పుస్తకాలంటే విసుగు. ఎప్పుడూ సోషల్ మీడియాలో ఉంటూ కాలం గడుపుతున్నారు. రానురాను కాలంలో పుస్తకాలను మ్యూజియంలో పెట్టుకొని చూడటం తప్పితే చదవడానికి ఆసక్తి చూపించే వారు ఉండరేమో అన్న అనుమానం కలుగుతున్నది. అందువలన పుస్తకాన్ని చదవడం మర్చిపోకుండా ఉండటానికి పుస్తక పఠనాన్ని తల్లిదండ్రులు, పెద్దలు బాధ్యతగా స్వీకరించి పిల్లలతో చిన్నప్పటి నుండే చదివించాలి. పుస్తక పఠనం వల్ల పిల్లల్లో సృజనాత్మకత పెరుగుతుంది. ఇండ్లలో వివిధ రకాల పుస్తకాలతో కూడిన లైబ్రెరీని ఏర్పాటు చేయాలి. ప్రతి ఏటా హైదరాబాదుతో పాటు ఇతర నగరాల్లో బుక్ ఫెయిర్‌లు నిర్వహిస్తున్నారు. ఇటువంటి బుక్ ఫెయిర్ ల కు పిల్లలను తీసుకువెళ్లాలి. ప్రస్తుత చరిత్రను భావితరాలకు అందించేవి పుస్తకాలే అన్న విషయాన్ని పిల్లలకు తెలియజెప్పాల్సిన బాధ్యత తల్లిదండ్రుల మీదే ఉందని గ్రహించాలి.

ఎవి సుధాకర్, ఎస్‌టియుటిఎస్
9000674747

# రాష్ట్రం అప్పుల ఊబిలోంచి బయటపడేది ఎలా?

రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సర్కార్ ఒక సంవత్సరం పూర్తి చేసుకుంది. వారి ముందున్నది లక్షల కోట్ల అప్పులు.. నెలనెలా వేల కోట్ల వడ్డీ భారం ఒకవైపు.. సంక్షేమ కార్యక్రమాల అమలుకు కోట్లాది రూపాయల అవసరం మరోవైపు.. ఇలా వెంటాడుతు న్న ఆర్థిక సమస్యల నుంచి గట్టెక్కేందుకు రేవంత్ సర్కారు కసరత్తు మొదలుపెట్టింది. అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకోవడం.. అదే సమయం లో కొత్త మార్గాలను అన్వేషించి సమస్యను అధిగమించే ప్రయత్నం చేయడం.. అన్ని రంగా ల్లో రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలబెట్టి జాతీయ, అంతర్జాతీయ పెట్టుబడులు ఆహ్వానించడంలాంటి అంశాలపై దృష్టి కేంద్రీకరించింది.

లెక్కకు మించిన సంక్షేమ పథకాల వల్ల ఆర్థిక వ్యవస్థపై పడుతున్న భారాన్ని తగ్గించుకొని ప్రయత్నాలు చేస్తుంది. అంచనాలు దాటిపోతున్న ఆర్థిక వ్యయాన్ని సాధ్యమైనంత మేరకు కట్టడి చేయడంతో పాటు శాఖల వారీగా ఆదాయ మార్గాలపై కసరత్తు చేయాలని తాజాగా జరిగిన కేబినెట్ భేటీలోనూ సిఎం రేవంత్ రెడ్డి తన అభిప్రాయాలను మంత్రివర్గ సహచరులతో పంచుకున్నారు. అప్పులకుప్ప పేరుకు పోయిన తరుణంలో భవిష్యత్తు ప్రశ్నార్థకం కాకముందే చర్యలకు పూనుకోవాల న్న కోణంలో అందరూ దృష్టి కేంద్రీకరించాలని విలువైన సూచనలు, సలహాలు ఇవ్వాలని విజ్ఞప్తి కూడా చేశారు.

**ఇది అప్పుల భారం:** గత బిఆర్‌ఎస్ సర్కార్ చేసిన అప్పులు అక్షరాల రూ. 6,71,757 కోట్లు అని, కాంగ్రెస్ అధికారంలోకి రాగా నే అసెంబ్లీలో పెట్టిన వైట్‌పేపర్‌లో రాష్ట్ర ఆర్థికమంత్రి స్పష్టంగా పేర్కొన్నారు. వీటికి తోడు రూ.40,154కోట్ల పెండింగ్ బిల్లులు కూడా కలుపుకొంటే మొత్తం రూ. 7.11లక్షల కోట్ల అప్పులు. గత బిఆర్ ఎస్ వారు కాంగ్రెస్ ప్రభుత్వం నెత్తిన పెట్టిపోయారని పేర్కొన్నారు. దీనికితోడు ప్రభుత్వ భూములను, చివరికి ఓఆర్‌ఆర్ సైతం అమ్మివేశారు. దీనిపై గత అసెంబ్లీ సమావేశంలోనే చర్చ జరిగింది.

నిన్న ఇవాళ జరిగిన అసెంబ్లీ సమావేశంలో బిఆర్‌ఎస్ చేసిన అప్పులు చేసిన రూ.4.17లక్షల కోట్లే అని మాజీ ఆర్థిక మంత్రి హరీష్ రావు కౌంటర్ చేస్తూ వాదించటం జరిగింది. మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల గొప్పగా బిఆర్‌ఎస్ మార్చిందని కాంగ్రెస్ ఆరోపిస్తున్నది. గత ప్రభుత్వం చేసిన అప్పులను తీర్చేందు కు కాంగ్రెస్ సర్కారు రోజుకు సగటున రూ.25కోట్లను ఖర్చు చేస్తుందని ఖజానా ఖాళీ కావడంతో ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు అమలు సమీకరించాల్సి వస్తుందని అధికార పార్టీ నేతలు, మంత్రులు చెబుతున్నారు. తెలంగాణ 2014 జూన్ 2న ఏర్పడినప్పుడు ఉమ్మడి రాష్ట్రం నుండి వచ్చిన అప్పు లు 72,658కోట్లు. ఈ పదేండ్లలో అప్పులు 10రెట్లు పెరిగి రూ.6.71లక్షల కోట్లకు చేరాయి.

ఎఫ్‌ఆర్‌బిఎం పరిమితులపై కూడా అంతర్గత ఆందోళన మొదలైంది. ఆర్థికరంగ నిపుణులతో సంప్రదించి ఆదాయ మార్గాలను అన్వేషించాలని రేవంత్ ప్రభుత్వం యోచిస్తుంది. ముఖ్యమంత్రి సూచన మేరకు దిశగా కార్యాచరణ అమలుకు కీలక శాఖలు ఉన్నతాధికారులు సమావేశమై ప్లాన్స్ రూపొందించుతున్నారు. తాజాగా ప్రపంచ బ్యాంకు ప్రతినిధి బృందం కలిసిన సందర్భంలో సిఎం రేవంత్ రెడ్డి ఈ అంశంపై వారితో చర్చలు జరిపారు. ఆర్థికవేత్తలతో, మేధావులతో నూ మేధోమథనం ద్వారా కార్యాచరణకు సిద్ధమవుతున్నారు.

**ప్రజలపై పెరుగుతున్న రుణభారం :** కెసిఆర్ సిఎం గా2015–16సంవత్సరంలో రాష్ట్ర రుణభారం జిఎస్‌డిపీలో 15.7 శాతంగా ఉంది. అప్పట్లో దేశంలోనే ఇది అత్యల్పం. అయితే ఇది 2023–24 నాటికి 27.8 శాతానికి పెరిగింది. అప్పుల పై వడ్డీల చెల్లింపు 2014–15 రూ.7,255 కోట్లుగా ఉన్నాయి. ఈ అప్పులు 2023–24 నాటికి రూ.53,878 కోట్లకు చేరినట్టుగా అధికార లెక్కలు చెబుతున్నాయి. గతంలో మొత్తం ఆదాయంలో చెల్లింపులు 14% పోగా, ఇప్పుడు 36 శాతానికి పెరిగాయి.

**పెరిగిన జీతభత్యాలు పెన్షన్లు:** ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు, పెన్షన్లకు ప్రస్తుతం రూ.55,752కోట్లు అవసరం. అంతకు ముందు ఇది రూ.51,651 కోట్లుగా ఉండేది. రేవంత్ ప్రభుత్వం పెన్షన్లను పెంచింది. గత బి.ఆర్.ఎస్ ప్రత్వం ఎఫ్‌ఆర్‌బిఎం కు మించి అప్పులు చేసినట్టుగా కాగ్ నివేదికను రేవంత్ రెడ్డి ప్రభుత్వం గత అసెంబ్లీ సమావేశంలో ప్రవేశపెట్టి రాష్ట్ర స్థూల ఉత్పత్తి రూ.11,48,115కోట్లతో అప్పుల వాటా 37.77 శాతంగా కాగ్ తెలిపింది. బడ్జెట్లో ఎక్కువ కేటాయింపులు చేస్తూ తక్కువ వ్యయం చేసిన విషయాన్ని కాగ్ గుర్తించింది. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, రైతు రుణమాఫీ వంటి పథకాలకు బడ్జెట్లో కేటాయింపుల కంటే తక్కువగా ఖర్చు చేసినట్టుగా తెలిపింది. ఉద్యోగుల రిటైర్మెంట్ వయస్సును పెంచడంతో జీతాల భారం పెరిగింది. ఏదిఏమైనా అప్పుల నుండి బయటపడుతూ సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి వైపుబాటలు వేయాలని రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలబెట్టాలని ఆశించుదాం.

# మహోన్నత గణిత శిఖరం రామానుజన్

ప్రతి సంవత్సరం డిసెంబరు 22ను మ్యాథమెటిక్స్ డే గా జరుపుకుంటున్నాం కదా! ఎందుకో తెలుసా! గణితశాస్త్రంలో ఆర్యభట్ట, భాస్కరాచార్యులు, తరువాత భారతదేశానికి పేరు తెచ్చిన గొప్ప మేధావి శ్రీనివాస రామానుజన్ ఆరోజు పుట్టడమే ఒక విశేషం.

రామానుజన్ పుట్టిన రోజైన డిసెంబర్ 22ను ఏటా 'జాతీయ గణిత దినోత్సవం'గా జరుపుకోవాలని భారత ప్రభుత్వం నిర్ణయించింది. భారతదేశానికి చెందిన గణిత శాస్త్రవేత్త శ్రీనివాసరామానుజన్. 20వ శతాబ్దంలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన గొప్ప గణిత మేధావులలో ఒకరు శ్రీనివాసరామానుజన్ తమిళనాడు లోని ఈ రోడ్‌లో కోమలతామ్మాళ్, శ్రీనివాస అయ్యంగార్ దంపతులకు ఓ పేద బ్రాహ్మణ కుటుంబంలో డిసెంబర్ 22వతేదీన 1887వ సంవత్సరంలోజన్మించారు. శ్రీనివాసరామానుజన్ విద్యార్థిదశ నుంచే గణితశాస్త్రం పట్ల అమితాసక్తి కలిగి ఎన్నో గణితసిద్ధాంతాలను ఆవిష్కరించారు. చిన్నతనంనుంచేరామానుజన్ గణితంపట్ల అద్భుతమైన తెలివితేటల్ని ప్రదర్శించేవాడు. 13ఏళ్ల చిరుప్రాయంలోనే గణితశాస్త్రంలోని 'ట్రిగనోమెట్రీ (త్రికోణమితి)'అనే క్లిష్టమైన అంశంపై పట్టు సాధించాడు. లెక్కల పుస్తకాల్లోని అనేక సిద్ధాంతాల్ని రూపొందించారు. రామానుజన్ కఠినమైన లెక్కల్నిసునాయాసంగా చేసేవాడు, చదువులో పెద్దపెద్ద డిగ్రీలు లేకపోయినప్పటికీ గణితశాస్త్రంలో అసమాన ప్రతిభ కనబర్చిన మహనీయుడు శ్రీనివాస రామానుజన్. 15 ఏళ్ల వయసులో ఆయన చేసిన లెక్కల పుస్తకాలని ఈనాటికీ గణిత శాస్త్రవేత్తలు అధ్యయనం చేస్తూనే ఉన్నారు.

రామానుజన్ చెన్నైకి దగ్గరలో ఉన్న కాంచీపురంలో చిన్న పాఠశాలలో ప్రాథమిక విద్యాభ్యాసాన్ని ప్రారంభించాడు. అతడి ప్రాథమిక విద్య సరిగా ఒకే చోట సాగలేదు, మద్రాసు, కుంభకోణం కాంచీపురం అలామారసాగింది.

పదేళ్ళకే ఆంగ్లం, తమిళం, భూగోళ శాస్త్రం, గణితంలోనూ ప్రాథమిక విద్య పూర్తి చేశాడు. పదేళ్ల వయస్సు నుంచే గణితంలో ప్రజ్ఞను ప్రదర్శించిన ఆయన.. గణితంలో కష్టసాధ్యమైన 'త్రికోణమితి' విభాగంపై పన్నెండేళ్ల వయస్సులోనే పూర్తిగా పట్టుసాధించారు. ఆయన ప్రతిభను గుర్తించిన ప్రభుత్వం కుంభకోణంలోని కళాశాలలో చదువుకోవడానికి స్కాలర్‌షిప్ ఇచ్చింది. కానీ కేవలం గణితంతప్ప మిగతా గణితేతర సబ్జెక్టుల్లో ప్రతిభచూపకపోవడంతో ఆ తరువాత స్కాలర్‌షిప్‌ను నిలిపివేశారు. ఆయన 22వ యేట రామానుజన్‌కు జానకీ అమ్మాళ్ అనే తొమ్మిదేళ్ళ బాలికతో వివాహమైంది.. తరువాత ఉద్యోగ ప్రయత్నాలు ఆరంభించాడు. మద్రా స్ పోర్టు ట్రస్టు కార్యాల యంలో గుమాస్తాగా చేరి, ఆ డబ్బుతో మరో కాలేజీలో చదువుతూ.. గణిత పరిశోధనలు చేశారు. హిల్ అనే గణితజ్ఞుడు రామానుజన్ పరిశోధనల్లో కొన్నిలోపాలున్నాయని వ్యాఖ్యానించాడు. హిల్, రామానుజన్‌ను విద్యార్థిగా స్వీకరించేందుకు అంగీకరించలేదుగానీ, రామానుజన్ పరిశోధనలపై మంచి సలహాలు మాత్రం ఇచ్చారు. ఆయన ఆవిష్కరించిన 120 గణిత సిద్ధాంతాలను కేంబ్రిడ్జ్ ప్రొఫెసర్ జి.హెచ్.హార్డీకి పంపారు. రామానుజన్ మేధస్సుకు ఆశ్చర్యపడిన హార్డీ ఆయనను బ్రిటన్‌కుఆహ్వానించారు. అంతేకాక, 2812–1918న రామానుజన్‌ను 'ఫెలో ఆఫ్ రాయల్ సొసైటీ'మెంబర్‌గా ఎన్నుకున్నారు. దీంతో రాయల్ సొసైటీలో ఫెలోషిప్ పొందిన తొలి భారతీయుడిగా గుర్తింపు పొందారు. కేవలం 30 ఏళ్ళ వయస్సులోనే గణితంలో అనేకచిక్కుసమస్యలను పరిష్కరించి, ఎన్నో కొత్తసిద్ధాంతాలను ఆవిష్కరించారు.



1914లో రామానుజన్ ఇంగ్లండుకు ప్రయాణమయ్యాడు.శాఖాహారపుఅలవాట్లుగలరామానుజన్ ఇంగ్లండులో స్వయంపాకం చేసుకునేవాడు. సరిగ్గా తినకపోవడం మూలాన, నిరంతర పరిశోధనల వల్ల కలిగిన శ్రమ వలన, ప్రతికూల వాతావరణ పరిస్థితుల ప్రభావం వల్ల చాలా తీవ్రమైన పరిశ్రమ చేసి 32 పరిశోధనా పత్రాలు సమర్పించాడు. శరీరం క్రమంగా వ్యాధి గ్రస్థమైంది. తీవ్రమైనఅనారోగ్యంతో ఉన్నపుడు కూడా హార్డీతో 1729 సంఖ్య యొక్క ప్రత్యేకతను తెలియజెప్పి ఆయన్ను ఆశ్చర్యచకితుణ్ణి చేశాడు. ఈ సంఘటన గణితంపై ఆయనుకున్న అవ్యాజమైన అనురాగాన్ని, అంకిత భావానికి నిదర్శనం. ఆ కొద్దికాలంలోనే రామానుజన్ దాదాపు 3200 ఈక్వేషన్స్‌ను, ఐడెంటీటీస్‌ను సాధించారు. 'రామానుజం ప్రైమ్, రామానుజం టీటా ఫంక్షన్' లను రూపొందించారు.. కొద్దిరోజులకే రాయల్ సొసైటీ, ట్రినిటీ కళాశాల ఫెలోషిప్‌లను పొందారు. క్షయవ్యాధికి గురై ఆయన ఆరోగ్య పరిస్థితి విషమించడంతో 1919 మార్చిలో భారతదేశానికి తిరిగి వచ్చాడు. ఆయన పిన్నవయస్సులోనే 1920, ఏప్రిల్26న పరమపదించారు. భారత ప్రభుత్వం 1962 వ సంవత్సరంలో ఆయన 75వ జన్మదినం నాడు, సంఖ్యా శాస్త్రంలో ఆయన చేసిన విశేష కృషిని కొనియాడుతూ 'స్మారక తపాలా బిళ్ళ'ను విడుదల చేసింది.

దేశవ్యాప్తంగా ఉన్నఅన్నిపాఠశాలల్లో గణితపోటీలు నిర్వహించి, రామానుజన్ పేర బహుమతులు ఇచ్చి బాలలకంతా గణిత ప్రజ్ఞాశాలి ఐన ఆయన గురించి తెలియజెప్పడమూ మన బాధ్యతగా భావించాలి.

నరేష్, 8247887267

# హైదరాబాద్‌లో ఇడి దాడులు

## రియల్ ఎస్టేట్ కార్యాలయాలలో రూ.6.15 కోట్లు విలువైన ఆస్తులు సీజ్



**ప్రజాపక్షం/హైదరాబాద్:** వినియోగదారులను మోసగించిన హైదరాబాద్‌లోని సిఎస్‌కె రియాల్టర్స్ లిమిటెడ్, సింగ్ మాన్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలపై డైరెక్టరేట్ ఆఫ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ (ఇడి) అధికారులు శుక్రవారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో రూ.6.15 కోట్ల విలువైన ఆస్తులు, నగదును స్వాధీనం చేసుకున్నారు. గతంలో ఈ రియల్ ఎస్టేట్ సంస్థలతో లక్ష్మీ నారాయణకు చెందిన సాహితీ ఇన్‌ఫ్రాటెక్ వెంచర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలపై హైదరాబాద్ పోలీసులు గతంలో పలు కేసులు నమోదు చేశారు. ఈ సంస్థలు వినియోగదారులకు ప్లాట్లు విక్రయిస్తున్నామని వేల కోట్లలో మోసం చేశారు. ఈ మేరకు ఇడి అధికారులు ఈ సంస్థలపై కేసు నమోదు చేశారు. ఇందులో భాగంగా లక్ష్మీ నారాయణను గత నెల అరెస్టు చేశారు. ప్రస్తుతం ఇతను జైలులో రిమాండ్‌లో ఉన్నాడు. తదుపరి దర్యాప్తు నిమిత్తం పై రెండు రియల్ ఎస్టేట్ సంస్థలపై ఇడి దాడులు చేసింది. త్వరలోనే మరికొందరిని ఇడి అధికారులు అరెస్టులు చేసే అవకాశాలు ఉన్నాయి.

# కెటిఆర్‌పై పెట్టిన అక్రమ కేసును ఉపసంహరించుకోవాలి

## మధుసూదనాచారి

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** బిఆర్‌ఎస్ కార్యనిర్వహాక అధ్యక్షులు కె.తారక రామారావుపై పెట్టిన అక్రమ కేసును ఉపసంహరించుకునే వరకు తమ పోరాటం కొనసాగిస్తామని శాసనమండలిలో విపక్ష నాయకులు మధుసూదనాచారి తెలిపారు. శుక్రవారం శాసనమండలి మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ కెటిఆర్ మీద అక్రమ కేసుకు సంబంధించి సభలో చర్చించాలని డిమాండ్ చేశామన్నారు. అయితే అందుకు ప్రభుత్వం నిరాకరించడమే కాకుండా పదే పదే సభను వాయిదా వేయడం దారుణమన్నారు. హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దేందుకు కెటిఆర్ తన శక్తియుక్తులతో ప్రపంచ స్థాయి ఫార్ములాఈ రేస్ హైదరాబాద్ తెచ్చారని వెల్లడించారు. రాష్ట్రంలో విదేశీ పెట్టుబడులు పెట్టేలా ఈ రేస్ చేపట్టారన్నారు. ఇదేక్రమంలో మొదటి రేసు విజయవంతమైందని, రెండో రేసుని ప్రభుత్వం నిలిపివేసిందన్నారు. హైదరాబాదు అభివృద్దిని అడ్డుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తోందని, అందులో భాగంగానే కెటిఆర్‌పై అక్రమ కేసు పెట్టారని ఆరోపించారు. కెటిఆర్‌పై పెట్టిన కేసుపై సభలో చర్చించేంత వరకు తమ నిరసనను కొనసాగిస్తామని స్పష్టం చేశారు. అనంతరం బిఆర్‌ఎస్ సభ్యులు కె.కవిత, మధుసూధన్‌చారి, సత్యవతి రాథోడ్‌తోపాటు పలువురు సభ్యులు మండలి నుంచి అసెంబ్లీ మీడియా పాయింట్ వరకు ప్రదర్శనగా వచ్చారు.

# 30 వరకూ కెటిఆర్‌ను అరెస్ట్ చేయొద్దు

## దర్యాప్తునకు సహకరించాలి హైకోర్టు మధ్యంతర ఉత్తర్వుల



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ఫార్ములా ఈ–రేసు అక్రమాలపై ఎసిబి నమోదు చేసిన కేసులో బిఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే, మాజీ మంత్రి, కె.తారకరామారావును ఈనెల 30వ తేదీ వరకు అరెస్ట్ చేయరాదని హైకోర్టు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. కెటిఆర్ ఎసిబి దర్యాప్తునకు సహకరించాలని, ఆయన వద్ద ఉన్న డాక్యుమెంట్స్ ఎసిబి దర్యాప్తు అధికారులకు ఇవ్వాలని ఆదేశించింది. కొన్ని లోపాలు ఎఫ్ఐఆర్‌లో ఉన్న కారణంగా పిటిషనర్‌ను అరెస్టు చేయరాదని మధ్యంతర ఉత్త ర్వులు జారీ చేస్తున్నట్లు స్పష్టం చేసింది ఏసీబీ, ఫిర్యాదుదారు మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శి దాన కిశోర్‌లు కౌంటర్లు దాఖలు చేయాలని నోటీసులిచ్చింది. విచారణను ఈ నెల 27కి వాయిదా వేస్తూ జస్టిస్ ఎన్.వి.శ్రవణ్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఎసిబి పెట్టిన కేసును కొట్టేయాలంటూ కెటిఆర్ లంచ్‌మోషన్ పిటిషన్ వేశారు. దీని తరపున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సుందరం వాదిస్తూ, ఫార్ములా రేస్ వల్ల హైదరాబాద్ పేరుప్రఖ్యాతలు విశ్వ వ్యాప్తం అయ్యాయని చెప్పారు. దేశంలోనే తొలిసారి హైదరాబాద్‌లో ఫార్ములా ఈ రేసింగ్ జరిగిందన్నారు. రూ.700 కోట్ల మేరకు రాష్ట్రానికి లబ్ధి చేకూరిందన్నారు. రూ.110 కోట్ల మేరకు లాభం వచ్చిందన్నారు. ప్రభుత్వం విధాన నిర్ణయం తీసుకుని ఫార్ములా రేసింగ్ కోసం ఒప్పందం చేకుందని, ఆర్థికంగా బిల్లులు పొందిన ప్రామోటర్స్‌ను కేసులో చేర్చకుండా అవినీతి జరిగిందని ఎఫ్ఐఆర్‌నమోదు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. అవినీతి జరిగిందని చెబుతున్న వాళ్లు ఫార్ములా రేసింగ్ నిర్వహించిన సంస్థను ఎందుకు కేసులో చేర్చలేదని ప్రశ్నించారు. సీజన్ నైన్ వల్ల ఎన్నో ఆర్థిక, పర్యాటక, ఇతర ప్రయోజనాలు లభించాయని చెప్పారు. ఈ దశలో ఒప్పందం చేసుకున్న వాళ్లలో స్పాన్సర్స్ వెళ్లిపోవడంతో ప్రభుత్వమే ఆ బాధ్యతలు తీసుకుని డబ్బులు చెల్లించిందన్నారు. రెండు విడతల చెల్లింపులు చేశాక కొత్త ప్రభుత్వం చివరి విడత చెల్లించకపోవడంతో సీజన్ టెన్ రద్దయ్యిందన్నారు. దీని వల్ల ఆర్బిట్రేషన్ సమస్యను కూడా ప్రభుత్వం కొనితెచ్చుకుందన్నారు. విధానపరమైన నిర్ణయం తీసుకుంటే అవినీతి జరిగిందని ఎలా చెబుతారని ప్రశ్నించారు. ప్రభుత్వమే ఒప్పందం చేసుకున్నప్పుడు ప్రభుత్వమే చెల్లింపులు చేసినప్పుడు అవినీతి ఎలా అవుతుందని ప్రశ్నించారు. కేటీఆర్‌కు చెల్లింపులు చేయనప్పుడు ఆయనపై అవినీతి నిరోధక చట్టంలోని అవినీతి నిరోధక చట్టం–1988లోని సెక్షన్ 13(1)(ఎ), సెక్షన్ 13 (2) శిక్షార్హమైనవి పిటిషనర్‌కు వర్తిం చవన్నారు. ఐపిసిలోని120–బి,409 సెక్షన్ల కింద కేసు నమోదు వెనుక కుట్ర ఉందన్నారు. ఇలాంటి తీవ్ర నేరాభి యోగా లతో కేసు నమోదు చేస్తే 41 (ఎ) నోటీసు ఇచ్చి పిటిషనర్‌ను విచారణ చేయాల్సిన అవసరం లేకుండా కుట్రపూరితంగా చేశారన్నారు. రాజకీయ కుట్రతో పిటిషనర్‌ను జైల్లో పెట్టాలనే కుయుక్తి కూడా ఉందన్నారు. అభియోగాలకు ఆధారాలు లేవని, ఒప్పందం మేరకు జరిగినట్లుగా అన్నీ అధికారిక పత్రాల్లో ఉన్నాయని, ఈ నేపథ్యంలో కేసు నుంచి పిటిషనర్‌కు తక్షణమే రక్షణ కల్పించాలని కోరారు. రాజకీయ కుట్రతో కూడిన కేసని చెప్పారు. రాజకీయంగా తొక్కేయాలనే కుట్రతోనే తప్పుడు కేసు పెట్టారని చెప్పారు. ఈ వాదనను అడ్వొకేట్ జనరల్ ఎ.సుదర్శన్‌రెడ్డి తీవ్రంగా వ్యతిరేకించారు. ఫార్ముల ఈ రేస్‌కు సంబంధించి 2023లో ఒప్పందం చేసుకోడానికి ముందే నగదు చెల్లింపులు జరిగాయని తెలిపారు.తొలి ఒప్పందం 2022 అక్టోబరు 15న జరగ్గా 2023 అక్టోబరు 27న రద్దయిందని తెలిపారు. ఆ తర్వాత 2023 అక్టోబరు 30న ఒప్పందం కుదిరిందన్నారు. ఈ ఒప్పందానికి ముందే అంటే అదే ఏడాది అక్టోబరు 3, 11న చెల్లింపులు జరిగాయన్నారు. రెండు విడ తలుగా రూ.54.88 కోట్లు హెచ్ఎండీయే సాధారణ నిధుల నుంచి చెల్లించారని, దీనికి మంత్రిగా ఉన్న కేటీఆర్ ఆమోదం తెలిపారన్నారు. దీనివల్ల ప్రభుత్వానికి ఐటీ కింద రూ.14 కోట్లు అదనం భారం పడిందన్నారు. రూ.10 కోట్లకు మించి చెల్లి ంపులు జరపాలంటే ప్రభుత్వంనుంచి హెచ్ఎండీఏ అనుమతులు తీసుకోవాలన్న నిబంధనను కూడా ఉల్లంఘన జరిగిందన్నారు. దర్యాప్తును అడ్డుకోరాదని కోరారు. పిటిషనర్ లేవనెత్తిన అన్ని అంశాలు ఏసీబీ దర్యాప్తులో తేలుతుందన్నారు. ఇప్పుడున్న నిందితులతోపాటు అవసరమైతే కొత్త వాళ్లను చేర్చేందుకు కూడా వీలుంటుందని చెప్పారు. నిందితులు ఎవరు ఉండాలో, ఎవరిని తొలగించాలో దర్యాప్త తేల్చుతుందన్నారు. కేసు నమోదులో ఎలాంటి రాజకీయ, వ్యక్తిగత కక్ష సాధింపు చర్యల్లేవన్నారు. ప్రాథమిక విచారణ జరిగాకే ఎఫ్ఐఆర్ నమోదైందన్నారు అక్టోబరు 18న దీనిపై ప్రభుత్వానికి నివేదిక అందిందన్నారు. సమగ్ర పరిశీలనలో భాగంగానే ఎఫ్ఐఆర్ నమోదు కొంత అలస్యమైందన్నారు. ఎఫ్ఐఆర్ అయిన వెంటనే కేసు కొట్టేయాలని కోరడం సరికాదన్నారు. పిటిషనర్ ముందస్తు బెయిలు పిటిషన్ దాఖలు చేసుకోవచ్చన్నారు. పిటిషనర్‌పై సెక్షన్ 13(1)(ఎ) కింద కేసు పెట్టడానికి కారణాలేవని హైకోర్టు ప్రభుత్వాన్ని ప్రశ్నించింది చెల్లింపులకు సంబంధించిన నిబ ంధనలు ఒప్పందంలో ఎక్కడ ఉన్నాయని అడిగింది. ఫార్ములా ఈరేసింగ్ ఒప్పందంలో అక్రమాలు జరిగితే అందుకు ఆధా రాలు ఏవని కూడా ప్రశ్నించింది. ఇలాంటి సందేహాలు ఉన్నందున పిటిషనర్‌ను అరెస్టు చేయరాదని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేస్తున్నట్లు స్పష్టం చేసింది. ప్రతివాదులకు నోటీసులు ఇచ్చింది. విచారణను ఈ నెల 30కి వాయిదా వేసింది.

# ధరణిపై సిబిఐ విచారణ ఎందుకు చేయడం లేదు

## బిజెఎల్‌పి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** కెసిఆర్ పేదల భూములను లాక్కున్నారన్న కాంగ్రెస్ ప్రభుత్వం, కుంభకోణంలో ఎవరికి లాభం కలిగిందో చెప్పట్లేదని బిజెఎల్‌పి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. భూ భారతి బిల్లుపై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. భూ కుంభకోణంపై ప్రభుత్వం సిబిఐ విచారణకు ఎందుకు ఆదేశించడంలేదని ప్రశ్నించారు. ధరణి పోర్టల్ వల్ల బిఆర్‌ఎస్ ఓడిపోయిందన్నారు. ఎన్నో కుంభకోణాలు జరిగాయని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క చెప్పారని గుర్తు చేశారు. పార్ట్ బిలో 18 లక్షల 40 వేల ఎకరాలు భూమి ఉందని, ఆ భూముల సమస్యను ఎలా పరిష్కరిస్తాని ప్రశ్నించారు. ధరణి కుంభకోణంలో ఎంత పెద్ద వాళ్ళు ఉన్నా వదిలిపెట్టమని మంత్రి పొంగులేటి తెలిపారన్నారు. దేశంలోనే అతిపెద్ద కుంభకోణం అని అన్నప్పుడు, విచారణ ఎందుకు చేయడం లేదన్నారు. దీని వెనుక బ్లాక్ మెయిల్ దందా ఏమైనా ఉందా? అని ప్రశ్నించారు. సెటిల్ మెంట్‌ల కోసం ఆరోపణలు చేస్తున్నారా? దీనిపై సిట్ ఏమైనా వేస్తారా? అని అడిగారు. ల్యాండ్ కమిషన్, ల్యాండ్ ట్రిబ్యునల్ ఎప్పటి వరకు ఏర్పాటు చేస్తారో చెప్పాలని మహేశ్వర్ రెడ్డి కోరారు.

# మరింత వినోదం కోసం వండర్లా

## అడ్వెంచర్స్ ఆఫ్ చిక్ – వైల్డ్ రైడ్ ప్రారంభం




**ప్రజాపక్షం/హైదరాబాద్ :** చిన్నారులకు పెద్దలకు ఆహ్లాదాన్ని పంచుతున్న వండర్లా అంతర్జాతీయ సిజిఐ అగ్రగ్రామి రెడ్రేయాన్‌తో జతకట్టింది. రానున్న సెలవుల్లో ఆహ్లాదకరమైన వాతావరణంలో మరింత ఆనందాన్ని పంచేందుకు సమయాత్తమైంది. వండర్లా లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ సి.హెచ్.అరుణ్, రెడ్రేయాన్ చీఫ్ ఆఫరేటింగ్ ఆఫీసర్ సల్వోఫల్లిక మాట్లాడతూ ప్రపంచస్థాయి వినోదాన్ని భారత ప్రజలకు అందించేందుకు అడ్వెంచర్స్ ఆఫ్ చిక్కు – వైల్డ్ రైడ్‌ను ప్రారంభించామని చెప్పారు. ఈ సెలవుదినాల్లో దీనిని సద్వినియోగం చేసుకోవడం ద్వారా ఆనందాన్ని సొంతం చేసుకోవాలని సూచించారు. ఇందుకు సంబంధించి హైదరాబాద్‌లో ఏర్పాటు ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో ధీరన్ చౌదరి, ఎం.ఎ.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే నెల 8న బిసిల సమర శంఖారావం

## పోస్టర్ ఆవిష్కరణలో జాజుల శ్రీనివాస్ గౌడ్ వెల్లడి



**ప్రజాపక్షం/హైదరాబాద్:** ఉన్నత విద్యను అభ్యసిస్తున్న పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిల నిధులు వెంటనే విడుదల చేయాలని, బడా కాంట్రాక్టర్ల బిల్లులు ఆపి ముందుగా పేద విద్యార్థుల ఫీజుల బకాయిలు విడుదల చేయాలని లేదంటే వేలాది మంది విద్యార్థులతో కదిలి వచ్చి రాష్ట్ర సచివాలయాన్ని ముట్టడిస్తామని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. శుక్రవారం హైదరాబాదులోని ఇంద్రా పార్క్ వద్ద బిసి విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో జనవరి 8న జరిగే బిసిల సమర శంఖారావం వాల్ పోస్టర్ ను బిసి విద్యార్థి సంఘాల నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఇంటర్ డిగ్రీ కేజీ ఇంజనీరింగ్ ఇతర వృత్తివిద్య కోర్సులు చదువుతున్న 12 లక్షల మంది విద్యార్థులకు గత నాలుగు సంవత్సరాలుగా ఫీజుల రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లు విడుదల చేయకపోవడంతో ప్రతి సంవత్సరం జరిగే వార్షిక పరీక్షలు రాయలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే కోర్సు పూర్తి అయిన ఒరిజినల్ సర్టిఫికెట్లు పొందలేకపోతున్నారని అన్నారు. ఒకవైపు ప్రభుత్వం ఫీజుల బకాయిలు విడుదల చేయకుండా ఇంకొక వైపు ప్రవేట్ కళాశాల యజమాన్యాలు ఫీజు కట్టాలని విద్యార్థులు వేధిస్తున్నాడంతో బిసి,ఎస్‌సి, ఎస్ టి, మైనార్టీ ఎబిసి విద్యార్థుల పరిస్థితి పుడుసులో పడ్డ ఎలుకల సన్నంగా తయారైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఫీజుల బకాయిలు నాలుగువేల కోట్ల రూపాయలను విడుదల చేయాలని, బీసీ విద్యార్థుల మొత్తం పీజులను ప్రభుత్వంమే భరించాలని, విద్యా ,వైద్యాన్ని జాతీయం చేయాలని, ప్రవేట్ యూనివర్సిటీలలో సామాజిక రిజర్వేషన్లు అమలు చేయాలని జనవరి 8వ తేదీన హైదరాబాదులోని ఇందిర పార్క్ వద్ద బిసి విద్యార్థుల సమర శంఖారావం మహాసభను నిర్వహిస్తున్నామని ఈ మహాసభకు వేలాది మంది విద్యార్థులు తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు తాటికొండ విక్రమ్ గౌడ్ గారు ,బిసి యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కన కాల శ్యాంకుర్మ గారు, బిసి యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఈడిగ శ్రీనివాస్ గౌడ్, జాజుల లింగం గౌడ్ గారు, బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పాలకూర కిరణ్ , సూర్య తేజ, సాయి ముదిరాజ్, చింతకింది స్వామి, అర్జున్,సాయి గౌడ్, భరత్, నగేష్, మధు, సంధ్య, విజయలక్ష్మి లు తదితరులు పాల్గొన్నారు.

# 'కరీంనగర్'లో 6గ్రామాల విలీనం

## మంత్రి ప్రతిపాదనకు సర్కారు ఓకే




**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధిః** కరీంనగర్ సిటీ మరి ంత విస్తరించనుంది. కరీంనగర్ కార్పోరేషన్‌లో సిటీని ఆనుకున్న ఆరు గ్రామాలను విలీనం చేయాలన్న జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రతిపాదనకు ప్రభుత్వం ఓకే చెప్పింది. ఈ మేరకు కరీంనగర్ రూరల్ మండలం బొమ్మకల్, దుర్శేడ్, గోపాల్‌పూర్, కొత్తపల్లి మండలంలోని మల్కాపూర్, చింతకుంట, లక్ష్మీ పూర్ గ్రామాలను కరీంనగర్ మున్సిపల్ కార్పోరేషన్‌లో విలీనం చేస్తూ క్యాబినెట్ ఆమోదించింది. మూడు నెలల క్రితం మంత్రి పొన్నం ప్రభాకర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి ఆరు గ్రామాల విలీనం చేయాలని లేఖ రాశారు. ఈ ప్రాం తాల్లో నివసించే ప్రజలకు తాగునీరు, రోడ్లు వంటి సౌకర్యాలు కల్పించడం అత్యవసర విలీనానికి సంబంధించి ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపాలని లేఖలో ఆయన జిల్లా యంత్రాంగాన్ని అభ్యర్థించారు. ఈ మేరకు శుక్రవారం సర్కారు ఆమోదించింది. అధికారికంగా సర్క్యులర్ రానప్పటికీ గురువారం అసెంబ్లీలో మంత్రి శ్రీధర్ బాబు ప్రవేశపెట్టిన అంశాల్లో కరీంనగర్‌లో విలీనం చేసిన ఆరు గ్రామాల ప్రతిపాదన ఉంది. దీంతో శుక్రవారం కరీంనగర్ కార్పోరేషన్‌లో అట్టి ఆరు గ్రామాలను విలీనం చేస్తూ ఆమోదించినట్లు జిల్లా యంత్రాంగానికి మూఖీగా సమాచారం అందింది. ఈ క్రమంలో గ్రామాలను కరీంనగర్ కార్పోరేషన్‌లో విలీనం చేయడంతో డివిజన్ల పునర్విభజన జరగనుంది. కార్పోరేషన్ అ య్యాక రెండు దశాబ్దాల్లో అనూహ్యంగా విస్తరించింది. వేగంగా పెరిగి అర్బనైజేషన్‌తో చుట్టూ ఉన్న సుమారు 12 గ్రామాలు ఇందులో కలిసిపోయాయి. ఈ క్రమంలోనే కరీంనగర్ కార్పోరేషన్ స్మార్ట్ సిటీ ప్రాజెక్టు కింద ఎంపికయ్యాక 2019 జూన్‌లో పక్కనే ఉన్న పద్మనగర్, రేకుర్తి, సీతారంపూర్, ఆరెపల్లి, తీగలగుట్టపల్లి, వల్లంపహాడ్, అల్గునూర్, సదాశివపల్లి, గ్రామాలను బల్దియాలో విలీనం చేశారు. 2020 జనవరిలో విలీన గ్రామాలను కలిపి 50 వార్డులను 60 డివిజన్లుగా విభజించి ఎన్నికలు నిర్వహించారు. దూరంగా ఉన్న సదాశివపల్లి ,వల్లంపహాడ్, అల్గునూర్‌ను విలీనం చేసినప్పటికీ అప్పటికే సిటీలో పూర్తిగా బొమ్మకల్, చింతకుంట, మల్కాపూర్, లక్ష్మీ పూర్, దుర్శేడ్, గో పాల్ పూర్ గ్రామాలను బల్దియాలో కలపాలనే డిమాండ్ చాలా కాలంగానే ఉంది. తాజాగా విలీనం చేయడంతో కరీంనగర్‌లోని 60 డివిజన్లను పునర్విభజించి మున్సిపల్ ఎన్నికలు నిర్వహించనున్నారు. అయితే త్వరలోనే గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్న నేపథ్యంలో ఆయా గ్రామాల ఆశావహుల ఆశలు ఆవిరయ్యాయని చర్చించుకుంటున్నారు. ఇదే క్రమంలో కార్పోరేషన్‌లో గ్రామాలను విలీనం చేయగా బల్దియా పన్నులను మినహాయింపు ఇవ్వాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. విలీనం జరిగితే అభివృద్ధి జరుగుతుందని కొందరు.. నష్టమే ఎక్కువ జరుగుతుందని మరి కొందరు తమ అభిప్రాయాలు చెబుతున్నారు.

# ఐక్యా ముసుగులో గంజాయి స్మగ్లింగ్



## ఐటీ ఉద్యోగులకు విక్రయిస్తున్న డ్రైవర్లు -ఐక్యా సరఫరా వ్యానులో గంజాయి పట్టివేత

**ప్రజాపక్షం/హైదరాబాద్:** ఐక్యాఅంటే పర్నిచర్ అమ్మకాలకు బ్రాండ్ అంబాసిడర్. అలాంటి పే రు ప్రఖ్యాతలు ఉన్న సదరు కంపెనీ వ్యాన్‌లోనే పట్టపగలు గంజాయిని సరఫరా చేస్తూన్నారు.విశ్వసనీయ సమాచారం మేరకు ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఐక్యా వ్యాన్‌ను అడ్డగించి సో దాలు నిర్వహించగా 1.12 కెజిల గంజాయి పట్టుబడింది. ఐక్యా వ్యాన్ డ్రైవర్లు ఈ స్మగ్లింగ్‌కు పాల్పడుతున్నట్లు ఎక్సైజ్ అధికారులు తేల్చారు. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.నాగర్‌కర్నూల్ జిల్లాకు చెందిన చితారి మహేష్, డి. సిద్దులు ఐక్యా కంపెనీ డెలివరీ వ్యాన్ డ్రైవర్లు గా పనిచేస్తున్నారు. వీరు ఐ క్యా కంపెనీ ఫర్నిచర్స్ వస్తువులను డెలివరీ చేస్తూనే అదే స మయంలో అదే వ్యాన్‌లో గు ట్టు చప్పుడు కాకుండా గంజాయిని తరలిస్తున్నారు.ఈమే రకు సమాచారం అందుకున్న ఎస్‌టిఎఫ్ ఎస్ఐ జ్యోతి, హెడ్‌కానిస్టేబుల్ అలీమ్, కానిస్టేబుళ్ల లేఖసింగ్,కార్తిక్, రాంచందర్లు శుక్రవారం గచ్చిబౌలిలోని టెలికాంనగర్‌లో ఐక్యాన్ వ్యాన్‌ను అడ్డగించి సోదాలు నిర్వహించారు. అందులో 1.12 కెజిల గంజాయి ఉంది. ఈ గంజాయిని తరలిస్తున్న డ్రైవర్లు మహేష్, సిద్దులను అరె స్టు చేశారు. ఎవరికి అనుమానం రాకుండా గంజాయిని ఐక్యా వ్యా న్‌లో తరలించి మాదాపూర్, గచ్చిబౌలి, రాయదుర్గం ప్రాంతాలలోని ఐటి కంపెనీ ఉద్యోగులకు విక్రయిస్తున్నారని విచారణలో నిందితులు అంగీకరించారు. గంజాయిని పట్టుకున్న ఎస్ టి ఎఫ్ టీమ్‌ను ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ విబి కమలాసన్ రెడ్డి, అదనపు ఎస్‌పి భాస్కర్, డిఎస్‌పి తిరుపతి యాదవ్ అభినందించారు.

# మానేరు విద్యార్థులకు పతకాలు

**ప్రజాపక్షం/కరీంనగర్:** జిల్లా క్రీడాశాఖ, ఒలంపిక్ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 18న కరీంనగర్‌లో సిఎం కప్ 2024 జిల్లా స్థాయి వుషు చాంపియన్‌షిప్ పోటీల్లో కరీంనగర్‌లోని మానేరు విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు సత్తా చాటినట్లు పీఈటి సిలివేరి మహేందర్ తెలిపారు. సబ్ జూనియర్ కేటగిరీలో పాఠశాలకు చెందిన 5 గురు విద్యార్థులు బంగారు పతకాలను , 8 మంది విద్యార్థులు రజత, కాంస్య పతకాలను సాధించినట్లు పేర్కొన్నారు.పతకాలు సాధించిన విద్యార్థులను శుక్రవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో మానేరు విద్యాసంస్థల డైరెక్టర్ కదారి సునీత రెడ్డి అభినందించారు. సిఎం కప్ జిల్లా స్థాయి ఉషు పోటీల్లో బంగారు పతకాలు సాధించడం అభినందయనీయమన్నారు.విద్యార్థులను మానేరు విద్యాసంస్థల చైర్మన్ కదారి అనంతరెడ్డి, ప్రిన్సిపల్ సరితారెడ్డి, పిఈటిలు సిలివేరి మహేందర్, జహేద, శిరీష, తిరుపతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

# ఎస్‌బిఐ 'మెగా ప్రాపర్టీ' షో.. ప్రారంభించిన జనరల్ మేనేజర్ (సిజిఎం)రాజేష్‌కుమార్



**ప్రజాపక్షం/రంగారెడ్డిప్రతినిధి/శేర్లింగంపల్లి:** సొంతింటి కల సాకారం చేసుకోవాలనుకునేవారికి డిసెంబర్ 20,21తోపాటు 22 స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ సర్స్ బిగ్గెస్ట్ మెగా ప్రాపర్టీ ఎక్స్‌పోను ప్రారంభించింది. శుక్రవారం హైదరాబాద్ మాదాపూర్‌లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ హాల్ 4లో 3 రోజుల ఈవెంట్‌ను నిర్వహిస్తుంది. గత 4 సంవత్సరాలుగా ఎస్‌బిఐ ఈ మెగా ఈవెంట్‌ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వివిధ బిల్డర్ పాల్గొంటున్న కార్యక్రమాన్ని ఎస్.బిఐ జనరల్ మేనేజర్ (సిజిఎం)రాజేష్ కుమార్,చీఫ్ జనరల్ మేనేజర్ (ఆర్ ఇ హెచ్ బి యు) మంజు శర్మ,కార్పొరేట్ సెంటర్,ముంబై జనరల్,నిర్వాహకులు,హైదరాబాద్‌కు చెందిన ప్రకాష్ చంద్ర బారోర్, శ్రీ రవి కుమార్ వర్మ,బ్యాంక్ సర్కిల్, ఇతర సీనియర్ ప్రముఖులు.బిల్డర్ల అసోసియేషన్(క్రెడాయ్)అధ్యక్షులు వి.రాజశేఖర్ రెడ్డి హైదరాబాద్,ఉపాధ్యక్షుడు శేఖర్‌రెడ్డితో కలిసి ప్రా పర్టీ షోను ఘనంగా ప్రారంభించారు. కార్యక్రమంలో ముందుగా ఆర్ఇహెచ్ బియు డిజిఎం హైదరాబాద్ సర్కిల్ ఆర్.బాలానంద్ స్వాగత ఉపన్యాసం చేస్తూ బిల్డర్ల సోదరభావం, కస్టమర్ల విశ్వాసం, ఎస్‌బిఐ విశ్వాసం అపారమైనదన్నారు. బిల్డర్లు మెగా ప్రాపర్టీ షోలో భాగం కావాలనే ఆసక్తిని కనబరుస్తున్నారు. ప్రాపర్టీ షోలో 50 మంది ప్రముఖ బిల్డర్లు కార్యక్రమంలో పాల్గొంటున్నారు. హైదరాబాద్ సర్కిల్ సిజిఎం రాజేష్ కుమార్ మాట్లాడుతూ ఎస్‌బిఐకి 4వ అత్యంత విశ్వసనీయమైన బ్యా ంకుగా అవార్డు లభించిందని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఎస్‌బిఐ అందించే నిబద్ధతతో కూడిన సేవ వల్లనే ఇది సాధ్యమైం ది. ఎస్‌బిఐ చేస్తుంది. గృహ రుణాలలో త్వరలో 8 ట్రిలియన్ల మార్కును అధిగమించింది.ఇది మాత్రమే సాధ్యమైంది బిల్డర్లు, కస్టమర్ల నుండి మద్దతు ప్రోత్సాహం కొనసాగింది.హైదరాబాద్ ఉంది మౌలిక సదుపాయాలకు ప్రసిద్ధి. విద్య,ఫార్మా, ఆరోగ్యం, వాతావరణం,నివాస గృహాలు, వాణిజ్య స్థలం, పరంగా రియల్ ఎస్టేట్ కోసం డిమాండ్ పెట్టుబడి మార్కెట్ అపారమైనది.ఆర్ ఆర్ ఆర్, టూరిజం అభివృద్ధిపై ప్రభుత్వ దృష్టి ఇతర పరిశ్రమలు గృహనిర్మాణ రంగానికి డిమాండ్ పెరుగుదలకు మార్గం సుగమం చేస్తాయి. వృద్ధి ఐటి, కమర్షియల్ స్పేస్‌గా అల్ట్రా/మిడ్ సరసమైన విభాగాలలో కూడా కనిపిస్తుంది.ప్రాసెసింగ్ రుసుము,వడ్డీ రాయితీలో, బిల్డర్లు ఇచ్చే డిస్కౌంట్ లను ఉపయోగించుకోవా లని గృహ కొనుగోలుదారులకు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# అమెరికాకు ఆర్థిక ప్రతిష్టంభన ముప్పు




**వాషింగ్టన్ :** సరిగ్గా నెలరోజుల్లో పదవి నుండి వైదొలగనున్న జోబైడెన్ ప్రభుత్వానికి అమెరికా అధ్యక్షుడుగా ఎన్నికైన డోనాల్డ్ ట్రంప్‌తోపాటు ఆయనకు కీలక సలహాదారుగా మారిన ప్రపంచ సంపన్నుడు ఎలాన్ మస్క్ కూడా చివరి రోజుల్లో సమస్యలు సృష్టిస్తున్నారు. ప్రభుత్వంవద్ద నిధులు కరిగిపోవడంతో ద్రవ్యబిల్లుకు ఆమోదం లభించాల్సి ఉండగా అందుకు కొత్తగా పదవిలోకి రాబోయే అధ్యక్షుడు ట్రంప్ అడ్డుచెప్పడంతో అమెరికా పాలనాయంత్రాంగం స్తంభించిపోయే సమస్య వచ్చిపడింది. ఉద్యోగులు వేతనంలేని సెలవుల్లో వెళుతున్నారు. జీతాల చెల్లింపులకు, ఇతర ఖర్చులకు కటకటలాడే పరిస్థితులు వచ్చాయి. దీంతో అమెరికా చట్టసభ సభ్యులు శుక్రవారంనాడు దిగువసభకు పరుగులు తీస్తున్నారు. గవర్నమెంట్ షట్‌డౌన్ జరగకుండా ద్రవ్యబిల్లు ఎలాగైనా ఆమోదం పొందేందుకు ప్రయత్నాలు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఈ బిల్లును ఆమోదించాలంటే మూ డింట రెండు వంతుల మెజారిటీ కావాలి. ఇప్పటికే ఈ బిల్లుకు తిరస్కారం ఎదురైంది. జో బైడెన్ ప్రభుత్వం విపరీతంగా ఖర్చులు చేస్తోందని ట్రంప్ అభిప్రాయం. పైగా ఎన్నికల ప్రచార సమయంలోనే ట్రంప్ ప్రభుత్వ ఖర్చులు గణనీయంగా తగ్గిస్తామని, పొదుపు చర్యలు తీసుకుంటామని విపరీతంగా ప్రచారం చేశారు. అందుకు అనుగుణంగా ఎలాన్ మస్క్, వివేక్ రామస్వామిను కలిపి గవర్నమెంట్ ఎఫీసియెన్సీని పెంచేందుకు కొత్తగా ఒకశాఖను సృష్టించారు. బైడెన్ చివరి రోజుల్లో ప్రభుత్వ యంత్రాంగం నడవాలంటే ట్రంప్ మద్దతు కూడా ద్రవ్యబిల్లు ఆమోదానికి ఎంతో అవసరం. కానీ అందుకు ట్రంప్ సహకరించడంలేదు. దీంతో చివరి నిమిషాల్లో ప్రభుత్వ యంత్రాంగం ఉరుకులు పరుగులు పెడుతున్నది. 2019లో ఒకసారి ఇలాగే ట్రంప్ పాలనాకాలంలో 35 రోజులపాటు గవర్నమెంట్ షట్‌డౌన్ పరిస్థితి వచ్చింది. ఇప్పుడు కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చే తరుణంలో మళ్ళీ అవే పరిస్థితులు తలెత్తుతున్నాయి. ఈ బిల్లును ఆమోదించకూడదని ట్రంప్ పట్టుదలగా ఉన్నారు. కానీ దిగువసభ స్పీకర్ మాత్రం దీనిపై చర్చ జరగాలని కోరుతున్నారు.

# కప్పు కాఫీ 25వేల పౌండ్లు

## సిరియాలో జీవనం దుర్భరం



**డమాస్కస్ :** యాభై సంవత్సరాలుగా నియంతపాలనలో అతలాకుతలమైన సిరియా ఇప్పుడు ఉగ్రవాదసంస్థ అధికారంలోకి వెళ్ళింది. ఐనా అక్కడి ప్రజల జీవన పరిస్థితులు మెరుగుపడతాయని ఎవరూ ఆశాభావం వ్యక్తం చేయడంలేదు. సిరియాలో జీవనం అత్యంత దుర్భరంగా మారింది. సిరియాలో పర్యటించిన ఒక పర్యాటకురాలు తన అనుభవాలను సోషల్ మీడియాలో పంచుకోవడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. సిరియాలో ఒక కప్పుకాఫీ 25,000 సిరియన్ పౌండ్లు ధర పలుకుతోంది. ట్రావెల్ ఇన్‌ఫ్లుయన్సెర్ ఎలోనా కరాఫిన్ సిరియాలో పర్యటించిన సందర్భంగా ఒక కప్పుకాఫీతాగిన తర్వాత బిల్లు చూసి కళ్ళుతిరిగి పడ్డారు. 25,000 వేల సిరియన్ పౌండ్లు కట్టలు కట్టలుగా సంచిలోంచి బయటకు తీసి వారికి చెల్లించి బతుకుజీవుడా అంటూ ఎలోన్ కరాఫిన్ అక్కడ నుండి బయటపడ్డారు. ఎలోన్ కరాఫిన్ ఎంతో పాపులర్ ట్రావెల్ కంటెంట్ క్రియేటర్. ఆమెకు ఇన్‌స్టాగ్రామ్ సహా సోషల్ మీడియాలో 3,00,000 మంది ఫాలోయర్లు ఉన్నారు. ఇటీవల ఆమె సిరియాలో పర్యటించి తన అనుభవాలను వీడియో ద్వారం పంచుకున్నారు. ఇప్పుడు ఈ వీడియో వైరల్‌గా మారింది. సిరియాలో ప్రధానంగా ఆహారంతోపాటు ప్యాక్డ్ ఫుడ్, ఇతర శీతలపానీయాల ధరలు ఆకాశాన్ని అంటాయని ఈ వీడియోలో ఎలోన్ కరాఫిన్ తెలియజేశారు. ప్రపంచంలోని పలు ప్రాంతాలలో ఇటీవలి సంవత్సరాలలో యుద్ధాలు చెలరేగి ఎడతెగకుండా కొనసాగుతున్న తరుణంలో అనేక దేశాలలో ప్రజల జీవనవిధానం దుర్భర స్థితికి చేరుకుంది. కోట్లాదిమంది ఉద్యోగాలు కోల్పోయారు. సరుకు రవాణాలో కూడా సమస్యలు వచ్చాయి. అనేక దేశాలలో పేదరికం తాండవిస్తున్నది. దీంతో ప్రపంచవ్యాప్తంగా ద్రవ్యోల్బణం అనూహ్యంగా పెరిగిపోయింది. ఈ జాబితాలో అమెరికా, బ్రిటన్ దేశాలు కూడా ఉండటం విశేషం. ఇక తృతీయ ప్రపంచ దేశాల విషయం చెప్పాల్సిన అవసరం లేదు. ప్రతి మనిషి జీవితంలో ఏం చేయాలన్నా గానీ అన్నీ అత్యంత ఖరీదైనవిగా మారాయి.




## క్షేత్ర సందర్శనకు ఆయిల్‌పామ్ రైతులు

**ప్రజాపక్షం/ సూర్యాపేట కలెక్టరేట్:** ఆయిల్‌పామ్ తోటల సాగులో మెలుకువలు తెలుసుకునేందుకు సూర్యాపేట డివిజన్ పరిధిలోని మండలాలకు చెందిన పలువురు రైతులు శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పశ్చిమగోదావరి జిల్లాలోని అంపాపురంనకు క్షేత్ర ప్రదర్శనకు వెళ్లారు. ఆయా మండలాల్లోని ఆయిల్‌పామ్ తోటల సాగు చేయాలనుకునే వారు రైతులు క్షేత్ర సందర్శనకు వెళ్లి ఆయిల్ పామ్ సాగుచేస్తున్న రైతులతో ముఖాముఖికి చర్చించారు. ఈ సందర్భంగా పంట సాగులో ఉండే కష్ట నష్టాలు, పంట దిగుబడి, పంట అమ్ముకునే విధానాన్ని నేరుగా అభ్యుదయ రైతుల నుండి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆంపాపురంలో ఉన్నఅయిల్ ఫామ్ ఫ్యాక్టరీని రైతులు సందర్శించి అక్కడ ఉన్న సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ ఉద్యాన అధికారి కట్టా స్వాతి, పతంజలి అయిల్ పామ్ కంపెనీ జిల్లా మేనేజర్ జె.హరిష్, జూనియర్ మేనేజర్ శశికుమార్, క్షేత్ర సహాయకులు సుధాకర్‌రెడ్డి, లక్ష్మి నారాయణ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## బోనాలతో సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరసన



**ప్రజాపక్షం/సూర్యాపేటకలెక్టరేట్:** సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యూలర్ చేయాలని కోరుతూ గత 11 రోజులుగా నిరసన దీక్షలు చేస్తుంటే ప్రభుత్వం ఇంత వరకు స్పదించకపోవడం విచారకరమని టిఎస్ఎస్‌యుఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఝాన్సీ సౌజన్య, ఐఇఆర్‌పి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు సాంభశివరావులు, పిటిఐ రాష్ట్ర కార్యదర్శి ఎస్‌కె సైదులు అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయం ముందు సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు బోనాలతో నిరసన దీక్ష చేపట్టడంతో వారికి మద్దతుగా నిలిచి సంఘీభావం తెలిపారు. ఈ సంద్భంగా వారు మాట్లాడుతూ 11 రోజులుగా ఎంఇవో, డిఇవో కార్యాలయాలు మూతపడటంతో పాటు, విద్యాశాఖ అడ్మినిస్టేషన్ వ్యవస్థ పూర్తిగా స్తంభించిందని, ఈనెల 13న హన్మకొండలోని ఏకశీల పార్క్ దీక్ష శిబిరంలో ఇచ్చిన హామీ మేరకు సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యూలర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఆర్.వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శి గడ్డం శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటరమణ, వర్కింగ్ ప్రెసిడెంట్ సయ్యద్, లక్ష్మి నారాయణ, రాంబాబు, పెండెం శ్రీనివాస్, శ్రీధర్, తేజశ్రీ, కాంపాటి శ్రీనివాస్, హరిత తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాల చోరీ ముఠా అరెస్ట్



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి :** ద్విచక్ర వాహనాల చోరిలకు పాల్పడుతున్న ముఠాను అరెస్టు చేసి సుమారు రూ. 10లక్షల విలువ చేసే 17 బైక్‌లను స్వాధీనం చేసుకున్నట్లు దేవరకొండ డిఎస్పి గంట గిరిబాబు శుక్రవారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. డిఎస్పి తెలిపిన వివరాల ప్రకారం ఈ మధ్య కాలంలో కొండమల్లేపల్లి, చింతపల్లి, గుడిపల్లి, దేవరకొండ ప్రాంతాలలో వరుస బైక్ దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు డిఎస్పి నేతృత్వంలో కొండమల్లేపల్లి సిఐ ధనుంజయ్, ఎస్‌ఐ ముత్యాల రామ్మూర్తి లతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి సాంకేతిక పరిజ్ఞానం, సిసి కెమెరాల సహాయంతో దొంగతనాలకు పాల్పడుతున్న ముఠాను గుర్తించినట్లు తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు శుక్రవారం ఉదయం కొండమల్లేపల్లి చౌరస్తాలో వాహనాలను తనిఖీ చేస్తుండగా అనుమానాస్పదంగా ఉన్న వ్యక్తులను గుర్తించి విచారించగా ఈ దొంగతనాల ముఠా బయటపడినట్లు తెలిపారు. జల్సాలకు అలవాటు పడి, మద్యానికి బానిసై నలుగురు వ్యక్తులు ఈ దొంగతనాలు చేసినట్లు ఒప్పుకున్నట్లు తెలిపారు. వాహనాల కేసు చేదనలో చాకచక్యంగా వ్యవహరించి నిందితులను పట్టుకున్న సిఐ ధనుంజయ్, ఎస్‌ఐలు ముత్యాల రామ్మూర్తి, నర్సింహులు, క్రైమ్ సిబ్బంది హేమునాయక్, భాస్కర్, వెంకటేష్, శేఖర్‌రెడ్డి, హోంగార్డులు లక్ష్మయ్య, రమేష్‌లను జిల్లా ఎస్పి అభినందించి, రివార్డులు అందజేసినట్లు పేర్కొన్నారు.

## త్వరతగతిన పనులు పూర్తి చేయాలి



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** తెలంగాణ రాష్ట్ర భారీనీటిపారుదల,పౌరసనఫరాల శాఖా మాత్యులు నలమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హుజూర్‌నగర్ పట్టణ రింగ్‌రోడ్డు నిర్మాణ పనులు త్వరతగతిన పూర్తి చేయాలని ఆర్‌అండ్‌బి ఈ.ఈ సీతారామయ్య అన్నారు. శుక్రవారం హుజూర్‌నగర్‌లో జరుగుతున్న రింగ్‌రోడ్డు నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. రాజీవ్‌చౌక్ నుండి ఫణిగిరిశ్రీసీతారామచంద్రస్వామి గుట్ట వద్ద నిర్మించనున్న,ఐటిఐ కళాశాల వరకు చేపట్టనున్న రోడ్డు నిర్మాణం కొరకు స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా రాజీవ్ చౌక్ నుండి ఫణిగిరి సీతారామచంద్రస్వామి గుట్ట వరకు డబుల్ రోడ్ నిర్మాణానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపనున్నట్లు ఆయన తెలిపారు. పెండింగ్‌లో ఉన్న డబుల్ రోడ్ నిర్మాణ పనులను మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రారంభించనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌అండ్‌బి డీ.ఈ రమేష్,ఏ.ఈ శివకుమార్,మున్సిపల్ వైస్‌చైర్మన్ కోతి సంపత్ రెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లిఖార్జున్ రావు, యడవెల్లి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## వేగవంతంగా అభివృద్ధి పనులు

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలో జరుగుతున్న భూగర్భ మురుగు నీటి ప్రాజెక్టు, మిషన్ భగీరథ పైపులు లింకేజీ పనులను వేగవంతం చేయాలని ప్రజారోగ్యశాఖ ఎస్‌ఈ కందుకూరు వెంకటేశ్వర్లు ఆదేశించారు. శుక్రవారం పట్టణంలోని ఆయా ప్రాంతాల్లో ఆయన పర్యటించి పనుల పురోగతిని పరిశీలించారు. పట్టణంలోని పదవ వార్డు పరిధిలోని నందిపాడు, రవీంద్రనాగర్ కాలనీలో అంతర్గత డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని అందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కోదాడ జడ్చర్ల ప్రధాన రహదారిపై తారు రోడ్డు వేసి మ్యాన్‌హోల్స్‌ను మూసివేసినందున వాటిని వెలికితీసి మూతలు ఏర్పాటు చేయాలన్నారు. పట్టణంలో నిర్మిస్తున్న నూతన ఉపరితల నీటి ట్యాంకు నిర్మాణ పనలను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఆయన వెంట ప్రజారోగ్యశాఖ ఈఈ సత్యనారాయణ, డీఈలు వెంకన్న, మనోహర్, ఏఈ సాయితేజ తదితరులు ఉన్నారు.

# సంక్రాంతి నుంచి రైతు భరోసా

### కొత్త రేషన్ కార్డులు... ఇందిరమ్మ ఇండ్లు..మహిళలను కోటీశ్వరులను చేస్తాం
### మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి




**ప్రజాపక్షం/ నల్లగొండ ప్రతినిధి :** సంక్రాంతి నుండి సాగు చేస్తున్న ప్రతి రైతుకు రైతు భరోసాను అమలు చేస్తామని రాష్ట్ర రోడ్లు ,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. అలాగే సంక్రాంతి నుండి కొత్త రేషన్ కార్డులు ,ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని, ఇందిరా స్వసక్తి మహిళ సంఘాలను బలోపేతం చేసేందుకు లక్ష కోట్ల రూపాయలను ఇచ్చి మహిళలను కోటీశ్వరులను చేస్తామని తెలిపారు.శుక్రవారం అయన నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఉదయాదీత్య భవన్లో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు గ్యారెంటీలలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకు ఎల్పిజి కనెక్షన్, 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్తు ఇవ్వడం జరిగిందని, రెండు లక్షల మంది రైతులకు 21,000 కోట్ల రూపాయల రుణమాఫీ చేసి చరిత్ర సృష్టించడం జరిగిందని తెలిపారు. సంక్రాంతికి రైతు భరోసా కింద సాగులో ఉన్న ప్రతి రైతుకు రైతు భరోసా ఇస్తామని, ధరణి అక్రమాలను రూపుమాపి రైతుల కు న్యాయం చేసేందుకు భూమాతను తీసుకువస్తున్నామని, జనవరి 2 నుండి భూభారతి పేరు పై భూదార్ కార్డులు ఇవ్వనున్నట్లు మంత్రి వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో విప్లవాత్మకమైన మార్పులను తీసుకొస్తున్నదని చెప్పారు. త్వరలోనే గ్రామాలలో విఆర్వో వ్యవస్థను తీసుకురానున్నామని ఆయన వెల్లడించారు. సంక్రాంతి నుండి కొత్త రేషన్ కార్డులు , రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా జిల్లా కట్టంగూరు మండలం, ఐటిపాములలో స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులు 50 మంది మహిళలకు 50 లక్షల రూపాయల విలువచేసే సోలార్ విద్యుత్ యూనిట్లను ఏర్పాటు చేసి నెలకు అదనంగా మూడు నుండి నాలుగు వేల రూపాయల ఆదాయం పొందేలా సోలార్ విద్యుత్ యూనిట్ ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఇలాంటి పథకం తెలంగాణలో ఎక్కడా లేదని, తెలంగాణలోని అన్ని జిల్లాలలో ఇలాంటి పథకాన్ని ప్రారంభించాలని రాష్ట్ర ముఖ్యమంత్రితో కోరడం జరిగిందని, దీనివల్ల మహిళలు కుటుంబానికి చేదోడు, వాదోడుగా ఉంటారని తెలిపారు. ఇటీవల బ్రాహ్మణ వెల్లేముల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కు సాగునీటిని విడుదల చేయడం జరిగిందని, దీనితో నల్గొండ చుట్టు పక్కల సశ్య శ్యామలమవుతుందని అన్నారు.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్‌పి శరత్చంద్ర పవర్, అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### ఎత్తిపోతల పథకం కాలువలను మార్చిలోపు పూర్తికి నిధులు

ఉదయసముద్రం ఎత్తిపోతల పథకం కాలువలను మార్చిలోపు పూర్తిచేసి చెరువులన్నింటిని నీటితో నింపడం ద్వారా మొదటి దశలో 50,000 ఎకరాలకు సాగునీరు అందించాలని రాష్ట్ర రోడ్లు ,భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం అయన నల్లగొండ లోని తన క్యాంపు కార్యాలయంలో ఉదయ సముద్రం లిఫ్ట్ ఇరిగేషన్ పై జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో కలిసి ఇరిగేషన్ అధికారులతో సమీక్షించారు.కెనాల్ పనులకు సంబంధించిన భూసేకరణకు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం 37 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, మరో 35 కోట్ల రూపాయలు వారం రోజుల్లో విడుదల చేయనున్నదని, అందువల్ల ఇంజనీరింగ్ అధికారులు కాలువల నిర్మాణాన్ని మార్చిలోపు పూర్తి చేయాలని, వెంటనే అన్ని చెరువులను నీటితో నింపి 50,000 ఎకరాలకు సాగునీరు అందించాలని ఆదేశించారు. కాగా ఉదయ్ సముద్రం లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నకిరేకల్, మునుగోడు,నల్లగొండ,తుంగతుర్తి నియోజకవర్గంలోని కొన్ని గ్రామాలకు సాగునీరు అందనున్న విషయం తెలిసిందే.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ, ఉదయ సముద్రం లిఫ్ట్ ఇరిగేషన్ ఎస్ ఈ శ్రీనివాస్ రెడ్డి,అర్‌డిఓ అశోక్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## సర్వే బృందాలకు అందుబాటులో ఉండాలి



**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్:** ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న వారు సర్వే బృందాలు వచ్చినప్పుడు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. ఈ నెల 31 వరకు ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వే నిర్వహించడం జరుగుతుందని ,అందువల్ల ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ సందర్భంగా దరఖాస్తు చేసుకున్న ప్రతి దరఖాస్తుదారు సర్వే బృందాలకు అందుబాటులో ఉండి వారి ఫోటోతో సహా ఇంటికి సంబంధించిన డాక్యుమెంట్లు, ఇతర వివరాలను సమర్పించాలని కోరారు.ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలనపై శుక్రవారం ఆమె జిల్లా, మండల స్థాయి అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ నెల 31 లోగా సర్వే పూర్తి చేయడం జరుగుతుందని అందువల్ల దరఖాస్తుదారులు సర్వే బృందాలకు సహకరించి వారి పూర్తి వివరాలు, ఫోటోలు ఇవ్వాలన్నారు. సర్వే చేసే పంచాయతీ కార్యదర్శులు, ఇతర అధికార బృందాలు తప్పనిసరిగా దరఖాస్తుదారునీతో ఇంటిముందు నిలబెట్టి ఒక ఫోటో, ఇల్లు రూఫ్ కనిపించే విధంగా మరో ఫోటో, ఇంటి లోపల భాగం ఒక ఫోటోను తప్పనిసరిగా అప్లోడ్ చేయాలని ఆదేశించారు.దేవరకొండ, మిర్యాలగూడ, చండూరు తదితర డివిజన్లో పెండింగ్ ఎక్కువగా ఉన్న మండలాలు, గ్రామాల సర్వేను వేగవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అదనపు కలెక్టర్ జే .శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి, చండూరు ఆర్డీవో శ్రీదేవి, గృహ నిర్మాణ పి డి రాజ్ కుమార్ ఉన్నారు.

# నల్లగొండను బంగారుకొండ చేస్తాం

### క్రీడలలో గెలుపు, ఓటములు సహజం
### మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి




**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్ :** క్రీడలలో గెలుపు, ఓటములు సహజమని,ఓటమి విజయానికి నాంది కావాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్ఫూర్తినిచ్చారు.జిల్లా కేంద్రంలోని ఎన్‌జి కళాశాల మైదానంలో గత 20 రోజులుగా నిర్వహిస్తున్న ఎన్‌పిఎల్ క్రికెట్ మ్యాచ్ ముగింపుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మనిషి అనుకుంటే సాధించలేనిది ఏదీ లేదని ,అందువల్ల ప్రతి ఒక్కరు బాగా కష్టపడి పని చేసి పైకి రావాలని పిలుపునిచ్చారు. ఎన్ జి కళాశాల మైదానాన్ని భవిష్యత్తులో అందరికీ అనుకూలంగా ఉండే విధంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. జిల్లా అభివృద్ధి లో భాగంగా ఎస్ఎల్‌బిసికి రూ. 4000 కోట్ల రూపాయలను మంజూరు చేయించి టన్నెల్ తవ్వే మిషన్ బేరింగ్ ను అమెరికా నుండి తెప్పిస్తున్నామని, రెండు మూడు నెలల్లో బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు ద్వారా నీళ్లు నింపి పట్టణం సమీపంలోని చర్లపల్లి వరకు మీరు ఇస్తామని తెలిపారు. ఎం జి యూనివర్సిటీలో రెండు కొత్త బ్లాక్ లు నిర్మిస్తున్నామని, ఐటి టవర్లో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని, లతీఫ్ సాబ్ గుట్టను 107 కోట్ల రూపాయలతో టూరిజం కేంద్రంగా మార్చేందుకు టెండర్లు పిలవడం జరిగిందని, రాబోయే నాలుగేళ్లలో నల్లగొండను బంగారు కొండగా చేస్తానని తెలిపారు. పట్టణంలో ప్రమాదాలను నివారించేందుకు, ట్రాఫిక్ జామ్ ను నియంత్రించేందుకు ఉద్దేశించి చేపట్టిన ఔటర్ రింగ్ రోడ్డు పనులను త్వరలోనే ప్రారంభిస్తామని అన్నారు. ఈ సందర్భంగా ఆయన రన్నర్స్ విన్నర్స్ కు ట్రోఫీలను అందజేశారు. కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఎన్జీ కళాశాల మైదానంలో నిర్వహించిన రక్తదాన శిబిరం లో 200 మంది రక్తాన్ని దానం చేసినట్లు మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకుంటూనే శారీరకంగా దృఢంగా ఉండాలని, ఆరోగ్యంతో పాటు ,చదువు పైన దృష్టి సారించాలని క్రీడాకారులతో కోరారు. గెలుపొందిన జట్లకు ఆమె అభినందనలు తెలిపారు. జిల్లా ఎస్‌పి శరత్చంద్ర పవార్ మాట్లాడుతూ క్రీడలు మనిషి జీవితంలో అతి ముఖ్యమని, ఓడినవారు, గెలిచినవారిని స్ఫూర్తిగా తీసుకొని ఆటలాడాలని పిలుపునిచ్చారు .జిల్లాలో డ్రగ్స్ నిర్మూలనలో భాగంగా మిషన్ పరివర్తన తీసుకురావడం జరిగిందని, దీనికి అందరు సహకరించాలని కోరారు.అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, గుమ్మలమోహన్ రెడ్డి పాల్గొన్నారు.



## లక్ష్మయ్య మరణం సిపిఐకి తీరని లోటు

### మిడియా అకాడమీ చైర్మన్ కల్మెకొలన్ శ్రీనివాస్‌రెడ్డి

**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి :** చిన్న వయసులోనే సిపిఐ గ్రామశాఖ కార్యదర్శిగా ఎదిగి, నిరంతరం పార్టీ అభివృద్ధికి కృషి చేసిన దార లక్ష్మయ్య అకాల మరణం సిపిఐకి తీరని లోటని తెలంగాణ మిడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి, సిపిఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. లక్ష్మయ్య గురువారం రాత్రి గుండెపోటుతో అకాల మరణం పొందారు. లక్ష్మయ్య మృతదేహంపై పూలమాల, అరుణ పతాకాన్ని కప్పి శ్రద్ధాంజలి ఘటించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్ష్మయ్య అకాల మరణానికి గురికావడం జీర్ణించుకోలేకపోతున్నామన్నారు. పల్లెపహాడ్ గ్రామ కార్యదర్శిగా పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని పార్టీ బలోపేతానికి తనవంతుగా కృషి నిరంతరాయంగా కొనసాగించారని వెల్లడించారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లోడంగి శ్రవణ్ కుమార్, మండల కార్యదర్శి పెండ్యాల శంకర్, చిట్యాల మండల కార్యదర్శి ఎండి అక్బర్, సీనియర్ నాయకులు వెంపటి శ్రీనివాస్,సంగిశెట్టి శ్రీనివాస్, పులసాని అనంతరెడ్డి, వెంకటయ్య, దుబ్బ నరసింహ్మా,తోడుసు సైదులు, ఆలకుంట్ల నరసింహ్మా, తీగల పిచ్చిరెడ్డి, తీగల మల్లారెడ్డి, వనం అమర్, వనం శ్రీనివాస్ యోగేందర్ రెడ్డి నివాళులర్పించారు.

# దళిత వెనుకబడిన వర్గాలకు వ్యతిరేకి బిజెపి



**ప్రజా పక్షం/ మర్రిగూడ :** కార్మిక రైతు సామాజిక ఉద్యమాలకు నాంది పలికి అసమాన త్యాగాలు సాగుతున్న సిపిఐ 100 వసంతాల శత వార్షికోత్సవ సభని జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు.శుక్రవారం సిపిఐ మర్రిగూడ మండల కౌన్సిల్ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో సత్యం మాట్లాడుతూ భూస్వామ్యం పెట్టుబడుతారు వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడుతూ భూసమస్యని ఏజెండ తీసుకొని భూ పోరాటాలు,సామాజిక ఉద్యమాలకు నాంది పలికి ఆర్థిక అసమానతలు లేని నూతన సమాజం కోసం సిపిఐ ముందుకు పోతుందన్నారు.సిపిఐ వంద సంవత్సరాల సందర్భంగా డిసెంబర్ 30న ఎన్‌జి కాలేజీలో బహిరంగ సభ నిర్వహించబడుతుందని తెలిపారు. కమ్యూనిస్టు అభిమానులు పెద్ద ఎత్తున కదిలి జయప్రదం చేయాలని కోరారు. బిజెపి దళిత వెనుకబడిన వర్గాలకు వ్యతిరేకమైన పార్టీ అని అన్నారు. సిపిఐ సామాజిక ఉద్యమాలకు అట్టడుగు వర్గాల కోసం నిరంతరం పోరాటాలు సాగిస్తామని ఈ వంద సంవత్సరాల పునరంకితం కావాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో కిషన్ అధ్యక్షత వహించాగా మండల పార్టీ కార్యదర్శి ఈ బిక్షంరెడ్డి,బూడిద సురేష్. బుర్ర శేఖర్, నిరంజన్,ఆకుల రఘుమయ్య,గిరి కొమరయ్య,యాదయ్య,మహేందర్,అంజయ్య,పొట్లగిరి నరసింహ,సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/డిండి:** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) 100 సంవత్సరాల వేడుకల సందర్భంగా డిసెంబర్ 30న నల్గొండ జిల్లా కేంద్రంలో జరిగే భారీ ప్రదర్శన అనంతరం ఎన్జీ కళాశాలలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేసేందుకు ప్రజల నుండి శుక్రవారం డిండి మండల కేంద్రంలో సిపిఐ మండల నాయకత్వం విరాళాలు సేకరించారు. ఈకార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి వెంకటరమణ, జిల్లా సమితి సభ్యులు తూం బుచ్చిరెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మైనోద్దీన్, మండల కార్యదర్శి కనకాచారి, సహాయ కార్యదర్శులు శైలేష్, విజేందర్‌రెడ్డి, మండల కార్యవర్గ సభ్యులు కేశవులు, హుస్సేన్, ఏఐవైఎఫ్‌జిల్లా సహాయ కార్యదర్శి నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థి నాయకుల అరెస్టు...

**ప్రజాపక్షం/దేవరకొండ:** నూతన జాతీయ విద్యా విధానం 2020 రద్దుకై అసెంబ్లీలో తీర్మానం చేయాలని, పెండింగ్ స్కాలర్ షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్ నిధులు వెంటనే విడుదల చేయాలని, కార్పొరేట్ విద్యా సంస్థల్లో జరుగుతున్న విద్యార్థుల ఆత్మహత్యలపై విచారణ జరిపి, కళాశాలల గుర్తింపు రద్దు చేయాలని, ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల్లో జరుగుతున్న ఫుడ్ పాయిజన్ ఘటనలు నివారించాలని, ఎస్ఎస్ఏ సమగ్ర శిక్ష ఉద్యోగులందరిని రెగ్యులర్ చేసి, ఉద్యోగ భద్రతతో కూడిన పేస్కేల్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఛలో అసెంబ్లీ ముట్టడిలో ఏఐఎస్ఎఫ్ దేవరకొండ నాయకులు పాల్గొన్నారు. ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వల మల్ల ఆంజనేయులు, డివిజన్ అధ్యక్షులు సురిగి వినయ్, కోశాధికారి శివకు మార్, మండల అధ్యక్ష కార్యదర్శులు శ్రీకాంత్, వినయ్, రవితేజ, ద్రావిడ్ ఉన్నారు.

# విద్యారంగానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత



ప్రదర్శన ముగింపు సభలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు

**ప్రజాపక్షం/కోదాడ:** బాలల వైజ్ఞానిక ప్రదర్శనలు సృజనాత్మకతకు ప్రతీకలుగా నిలుస్తాయని జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని సిసిరెడ్డి పాఠశాలలో సూర్యాపేట జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా కొనసాగుతున్న 52వ జిల్లా స్థాయి విద్య బాల వైజ్ఞానికక ప్రదర్శన ముగింపు వేడుకల్లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. ఇటీవల గురుకుల పాఠశాలలో విద్యార్థులకు 40శాతం కాస్మోటిక్ ఛార్జీలు పెంచి విద్యార్థుల సంక్షేమానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. సమాజంలో ఉపాధ్యాయులకు ఉన్న స్థానం మరి ఎవరికి ఉండదన్నారు. ఉపాధ్యాయుని రాష్ట్రపతి చేసిన ఘనత భారతదేశంది అన్నారు. పిల్లలు ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తే విద్యార్థులు అన్ని రంగాల్లో రాణిస్తారని అన్నారు. ప్రభుత్వ విద్యరంగాన్ని బలోపేతం చేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదేనని అన్నారు.

**జిల్లా విద్యాశాఖ చరిత్రలో కోదాడ బాల వైజ్ఞానిక ప్రదర్శన మైలురాయి**

జిల్లా విద్యాశాఖ చరిత్రలో కోదాడ బాల వైజ్ఞానిక ప్రదర్శన మైలురాయి అని జిల్లా విద్యాశాఖ అధికారి కె.అశోక్ అన్నారు. కోదాడలో జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు సహకరించిన కోదాడ ఎంఎల్‌ఎ పద్మావతిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. రెండు రోజుల పాటు నలుమూలల అన్ని పాఠశాలల నుండి 350 పైగా విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనలు విద్యార్థులతో ప్రదర్శింపబడ్డాయి. విద్యార్థులు ఇదే స్ఫూర్తితో జరిగే వైజ్ఞానిక ప్రదర్శనలతో భాగస్వాములై జిల్లాను రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలపాలని అన్నారు. ఈ ప్రదర్శనకు వేలాదిమంది విద్యార్థులు హాజరయ్యారు. అనంతరం అన్ని విభాగాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కోదాడ మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మి నారాయణరెడ్డి, జిల్లా సైన్స్ అధికారి ఎల్.దేవరాజు, మండల విద్యాధికారి సలీంషరిఫ్, అన్ని మండలాల సెక్టోరియల్ అధికారులు, కమిటి సభ్యులు, కన్వీనర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## రాజేంద్రకుమార్ మృతిపై ఐఎల్ సంతాపం

**ప్రజా పక్షం/నల్లగొండ టౌన్:** జిల్లా కోర్టు సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మిరియాల రాజేంద్ర కుమార్ అకాల మరణం పట్ల ఐఏఎల్ జిల్లా సమితి ప్రగాఢ సంతాపం సానుభూతిని వ్యక్తం చేసింది. రాజేందర్ కుమార్ పార్థివ దేహానికి ఐఏఎల్ సభ్యులు పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఐఏఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లెపల్లి ఆదిరెడ్డి మాట్లాడుతూ రాజేంద్ర కుమార్ 1961 జిల్లా కోర్టులో టైపిస్టుగా చేరి 2019లో సిఓ గా సిబిఐ కోర్టు లో ఉద్యోగ పదవీ విరమణ పొంది న్యాయవాదుగా పనిచేసి సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ కొనసాగుతున్నారు. న్యాయవాదులు,న్యాయ ఉద్యోగులకు నిరంతరం సలహాలు సూచనలతో పాటు వారి సమస్యల కోసం కూడా పని చేశారని కొనియాడారు. ఆయన మరణం తీరని పేర్కొన్నారు.సంతాపం తెలియజేసిన వారిలో జిల్లా అధ్యక్షులు కట్ట అనంతరెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రం వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి బొమ్మరబోయిన వెంకన్న,సీనియర్ న్యాయవాదులు మునగాల నారాయణ రావు, జి వెంకటేశ్వర్లు , లెనిన్ బాబు, వర్కాల లింగయ్య, బరిగెల వెంకటేష్, జి జవహర్ లాల్ ,ఎన్ భీమార్జున్ రెడ్డి తో పాటు న్యాయవాదులు న్యాయశాఖ ఉద్యోగులు ఉన్నారు. అదేవిధంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు సురిగిరి వెంకటరెడ్డి గిరి,ప్రధాన కార్యదర్శి లింగయ్య గౌడ్ సంతాపం ప్రకటించారు.



## పోస్టులు అమ్ముకుంటున్న వారిపై చర్యలు

**ప్రజాపక్షం/ఖైరతాబాద్ :** బ్యాక్‌లాగ్ ఉద్యోగాలను అమ్ముకొంటున్న వారిపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ నిరుద్యోగ రక్షణ జెఎసి చైర్మన్ డా.మహిపాల్ యాదవ్ అధికారులను కోరారు. బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీలో ప్రభుత్వ అధికారులు మధ్యవర్తులతో కుమ్మక్కై అమ్ముకొంటున్నారని ఆరోపించారు. శుక్రవారం బషీర్‌బాగ్ దేశోద్ధారక భవన్‌లో ఆయన మాట్లాడుతూ వికారాబాద్ జిల్లాలో బ్యాక్‌లాగ్ పోస్టులను అక్రమంగా భర్తీకి చేయడానికి సన్నాహాలు చేస్తున్నారని తెలిపారు. దీనిపై సిఎం రేవంత్‌రెడ్డి, సిఎస్ శాంతికుమారికి ఓ నివేదిక అందజేస్తామన్నారు. సమావేశంలో జెఎసి నేతలు రాఘవేందర్, సూరన్న, చీమల జగదీశ్ యాదవ్, నరేశ్, తదితరులు పాల్గొన్నారు.

# మహానగరి

## నార్సింగి మున్సిపాలిటీకి అవార్డు




**ప్రజాపక్షం/నార్సింగి :** నార్సింగి మున్సిపాలిటీ కి 2024 సంవత్సరంలో స్వచ్ఛభారత్ మిషన్ 2.0 అవార్డు సాధించారు. ఈ మేరకు కమిషనర్ టి కృష్ణమోహన్ రెడ్డి ఢిల్లీలో జరిగిన చేంజ్ మేకర్స్ కాంక్లేవ్ కార్యక్రమంలో అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ కృష్ణమోహన్‌రెడ్డి మాట్లాడుతూ నార్సింగి మున్సిపాలిటీ పరిసరాల పరిశుభ్రతతో పాటు స్వచ్ఛతను పాటించినందుకే తమ మున్సిపాలిటీకి అవార్డు వరించిందని తెలిపారు.

## హక్కుల కోసం ప్రశ్నిస్తే అరెస్టులు

### ఎఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పవన్ చౌహాన్



**ప్రజాపక్షం/షాద్‌నగర్:** ప్రజా పాలనలో హక్కుల కోసం ప్రశ్నిస్తే అరెస్టులు చేయడం ఏమిటని ఎఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎం.పవన్ చౌహాన్ ప్రశ్నించారు. శుక్రవారం ఎఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎం.పవన్ చౌహాన్‌ను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా పవన్ చౌహాన్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ఛలో అసెంబ్లీ ముట్టడికి పిలుపునిస్తే పోలీసులతో ముందస్తు అరెస్టులు చేయించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.

## శాంతిభద్రతల పరిరక్షణకు ఆరోగ్యం

### ఎసిపి రంగస్వామి




**ప్రజాపక్షం/ఫరూఖ్‌నగర్:** పోలీసులు ఆరోగ్యంగా ఉంటేనే శాంతిభద్రతలను కాపాడేందుకు అవకాశం ఉంటుందని షాద్‌నగర్ ఎసిపి రంగస్వామి అన్నారు. శుక్రవారం షాద్‌నగర్‌లో గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పోలీస్ కుటుంబాలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎసిపి రంగస్వామి మాట్లాడుతూ పోలీసులు సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటేనే శాంతి భద్రతలను కాపాడేందుకు అవకాశాలు ఎక్కువగా ఉంటాయని సూచించారు. కార్యక్రమంలో షాద్‌నగర్ సిఐ విజయ్‌కుమార్, రూరల్ సిఐ నర్సయ్య పాల్గొన్నారు.

## దిల్‌సుఖ్‌నగర్‌లో 'మలబార్ గోల్డ్'




**ప్రజాపక్షం/సరూర్ నగర్:** అతిపెద్ద జ్యువెలరీ సంస్థల్లో ఒకటైన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ దిల్‌సుఖ్‌నగర్ షో రూమ్‌లో 'మైన్ డైమండ్ షో' ని ప్రారంభించినట్లు స్టోర్ హెడ్ రదీష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 20 నుండి 24 వరకు ఈ డైమండ్ షో ఉంటుందని తెలిపారు. ఈ డైమండ్ షోలో వజ్రా భరణంలో కొనుగోలుపై వజ్రాల విలువలో 25 వరకు తగ్గింపు ఉంటుందన్నారు. .

## కొనసాగుతున్న రాష్ట్రస్థాయి క్రీడలు



**ప్రజాపక్షం/షాద్‌నగర్:** రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు గురుకుల పాఠశాలలో కొనసాగుతున్నాయి. శుక్రవారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని కమ్మదనం గురుకుల పాఠశాలలో తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయాల 10వ రాష్ట్ర స్థాయి క్రీడల పోటీలు రెండవ రోజు సాగుతున్నాయి. రాష్ట్రంలోని ఏడు జోన్ల నుండి అండర్14, అండర్17, అండర్19 విభాగాల్లో మొత్తం 1190మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నట్లు మల్టీ జోనల్ ఆఫీసర్ రజని, జోనల్ ఆఫీసర్లు నిర్మిల, ఫ్లారెన్స్ రాణి, కమ్మదనం గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ విద్యులతలు తెలిపారు. విద్యార్థులు నిర్వహించే సంస్కృతిక కార్యక్రమాలు అకట్టుకున్నాయి.

## అమిత్‌షా క్షమాపణలు చెప్పాలి

### ఎస్సీ సెల్ మాజీ రాష్ట్ర కార్యదర్శి కొండ్ర శ్రీనివాస్



**ప్రజాపక్షం/సరూర్ నగర్:** అంబేద్కర్‌ను అవమానించిన అమిత్‌షా వెంటనే దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిఆర్ఎస్ ఎస్సీ సెల్ మాజీ రాష్ట్ర కార్యదర్శి కొండ్ర శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆర్కే పురంలో ఆయన మాట్లాడుతూ యావత్ దళిత సమాజానికి క్షమాపణ చెప్పాలని, లేకపోతే దళిత బహుజనుల ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామన్నారు.

## సిఎం సహాయనిధి పేదలకు వరం




**ప్రజాపక్షం/షాబాద్ :** సిఎం సహాయ నిధి నిరు పేదలకు గొప్ప వరమని చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రేస్ పార్టీ ఇంచార్జ్ పామెన భీంభరత్ అన్నారు. శుక్రవారం చేవెళ్ల నియోజక వర్గంలోని షాబాద్, చేవెళ్ల, శంకర్‌పల్లి, నవాబ్ పేట్ మండలాలకు చెందిన 8 మందికి గాను రూ. 9లక్షల 45 వేలు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్, నాయకులు జనార్ధన్ రెడ్డి, మాణయ్య, పెంటా రెడ్డి, బర్ల యాదయ్య, శ్రీనివాస్ రెడ్డి, శేఖర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు



**ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి :** అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్‌షాను మంత్రి పదవి నుంచి బర్త్ రఫ్ చేయాలని తెలంగాణ అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ టియుఎఫ్ఐడిసి చైర్మన్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్లా నరసింహారెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో బాలాపూర్ మండలం జిల్లెలగూడా అంబేద్కర్ విగ్రహం ఎదుట అంబేద్కర్ పై అమిత్ షా వ్యాఖ్యలకు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భం గా చల్లా నరసింహారెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ పట్ల అనుచిత వ్యాఖ్యలు దుర్మార్గమన్నారు. కార్యక్రమంలో మీర్పేట్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురేందర్ రెడ్డి, కార్పొరేటర్లు కవిత బాల్ రెడ్డి, మౌనిక శ్రీశైలం, నాయకులు వెంకటేష్ గౌడ్, సిద్దేశ్వర చారి,రమేష్ సైదులు, శ్రీనివాస్ రెడ్డి,సుంకయ్య ఐతరాజు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## పుస్తక ప్రియులతో సందడిగా బుక్ ఫెయిర్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** హైదరాబాద్ బుక్ ఫెయిర్ పుస్తక ప్రియులను అల్లరిస్తోంది. హైదరాబాద్‌లోని ఎన్‌టిఆర్ స్టేడియం దాశరధి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన 37 హైదరాబాద్ బుక్‌ఫెయిర్ శుక్రవారం సందడిగా మారింది. స్టాళ్లన్ని పుస్తక ప్రియులతో నిండిపోయాయి. సుమారు 30వేల మంది సందర్శకులు బుక్‌ఫెయిర్‌ను సందర్శించినట్లు అధ్యక్షుడు యాకూబ్ తెలిపారు. బుక్ ఫెయిర్‌లో భాగంగా బోయి విజయ భారతి వేదికగా బుక్ ఫెయిర్ అధ్యక్షులు కవి డాక్టర్ యాకుబ్ అధ్యక్షజరిగిన పుస్తక ఆవిష్కరణ సభ జరిగింది. సంగిశెట్టి శ్రీనివాస్ రాసిన సవారు ముస్లిం సాహిత్య వ్యాసాలు పుస్తకాన్ని, డా.సుంకిరెడ్డి నారాయణరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సభా అధ్యక్షులు యాకుబ్ మాట్లాడుతూ సంగిశెట్టి శ్రీనివాస్ ప్రత్యేకంగా ముస్లిం సాహిత్యం మీద రాసినటువంటి వ్యాసాలు సాహిత్యానికి కొత్త వెలుగుల్ని తీసుకొస్తాయాన్నారు. కేంద్ర సాహిత్య అకాడెమీ యువ పురస్కార గ్రహీత మెర్సీ మార్గరెట్ మాట్లాడుతూ కేవలం కొన్ని వర్గాల వారు, కొన్ని కులాల వారు రాసిన సాహిత్యమే సాహిత్యంగా చాలాకాలం చెలామణి అవుతూ వచ్చిన క్రమంలో ఈ సమాజంలో మేమూ ఉన్నాం, మమ్మల్ని కూడా గుర్తించండి, మా గొంతును కూడా వినండి అని మైనారిటీలు ముందుకు వచ్చి ముస్లిం వాద సాహిత్యం రికార్డు అవుతుందన్నారు. ఈక్రమంలో సంగిశెట్టి శ్రీనివాస్, యాకూబ్, అఫ్సర్, షాజాహనా, స్కెబాబా లాంటి తెలుగు ముస్లిం రచయితలు,కవులు రాసి







నసాహిత్యం మీద ఆయన రాసినటువంటి వ్యాసాలు అన్ని ఆకట్టుకుంటాయన్నారు. పుస్తక ఆవిష్కకర్త సుంకి రెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ మతసామరస్యాన్ని బోధించే ఇలాంటి పుస్తకం చారిత్రిక అవసరమన్నారు. కార్యక్రమంలో కేంద్రసాహిత్య అకాడమీ యువ పురస్కార గ్రహీత పసునూరి రవీందర్, స్కైబాబా పాల్గొన్నారు.

### ఆకట్టుకున్న బాలల రంగస్థలం



హైదరాబాద్ బుక్‌ఫెయిర్‌లో బాలోత్సవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బాలల రంగస్థలం కార్యక్రమం సందర్శకులను ఆకట్టుకుంది. ఈసందర్భంగా బసవరాజు మాట్లాడుతూ పిల్లలకి మానసిక అభ్యాసం తగ్గిపోతోందని, ఫిజికల్ హెల్త్ ఎంత ముఖ్యమో, సైకలాజికల్ హెల్త్ అంతే ముఖ్యమన్నారు. సామాజిక సంబంధాలు ప్రాధాన్యం, కమ్యూనికేషన్ డెవలప్మెంట్ ఎలా మెరుగుపరుచుకోవాలి అనే విషయాలను అర్థం అయ్యేలా ఆయన వివరించారు. స్టోరీ టెల్లింగ్, మిమిక్రీ సందర్శకులను ఆల్లరించింది. స్టోరీ టెల్లింగ్ లో భాష గురించి, సులభంగా కథ ఎలా ఉండాలో వివరించారు. కార్యక్రమంలో చొక్కాపు వెంకట రమణ, కే శాంతారావు, టీచర్లు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతకు కృషి

### జిహెచ్‌ఎంసి కమిషనర్ ఇలంబర్తి




**ప్రజాపక్షం/హైదరాబాద్ :** మహిళా సాధికారత సాధించేందుకు అధికారులు కృషి చేయాలని జిహెచ్‌ఎంసి కమిషనర్ ఇలంబర్తి అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఎస్టేట్, అర్బన్ కమ్యూనిటీ విభాగం అదనపు కమిషనర్లు, ప్రాజెక్టు అధికారులతో పాటు జోనల్ పిఓలు, అసిస్టెంట్ ఎస్టేట్ అధికారులతో ఆ శాఖల ప్రగతిపై కమిషనర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మహిళా సాధికారత సాధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కోటి మహిళలను కోటేశ్వర్లను చేయాలనే లక్ష్యంతో ఉన్నందున నగరంలో అర్హులైన మహిళలను స్వయం సహాయక సంఘాలలో చేర్పించి వారికి బ్యాంక్ లింకేజి ద్వారా ఆర్థిక సహాయాన్ని అందించేందుకు కృషి చేయాలన్నారు. బ్యాంక్ లింకేజి ద్వారా ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన లక్ష్యం మేరకు పూర్తి చేయాలన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 10,240 స్వయం సహాయక సంఘాలకు 704.67 కోట్ల రుణాలు అందించాలని లక్ష్యంగా పెట్టుకోగా, ఇప్పటి వరకు రూ. 543.43, 5016 సంఘాలకు బ్యాంకు లింకేజీ పంపిణీ చేసిన నేపథ్యంలో వచ్చే నెల వరకు లక్ష్యాన్ని పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. స్వయం ఉపాధి పథకాల ద్వారా మహిళలకు రూ.412 కోట్ల విలువ గల 487 యూనిట్లు అందించాలని లక్ష్యంగా కాగా 1.59 కోట్ల రూపాయల విలువ గల 184 యూనిట్‌లకు పంపిణీ చేసినట్లు వివరించారు. ఇప్పటి వరకు 1062 కొత్త గ్రూప్‌లను ఏర్పాటు చేసినట్లు అదనపు కమిషనర్ చంద్రకాంత్‌రెడ్డి వివరించగా నగరంలో సుమా రు 24 లక్షల గృహాలు ఉన్నాయని ఒక్కొక్క ఇంటికి ఒక మహిళను హెచ్ఎస్‌జి గ్రూప్‌లో చేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

**జిహెచ్‌ఎంసి ఆస్తులను కంప్యూటరైజ్ చేయాలి...**నగర వ్యాప్తంగా ఉన్న జిహెచ్‌ఎంసి ఆస్తులకు సంబంధించిన రిజిస్టార్ ఏర్పాటుచేసి, దాని ప్రకారం కంప్యూటరైజ్ చేయాలని కమిషనర్ ఇలంబర్తి అధికారులను ఆదేశించారు. ఆస్తులకు సంబంధించిన లీజు పూర్తయిన, ఇంకా కొనసాగుతున్నట్లు వివరాలను సేకరించి, వారందరికీ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. లీజుకు తీసుకున్న వ్యక్తి వినియోగించుకుంటున్నారా లేదా ఇతరులు ఉపయోగించుకుంటున్నారా అని క్షేత్ర స్థాయిలో జోనల్ అసిస్టెంట్ ఎస్టేట్ అధికారులు విచారించి, నివేదిక అందజేయాలన్నారు. సమావేశంలో అదనపు కమిషనర్ సి. చంద్రకాంత్ రెడ్డి, యుసిడి ప్రాజెక్టు డైరెక్టర్ దేవేందర్ రెడ్డి, ప్రాజెక్ట్ ఆఫీసర్ పి.సురేష్ కుమార్, 30 సర్కిళ్ల ప్రాజెక్ట్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

## జిహెచ్‌ఎంసి కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనం రూ.26వేలకు పెంచాలి

### ఎఐటియుసి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి నరసింహ్మా డిమాండ్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జిహెచ్‌ఎంసి)లో పనిచేస్తున్న దాదాపు 30 వేల మంది కాంట్రాక్టు కార్మికులకు శ్రమకు తగ్గ వేతనాలు ఇవ్వాలని ఎఐటియుసి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ్మా డిమాండ్ చేశారు. శుక్రవారం జిహెచ్‌ఎంసి కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ 3వ మహాసభ హైదరాబాద్‌లోని ఎఐటియుసి రాష్ట్ర కార్యాలయంలో బొడ్డు పెల్లి కిషన్ అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన నరసింహ మాట్లాడుతూ జిహెచ్‌ఎంసి కార్మికులకు గత ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందని, ప్రస్తుత ప్రభుత్వమైనా వారి జీతాలను పెంచి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఏసురత్నం మాట్లాడుతూ జిహెచ్‌ఎంసిలో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికులకు ఉద్యోగ భద్రత, రిటైర్మెంట్ బెనిఫిట్, హెల్త్ ఇన్సూరెన్స్ లాంటి సౌకర్యాలను కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. విపత్కర పరిస్థితుల్లో జిహెచ్‌ఎంసిలో పేదలకు అనేక సేవలు అందించిన కార్మికుల ఉద్యోగాలను ప్రభుత్వం క్రమబద్ధీకరించాలని ఎఐటియుసి నిరంతరం పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె రవి చందర్, కార్యనిర్వాహక అధ్యక్షులు పి వెంకటయ్య, కార్యదర్శి మనం జైపాల్ రెడ్డి, ఎఐటియుసి హైదరాబాదు నగర ప్రధాన కార్యదర్శి కమతం యాదగిరి, జిహెచ్‌ఎంసి కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ నగర ఉప ప్రధాన కార్యదర్శి జి నరసయ్య, నిరంజన్, స్వప్న, కొండల్, జి ధర్మపురి, విక్రమ్, పరశురాం పాల్గొన్నారు.




## అల్లు అర్జున్‌పై ఎన్‌హెచ్ఆర్‌సికి ఫిర్యాదు




**ప్రజాపక్షం/ఖైరతాబాద్ :** సంధ్య థియేటర్ ఘటనలో మహిళ మృతికి కారణమైన సినీనటుడు అల్లు అర్జున్, ప్రొడక్షన్ టీం, సంధ్య థియేటర్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్ఆర్‌సి)కు బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్‌గౌడ్ కోరారు. ఈమేరకు శుక్రవారం ఢిల్లీలోని కమిషన్ కార్యాలయంలో ఆయన ఫిర్యాదు చేశారు. అనంతరం రాచాల మీడియాతో మాట్లాడుతూ డిసెంబర్ 4న సంధ్య థియేటర్‌లో పుష్ప2 ప్రీమియర్ షో సందర్భంగా ప్రేక్షకులను కంట్రోల్ చేయలేమని పోలీసులు చెప్పినా నటుడు అల్లు అర్జున్ రావడంతో జరిగిన తొక్కిసలాటలో ఓ మహిళ చనిపోయిందని, ఆమె కొడుకు శ్రీతేజ చావుబతుకుల మధ్య పోరాడుతున్నాడని తెలిపారు. ఈ ఘటన రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం ఉల్లంఘన అని, అల్లు అర్జున్ ఉద్దేశపూర్వక దుష్ప్రవర్తన అని పేర్కొన్నారు. పబ్లిక్ ఈవెంట్‌లకు కఠినమైన ప్రోటోకాల్ సిఫారసు చేయాలని కమిషన్‌ను కోరారు. కమిషన్‌ను కలిసిన వారిలో బిసి విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రామ్మూర్తిగౌడ్, దేసాబ్, రాఘవేందర్, అంజన్న, మహిధర్ తదితరులు పాల్గొన్నారు.

## 'భూభారతి'తో సన్న, చిన్నకారు రైతులకు న్యాయం

### షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**ప్రజాపక్షం/షాద్‌నగర్:** గడీల చట్టాలను బద్దలు కొట్టి ప్రజాపాలన చట్టాలను అందుబాటులోకి తీసుకువచ్చామని పభుత్వ రంగ సంస్థల చైర్మెన్, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వివరించారు. శుక్రవారం షాద్‌నగర్ క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ ధరణితో అన్నదాతలు ఎదుర్కొంటున్న సమస్యలను దూరం చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భూ భారతి చట్టాన్ని అందుబాటులోకి తీసుకువచ్చినట్లు వివరించారు. భూ భారతి చట్టంతో సన్న, చిన్న, పెద్ద అన్ని వర్గాల రైతులకు న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. గతంలో మాదిరిగా గ్రామీణ ప్రాంతాల్లో విఆర్ఓలు ఉండే విధంగా నూతన రెవిన్యూ చట్టాన్ని అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. తహసీల్దార్లతోపాటు ఆర్‌డిఓలకు మ్యుటేషన్ చేసే అధికారం ఇచ్చేలా నూతన ముసాయిదాను రూపొంధిస్తున్నట్లు పేర్కొన్నారు. మ్యుటేషన్ సమయంలో విచారణకు అదేశిస్తారని, తప్పుగా తెలితే మ్యుటేషన్‌ను నిలిపివేయడం జరుగుతుందని వివరించారు. పారదర్శంగా రియల్ వ్యాపారులు దందా చేసుకోవాలని, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే సహించేది లేదని హెచ్చరించారు.

### ఉద్యమకారులకు, జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు

తెలంగాణ ఉద్యమ కారులకు, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సానుకులంగా స్పంధించారని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు. 2025మార్చి నాటికి అర్హులైన జర్నలిస్టులతోపాటు ఉద్యమ కారులకు స్థలాలు గుర్తించి ఇచ్చేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో మార్కెట్ కమిటి చైర్ పర్సన్ సులోచన కృష్ణారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేత చెంది తిరుపతిరెడ్డిలు ఉన్నారు.

## సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులందరినీ పర్మినెంట్ చేయాలి

### సిపిఐ రంగారెడ్డి జిల్లాకార్యదర్శి జంగయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రవీంద్ర చారి





**ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి :** సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులందరినీ పర్మినెంట్ చేయాలని సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి డిమాండ్ చేశారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సమ్మె చేస్తున్న సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగుల చేస్తున్న సమ్మెకు సిపిఐ రంగారెడ్డి జిల్లా సమితి తరపున ఆ పార్టీ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆందోజు రవీంద్రచారి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యాశాఖలోని సమగ్ర శిక్ష మన రాష్ట్రంలో విద్యారంగ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నదని, ఇందులో పనిచేస్తున్న ఉద్యోగులను రోస్టర్, మెరిట్, రూల్ ఆఫ్ రిజర్వేషన్, రాత పరీక్ష ద్వారా జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా ఉన్న కమిటీ చే ఇంటర్వ్యూలలో ప్రతిభ ఆధారంగా ఎంపిక చేసి వివిధ స్థాయిలలో విధులు నిర్వహిస్తున్నారు. గత 18 నుండి 20 సంవత్సరాలుగా సర్వ శిక్ష ఉద్యోగులు పాఠశాల విద్య అభివృద్ధి కోసం వారి నైపుణ్యాన్ని మరియు కృషిని అందిస్తున్నారు. వీరిలో చాలామంది ఆర్థికంగా వెనుకబడిన పేద మధ్యతరగతి కుటుంబానికి చెందినవారు.వారి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం వెంటనే పర్మినెంట్ చేయాలని కోరారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని,పే స్కేల్ వర్తింపచేయాలని,ప్రతి ఉద్యోగికి జీవిత బీమా 10 లక్షలు, ఆరోగ్య బీమా 10 లక్షలు సౌకర్యం కల్పించాలని, పదవీ విరమణ చేస్తున్న వారికి రిటైర్మెంట్ బెనిఫిట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ ప్రకారం సర్వ శిక్ష ఉద్యోగులను వెంటనే రెగ్యులైజేషన్ చేయాలన్నారు. కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు, జిల్లా ఉపాధ్యక్షుడు హరి సింగ్ నాయక్, రంగారెడ్డి సర్వ శిక్ష ఉద్యోగులు నాయకులు శ్రీదేవి, బిందు గౌడ్, రాధా, రేఖా, మహేష్, అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

### ఎస్ఎస్ఎ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి : ఓరుగంటి యాదయ్య

సర్వ శిక్ష అభియాన్ (ఎస్ఎస్ఎ) ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి ఓరుగంటి యాదయ్య కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ఉద్యోగులనుద్దేశించి ఓరుగంటి యాదయ్య మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా విద్యాశాఖలో ఉద్యోగులుగా పని చేస్తున్నప్పటికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రెగ్యులరైజ్ చేయకుండా ఉండటం దుర్మార్గమన్నారు. చాలీచాలని జీతాలతో కుటుంబాలను పోషించుకోవడం కష్టంగా ఉందన్నారు. పెరుగుతున్న ధరలు ఆకాశాన్ని అంటుతున్న పాలకులు ఉద్యోగుల జీతాలను పెంచకుండా నిర్లక్ష్యంగా ఉండడం సరైనది కాదన్నారు. ఇప్పటికైనా సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ముందస్తుగా ఆటో డ్రైవర్ల అరెస్టు

**ప్రజాపక్షం/చర్లపల్లి:** ఆటో డ్రైవర్ల సమస్యలపై అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం సందర్భంగా ఆటో డ్రైవర్లను ముందస్తుగా చర్లపల్లి పోలీసులు అరెస్టు చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మెనిఫెస్టోలో ప్రకటించినట్లుగా ఆటో డ్రైవర్లకు 12వేల రూపాయలు, ఆటో డ్రైవర్లకు కార్పొరేషన్ ఇన్సూరెన్స్, ఆత్మహత్య చేసుకున్న డ్రైవర్ల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని కోరారు. అరెస్టు అయిన వారిలో కాప్రా డివిజన్ ప్రెసిడెంట్ రామాంజనేయులు, గోపాల్ నాయక్, శ్రీనివాస్, దేవరాజ్, ప్రవీణ్, అనిల్, యాదగిరి, రాజు, సురేష్, బాలరాజ్, రవి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహానగరి

## సేవాదళ్ అధ్యక్షుడికి నియామక పత్రం

**ప్రజాపక్షం/నాగారం:** నాగారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షుడిగా నియమితులైన జాలబోయిన కృష్ణ యాదవ్‌కు మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్‌రెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కష్టించి పనిచేసే వ్యక్తి కృష్ణయాదవ్ అని అన్నారు. ఈ సందర్భంగా ఆయనకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ప్రవీణ్‌యాదవ్,శేఖర్ యాదవ్,షేక్ గౌస్,తదతరులు పాల్గొన్నారు. నాగారం మున్సిపాలిటీ పరిధిలో ముస్లీం సోదరులు గౌసే పాక్కుదర్గా గ్యార్వీ షరీఫ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్‌రెడ్డి హాజరయ్యారు.



## దమ్మాయిగూడ మున్సిపల్‌లో సాధారణ సమావేశం

**ప్రజాపక్షం/దమ్మాయిగూడ:** దమ్మాయిగూడ మున్సిపాలిటీ కార్యాలయ సమావేశ మందిరంలో చైర్మన్ ప్రణీతగౌడ్ అధ్యక్షతన సాధారణ సమావేశం నిర్వహించారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు మిషన్ భగీరత పైప్‌లైన్ వేయుటకు 5లక్షలు, మున్సిపల్ యుపిఎస్ కొనుగోలుకు మున్సిపల్ సాధారణ నిధులు లక్ష, డ్రైనేజీ కోసం లక్ష, కీసర బిసి గురుకుల పాఠశాల లైట్ మరమ్మతులకు 5 లక్షలు, స్టేషనరీ, జిరాక్స్‌కు 90 వేలు, కుందన్‌పల్లి రామలింగేశ్వర కాలనీలో నర్సరీకి ఫ్రీకాస్ట్ ప్రహరీకి గ్రీన్ బడ్జెట్ 15 లక్షల పనులకు తీర్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మాదిరెడ్డి నరేందర్ రెడ్డి,కమిషనర్ నాగమణి, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆస్తిని దుర్వినియోగం చేస్తే సహించేది లేదు

### కూన శ్రీశైలం గౌడ్



**ప్రజాపక్షం/దుండిగల్ :** కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో కొంపల్లి జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల ప్రక్కన ప్రజల తాగు నీటి కోసం 2017లో నిర్మించిన వాటర్ ట్యాంకులను ఎలాంటి సమాచారం అందించకుండా కాంట్రాక్టర్ కూలగొట్టిన తీరును తీవ్రంగా ఖండించిన మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ కొంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు బైరి ప్రశాంత్ గౌడ్, అనంతరం కొంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మిత తనిఖీ చేసి విద్యార్థులకు మరుగుదొడ్లు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని హెడ్మాస్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి గ్రామ మాజీ సర్పంచ్ జిమ్మీ దేవేందర్, మాజీ ఉప సర్పంచ్ గోపాల్ రెడ్డి, ఆదిరెడ్డి మోహన్ రెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ కావాలి గోపాల్, పూర్ణచంద్రరావు, అశోక్ రెడ్డి, దశరథ్, ఆంజనేయులు ముదిరాజ్, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## టిఎస్‌యుటిఎఫ్ 6వ రాష్ట్ర విద్య మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/శామీర్‌పేట :**టిఎస్‌యుటిఎఫ్ ఆరవ రాష్ట్ర విద్యా మహాసభలను జయప్రదం చేయాలని టిఎస్‌యుటిఎఫ్ శామీర్‌పేట మండల అధ్యక్షుడు తిరుమలేష్ అన్నారు. శుక్రవారం తూంకుంట మున్సిపల్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో టిఎస్‌యూటిఎఫ్ ఆరవ రాష్ట్ర విద్య మహాసభల గోడ పత్రిక ను జిల్లా కార్యదర్శులతో కలిసి ఆవిష్కరించారు. ఈ నెల 28న నల్గొండలో జరుగబోయే మహాసభకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు దేవుజానాయక్, సత్యనారాయణ, పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయురాలు నాగశారద, ఉపాధ్యాయులు వనజ, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

## గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల అసోసియేట్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడుగా శ్రీనివాస్ ప్రభాకర్

**ప్రజాపక్షం/శామీర్‌పేట:** గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడుగా శ్రీనివాస్ ప్రభాకర్ ఎంపికయ్యా రు. శామీర్‌పేట మండలం లాల్‌గడిమలక్‌పేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎంగా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ ప్రభాకర్ ఎంపిక కావడం పట్ల ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడానికి తనవంతు కృషి చేస్తానని చెప్పారు. రాష్ట్ర, జిల్లా శాఖల సహకారంతో విద్యారంగ సమస్యలతో పాటు పాఠశాలలకు మౌళిక వసతులు కల్పించుటకు కృషి చేస్తానన్నారు. తనకు పదవీ బాధ్యతలు అప్పగించిన తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ ప్రధానోపాధ్యాయ రాష్ట్ర సంఘం అద్యక్షులు రాజగంగారెడ్డి, కార్యదర్శి గిరిధర్‌కు, కోశాధికారి తుకారం, మేడ్చల్ జిల్లా శాఖ అధ్యక్షులు శ్రీరామ్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులకు ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు.



## అదనపు కట్నం కోసం వేధిస్తున్న భర్త అరెస్టు



**ప్రజాపక్షం/తాండూరు:** భార్యను అదనపు కట్నంకోసం వేధిస్తున్న భర్త కటకటాల పాలైనాడు. తాండూరు పట్టణ పోలీసులు తెలిపి న వివరాల ప్రకారం తాండూరు పట్టణ పరిధి సాయిపూర్ తాతగుడి ప్రాంతంలో నివాసం ఉండే సారియా సుల్తానా భర్త ఎండి ఖలీల్ ఖురేషితో గత రెండు సంవత్సరాల క్రితం వివాహం జరిగిందని తెలిపారు. వారికి ఒక కుమారుడు. గత కొంతకాలంగా తన భర్త తనను అదనపు కట్నంకోసం వేధిస్తున్నాడని ఈ నెల 18న భార్య సారియా సుల్తానా తాండూరు పట్టణ పోలీసులకు ఫిర్యాదుచేసినట్లు తెలిపారు. ఈ నెల 17న తన భర్త రాత్రి తనను, తమ కుమారుడిని విచక్షణ రహితంగా కొట్టాడని, వారితో పాటు తన అత్త సుల్తాబేగం, అడపడుచులు సల్మాలతో కలసి తనను మానసికంగా, శారీరకంగా వేధిస్తున్నారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు భర్త ఎండి ఖలీల్ ఖురేషిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పర్చి, రిమాండ్‌కు తరలించారు.

**డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఆరుగురికి జరిమాన :** తాండూరు పోలీసులు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్‌లో కేసులో పట్టుబడిన ఆరుగురు వ్యక్తులకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల జరిమాన విధించారని పోలీసులు తెలిపారు. మనోహర్ అనే వ్యక్తికి వెయ్యి రూపాయల జరిమానతో పాటు ఒక రోజు జైలు శిక్ష విధించినట్లు తెలిపారు.

# అమిత్ షా అనుచిత వాఖ్యలు ఉపసంహరించుకోవాలి

### పలుచోట్ల దిష్టిబొమ్మలు దగ్ధం

**ప్రజాపక్షం/దుండిగల్ :** మొన్న రాజ్యసభలో కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా ప్రతిపక్షాలు ప్రతిరోజు అంబేద్కర్, అంబేద్కర్ అనడం ప్యాషన్ అయిందని, ఇన్ని సార్లు భగవంతుని పేరు తలిస్తే ఏడు జన్మల దాక స్వర్గం ప్రాప్తి కలిగేదని అంబేద్కర్ని కించపరిచే వ్యాఖ్యలను ఖండిస్తూ దళిత హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు ఆశీ యాదయ్య ఆధ్వర్యంలో నిజాంపేట్ లోని ఎసి కాలనీ అంబేద్కర్ విగ్రహం వద్ద అమిత్ షా అంబేద్కర్‌పై చేసిన అనుచిత వాఖ్యలకు వ్యతిరేకంగా నిరసన నిర్వహించారు. అనంతరం సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాల భజందెల శ్రీనివాస్ మాట్లాడుతూ, మొన్న రాజ్యసభలో బాబా సాహెబ్ అంబేద్కర్‌ను కించపరిచే వాఖ్యలు చేసిన కేంద్ర హోంమంత్రి భారతదేశ ప్రజలకు బేషరతు గా వెంటనే క్షేమాపణలు చెప్పాలని, అలాగే కేంద్ర ప్రభుత్వం వెంటనే అమిత్ షా ను మంత్రి మండలి నుండి భర్తరఫ్ చేయాలనీ డిమాండ్ చేశారు. బాబాసాహెబ్ రాజ్యాం గం ద్వారా అని హక్కులను కల్పించారు అని గుర్తు చేశారు. రాజ్యాంగం రచించే సమయంలో మిగతా సభ్యు లు రకరకాల నిబంధనలు పెడితే అంబేద్కర్ మాత్రం కులం, మతం, లింగ విభేదాలు లేకుండా ప్రతి ఒక్కరికి సమాన హక్కు ఉండాలని ఓటు హక్కు కలిపించారు. ఇలా అనేక హక్కులను రాజ్యాంగ నిర్మాత డా॥బాబాసాహెబ్ అంబేద్కర్ మనకి కల్పించారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో వాసు, మోహన్ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

**శామీర్‌పేట అమిత్‌షా దిష్టిబొమ్మ దగ్ధం**

అంబేద్కర్‌ను అవమానపరిచే విధం గా మాట్లాడిన అమిత్‌షా దిష్టిబొమ్మను శామీర్‌పేట మండల కేంద్రంలోని అలియాబాద్ అంబేద్కర్ విగ్రహం వద్ద దగ్ధం చేశారు. అలాగే శామీర్‌పేట మండల కేంద్రం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద నిరస న వ్యక్తం చేశారు. అమిత్‌షా బహిరంగ క్షమాపణలు చెప్పాలని మాలమహానాడు నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు సంఘం మండల అధ్యక్షుడు బొమ్మెర్ల నాగరాజు, దళిత సేనా మండల ప్రధాన కార్యదర్శి నీరుడి భాలేష్, లాల్‌గడిమలక్‌పేట అధ్యక్షుడు కైర బాలు, మాజి సర్పంచ్ కైర రమేష్, మాజి వార్డు సభ్యుడు కనకాల లింగం, నాయకులు సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

**నవాబుపేట్‌లో :** రాజ్యసభ సాక్షిగా భారత రాజ్యాంగ




నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాను వెంటనే బర్త్ రఫ్ చేసి, జాతికి బేషరతుగా మోడీ, అమిత్షాలు క్షమాపణ చెప్పాలని నవాబుపేట అంబేద్కర్ యువజన సంఘా నాయకులు అన్నారు. శుక్రవారం నవాబ్ పేట్ మండల కేంద్రంలో మండల అంబేద్కర్ యువజన సంఘ నాయ కులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ, అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అమిత్ షా చేసిన వ్యాఖ్యలు దళితుల మనోభావాలను దెబ్బ తీయడమే కాకుండా రాజ్యాంగ విలువలను ఉల్లంఘించడమే. దళితులు, అణగారిన వర్గాల కు అంబేద్కర్ పై ఉన్న అపారమైన గౌరవాన్ని తగ్గించేం దుకు బిజెపి ప్రయత్నం చేస్తుంద న్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువ జన సంఘ నాయకులు శామయ్య, ఏసు దాసు, సుధీర్, లక్ష్మణ్, రత్నం,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**కుత్బుల్లాపూర్‌లో:** భారత రాజ్యంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన వాక్యాలను వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఐ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కార్యదర్శి ఉమా మహేష్, రాష్ట్ర నాయకులు కె.యేసురత్నంలు డిమాండ్ చేశారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట చివరి బస్టాప్ వద్ద గల డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఐ, దళిత సంఘాల నాయకులు నిరసన తెలియజేశారు. అనంతరం అమిత్ షా చిత్ర పటాలను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్లమెంట్ లో కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రతి సారి అంబేద్కర్ పేరు ఎందుకు తీసుకుంటున్నారని చెప్పడం వారికి అంబేద్కర్ పైన ఉన్న వ్యతిరేకతకు నిదర్శనమన్నారు. అమిత్ షా తన వాక్యాలను ఉపసంహరించుకోకపోతే భవిష్యత్‌లో తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరించారు. ఎంజేఎఫ్ జాతీయ, రాష్ట్రానాయకులు రామస్వామి, యాకయ్యలు మాట్లాడుతూ నిం డు పార్లమెంట్‌లో అంబేద్కర్‌ను తక్కువ చేసి మాట్లాడడం వెనుకాల ఆర్.ఎస్.ఎస్, బిజెపిల కుట్ర అన్నా రు. దళితులు బిజెపి కుట్ర కోణాలను తెలుసుకోని రాజకీయ బుద్ధి చెప్పాలని, అమిత్ షా వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాములు అధ్యక్షతన కాంగ్రెస్ సీనియర్ నాయకులు సయ్యద్ రషీద్, పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షులు బాబు, ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షులు ప్రవీణ్, ఏఐటీయూసీ అధ్యక్షులు హరినాథ్, శాఖ కార్యదర్శి సహదేవ్ రెడ్డి, సీనియర్ నాయకులు వెంకటేష్, దళిత సంఘాల నాయకులు నర్సింహ, సోమన్న, సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.







## మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్‌లో ఫుడ్ పాయిజన్

### రహస్యంగా ఆసుపత్రికి తరలింపు

**ప్రజాపక్షం/నాగారం:** నాగారం మున్సిపాలిటీ పరిధిలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్,జూనియర్ కాలేజ్‌లో గురువారం రాత్రి విద్యార్థినులకు ఫుడ్ పాయిజన్ అయి అస్వస్థతకు గురుకావడంతో రహస్యంగా ఘట్‌కేసర్ ఆసుపత్రికి తరలించారని మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి తెలిపారు. చైర్మన్ చంద్రారెడ్డి గురుకుల కాలేజ్‌ని పరిశీలించేందుకు వెళ్లగా లోనికి అనుమతించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల జగిత్యాల, కీసర, ఈ రోజు నాగారం జరగడం దురదృష్టకరమని ఆయన అన్నారు. నాణ్య త లేకుంగా ఇష్టానుసారంగా భోజనాన్ని అందిస్తున్నారని, ఒక్కరిద్దరికి కాకుండా ఒకేసారి 33 మంది విద్యార్థినులకు ఫుడ్ పాయిజన్ కావడం వారు అందించిన భోజనంలోనే లోపం ఉందని ఆయన అన్నారు.

ఇక ముందు ఇలాంటివి జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మేడ్చల్ బిజెపి ఇన్‌చార్జ్ సుదర్శన్‌రెడ్డి ఆసుపత్రికి వెళ్లి విద్యార్థినిలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**సిఎం సహాయనిధి చెక్కులు అందజేత**

సిఎం సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం నాగారం మున్సిపాలిటీకి చెందిన కె రమణమ్మకు 45వేలు, స్వరూపారోజ్ కు 60వేల చెక్కును అందజేశారు. ఆపదలో ఉన్న పేదవారికి సిఎం సహాయనిధి ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మెడిటేషన్ చేయడం ద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుంది

### కళాశాల ప్రిన్సిపాల్ సురేశ్వరా స్వామి

**ప్రజాపక్షం/నవాబుపేట్ :** విద్యార్థులు పరీక్షల ఒత్తిడిని మెడిటేషన్ ప్రక్రియ ద్వారా అధిగమించవచ్చని నవాబుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సురేశ్వర స్వామి తెలిపారు. శుక్రవారం హార్ట్ ఫుల్‌నెస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్షల ఒత్తిడిని ఆదిగమించే అంశం మార్గాల గురించి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సురేశ్వర స్వామి మాట్లాడుతూ, విద్యార్థులు ఎవరూ ఒత్తిడికి లోనుకావద్దని మెడిటేషన్ ద్వారా ఒత్తిడి నుండి ఆదిగమించ వచ్చునని అన్నారు.

ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి నరేష్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ మెడిటేషన్ చేయడం ద్వారా మానసిక ప్రశాంతత చేకూరుతుందని అన్నారు. సీనియర్ ఫాకల్టీమెంబర్ మంజుల మాట్లాడుతూ, మెడిటేషన్ ప్రక్రియను ప్రతిరోజు కనీసం అరగంట సాధన చేయాలన్నారు. ఉపన్యాసకుడలు రమేష్ మాట్లాడుతూ, హార్ట్ ఫుల్‌నెస్ ఫౌండేషన్ ద్వారా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం పట్ల అభినందనలు తెలిపారు. హార్ట్ ఫుల్ సంస్థ ప్రతినిధులు నీలిమ, సుజిత మాట్లాడుతూ, మెడిటేషన్ ప్రక్రియ లను సాధన చేయడం ద్వారా పరీక్షల ఒత్తిడి నుండి ఉపశమనం లభిస్తుంది అన్నారు. వారు వివిధ మెడిటేషన్ ప్రక్రియలను విద్యార్థులతో, అధ్యాపకులతో సాధన చేయించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీనాథ్, వెంకటయ్య, జూనియర్ అసిస్టెంట్ సందీప్ కుమార్, రికార్డు అసిస్టెంట్ కీర్తి శామ్యూల్ కళాశాల సిబ్బంది సురేష్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## సెయింట్ ఆల్ఫోన్సస్ పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/అల్వాల్:** ఓల్డ్ ఆల్వాల్ లోని సెయింట్ ఆల్ఫోన్సస్ పాఠశాల 34వ వార్షికోత్సవ వేడుకలు గురువారం రాత్రి కనుల పండగగా జరిగాయి. విద్యార్థుల ఆటపాటలతో పాటు నృత్య ప్రదర్శనలతో విద్యా ప్రాంగణమంతా మార్మోగిపోయింది. కార్యక్రమానికి పాఠశాల కరస్పాండెంట్ జెరాల్డ్ శామ్యూల్ ప్రిన్సిపల్ చంద్రమోహన్‌ల ఆధ్వర్యంలో ఘనంగా ముగిశాయి. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన నోటెడ్ ఫీచర్ ఫిలిం క్యారెక్టర్ ఆర్టిస్ట్ సూర్యకుమార్ భగవాన్‌దాస్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు క్రమశిక్షణ కూడా ఎంతో అవసరం అని అది తల్లిదండ్రుల దగ్గర నుండే ప్రారంభం అవ్వాలని అప్పుడే విద్యార్థులకు విద్య బోధించడం ఉపాధ్యాయులకు సులభతరం అవుతుందని పేర్కొన్నారు. అనంతరం ఆటపాటలలో, సాంస్కృతిక కార్యక్రమాలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు, మెమొంటోలను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథిగా అమైండ్ జర్నలిస్ట్, బహుముఖ ప్రజ్ఞాశాలి అనిత శైల్వియ భగవాన్దాస్, ప్రత్యేక అతిథిగా కళలు సాంస్కృతిక నేషనల్ జడ్జ్ సుధా జైన్, తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ట్రెస్మ అల్వాల్ మండల అధ్యక్షులు హరినాథరావు, సెక్రటరీ మాధవి పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## పేదవాడికి అండగా సిఎం రిలీఫ్ ఫండ్

### చేవెళ్ళ ఇన్చార్జి పామేనా భీమ్ భరత్

**ప్రజాపక్షం/నవాబుపేట్:** మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించిన సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శుక్రవారం చేవెళ్ళ నియోజకవర్గ ఇంచార్జి పామేన భీమ్ భరత్ అందజేశారు. మండలంలోని చించల్ పేట్, ఎల్లకొండ, అర్కతల, పులుమామిడి, ఎక్మామిడి, కద్చర్ల గ్రామాలకు సంబంధించిన వారికి 4 లక్షల 22 వేల ఐదు వందల రూపాయల చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని అన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో వైద్యం, విద్యకు సీఎం పెద్దపీట వేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరీ సతీష్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి గణపురం ప్రసాద్, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు గుండాల శ్రీనివాస్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు తలారి శేఖర్, శంకర్ పల్లి మండల అధ్యక్షులు జనార్ధన్ రెడ్డి, మొయినాబాద్ మండల అధ్యక్షులు మాణయ్య, సత్యనారాయణ, వివిధ మండల సంబంధించిన మాజీ ఎంపిటిసి లు, మాజీ సర్పంచ్ లు, సీనియర్ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.




## చైన్ స్నాచర్‌లుగా మారిన క్యాబ్ డ్రైవర్లు

### వివరాలు వెల్లడించిన పేట్ బషీరాబాద్ ఎసిపి రాములు

**ప్రజాపక్షం/శామీర్‌పేట :** క్యాబ్ డ్రైవర్‌లుగా జీవనం గడుపుతున్న ఇద్దరు నిందితులు చైన్ స్నాచర్‌లుగా మారి ఓ వృద్ధురాలి మెడలోంచి బంగారు పుస్తెల తాడును లాక్కెళ్లిన ఘటనలో పోలీసులు దర్యాప్తు చేసి నిందితులను శుక్రవారం పట్టుకుని రిమాండ్‌కు తరలించారు. శామీర్‌పేట పోలీస్‌స్టేషన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పేట్ బషీరాబాద్ ఎసిపి కె రాములు వివరాలను వెల్లడించారు. డిసెంబర్ 10న మూడు చింతపల్లిలోని హరిహర దేవాలయం సమీపంలో ఓ వృద్ధురాలు పొలం వద్దకు వెళ్తుండగా ఇద్దరు దుండగులు నూనె అంజిరెడ్డి(34), సందిటి నరేందర్‌రెడ్డి(34), ఆలియాస్ నవీన్‌రెడ్డిలు స్కూటీ (టిఎస్08జెఆర్2728)పై వచ్చి వృద్ధురాలిని బెదిరించి బంగారు పుస్తెల తాడును అపహరించుకుని పారిపోయారు. శామీర్‌పేట ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్ పర్యవేక్షణలో సిసిఎస్ మేడ్చల్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సుమారుగా 600 నుంచి 700 వరకు సిసి కెమెరాలను పరిశీలించారు. చివరకు బోడుప్పల్‌లో నిందితులను పట్టుకుని అరెస్ట్ చేశామని తెలిపారు. నిందితుల స్వస్థలం కరీంనగర్, సిద్దిపేటకు చెందిన వారు కాగా వీరు మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కీసరలోని బండ్లగూడ, బోడుప్పల్‌లో నివాసం ఉంటున్నారు. నిందితులు నానక్‌రామ్‌గూడలోని వేర్వేరు ఐటి కంపెనీల్లో క్యాబ్ డ్రైవర్లుగా విధులు నిర్వహించే వారని జల్సాలకు అలవాటు పడి దొంగతనాలు చేస్తున్నారని చెప్పారు. వీరివద్ద నుంచి 5.5 గ్రాముల బంగారు చైన్, స్కూటీ, షిఫ్ట్‌డిజైర్ కారు, రెండు స్మార్ట్ ఫోన్‌లను పోలీసులు స్వాధీనపరుచుకున్నారు. నిందితులను పట్టుకోవడంలో కృషి చేసిన పోలీసులకు రివార్డులు అందజేస్తామని ఎసిపి రాములు తెలిపారు. ఈ కార్యక్రమంలో శామీర్‌పేట ఎస్‌హెచ్‌వో శ్రీనాథ్, డిఐ గంగాధర్, సిసిఎస్ మేడ్చల్ నాయుడు, ఎస్ఐలు హారిక, దశరథ తదితరులు పాల్గొన్నారు.




## టిఎస్‌జిఎమ్ రాష్ట అసోసియేట్ అధ్యక్షులుగా యాదయ్య



**ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి:** వికారాబాద్ మండల పరిధిలోని మధన్‌పల్లి గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గేజిటేట్ ప్రధానోపాధ్యాయులుగా వి, యాదయ్య విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయనను రాష్ట అసోసియేట్ అధ్యక్షులుగా నియమించారు. ఈ సందర్భంగా అయాన మాట్లాడుతూ రాష్ట అధ్యక్షులుగా నియమించినందుకు గాను టిఎస్‌జిఎమ్ రాష్ట అధ్యక్షులకు ,ప్రధానకార్యదర్శులుకు కృతజ్ఞతలు తెలుపారు. అలాగే జిల్లాలోని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ,ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానాని అన్నారు. జిల్లా శాఖల మధ్య అనుసంధానకర్తగా తన వంతు కృషి చేస్తానని తెలిపారు.



## శ్రీనిధి రుణాల పంపిణీ త్వరితగతిన పూర్తి చేయాలి: కలెక్టర్ ప్రతీక్‌జైన్

**ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి:** వికారాబాద్ కలెక్టర్ కార్యాలయంలో గ్రామీణ అభివృద్ధి అధికారి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ మాట్లాడుతూ మహిళా సంఘాలు లోను భీమా ను వినియోగించుకోవాలని తెలిపారు. 60సంవత్సరాలులోపు ఉన్నా మహిళసంఘ సభ్యులు తీసుకున్న బ్యాంక్ రుణాలకు ప్రభుత్వం తేది 14.03.2024 నుండి ఉచిత లోను సౌకర్యం కల్పించాలని ప్రమాద భీమా పథకాన్ని అమలు చేస్తుందని ఆయన తెలిపారు. లోను బీమాలు తీసుకున్న సభ్యురాలు చనిపోతే అమె యొక్క లోనుకు సంబంధంచిన ధృవీకరణ పత్రాలు మండల సమాఖ్యలో సమర్పించాలని లబ్ధిపొందాలని ఆయన సూచించారు. జిల్లాలో బ్యాంక్ లింకేజి ద్వారా ఆర్హత కలిగిన సంఘాలకు టార్గెట్ ప్రకారం రుణాలను పంపిణీ లక్ష్యంగా పనిచేయలని అన్నారు. రుణాల పంపిణీతో పాటు రీకవరీ వందశాతం పూర్తి చేయాలని తెలిపారు. ప్రతి వారం గ్రామీణ అభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో సిబ్బందితో సమీక్షంచాలని రికవరీలపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని తెలిపారు. లోన్లు తీసుకునేటప్పుడు ఏవైనా సమస్యలు ఏర్పడితే అధికారి దృష్టికి తీసుకురావలని, క్లెయిమ్‌లకు సంబంధించిన రిపోర్టు సబ్మిట్ చేయాలని అదేశించారు. లోన్లు పై అందరికి అర్థమయ్యేటట్లు తెలిపి బ్యాంక్ లింకేజి రికవరీలు 100శాతం పూర్తి అయ్యేటట్లు చూడాలన్నా రు, టూవీలర్ పైన మొబైల్ క్యాంటీన్, బ్రౌన్‌రైస్, మిల్లెట్స్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని అధికారులకు అదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామిణ అభివృద్ధి శాఖ అధికారి శ్రీనివాస్, సరోజ, ఉదయకుమారి తదితరు లు పాల్గోన్నారు.

## తుమ్మలతో బుయ్యని శ్రీనివాస్‌రెడ్డి ఆత్మీయ భేటీ



**ప్రజాపక్షం/తాండూరు:** తాండూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత బుయ్యని శ్రీనివాస్‌రెడ్డి తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కుమారుడు తుమ్మల యుగేందర్‌ను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. శుక్రవారం ఉదయం తుమ్మల యుగంధర్‌ను తుమ్మల నివాసంలో బుయ్యని శ్రీనివాస్‌రెడ్డి కలుసుకున్నారు. తుమ్మల యుగంధర్‌ను మర్యాద పూర్వకంగా కలుసుకున్న బుయ్యని శ్రీనివాస్‌రెడ్డి రాష్ట్ర రాజకీయ అంశాలు, పలు అభివృద్ధి అంశాలపై సుదీర్ఘకాలిక చర్చలు జరిపినట్లు పేర్కొన్నారు. తాండూరు నియోజకవర్గంలో చేపట్ట బోయే అభివృద్ధిపై చర్చలు జరపడం జరిగింది.

# క్రీడ



## భారత్‌తో చివరి రెండు టెస్ట్‌లకు
# ఆస్ట్రేలియా భారీ మార్పులు

ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా భారత్‌తో జరగనున్న చివరి రెండు టెస్ట్‌లకు క్రికెట్ ఆస్ట్రేలియా(సీఏ) భారీ మార్పులతో జట్టును ప్రకటించింది. జట్టులోకి కొత్తగా ముగ్గురు ఆటగాళ్లను తీసుకుంది. వరుసగా మూడు టెస్ట్‌ల్లో విఫలమైన ఓపెనర్ నాథన్ మెక్‌స్వీనీపై వేటు వేసింది. అతని స్థానంలో సామ్ కోన్‌స్టాస్ అనే యువ ఓపెనర్‌కు అవకాశం కల్పించింది. అతనికి తొలిసారి ఆస్ట్రేలియా జట్టు పిలుపు అందింది. 19 ఏళ్ల ఈ కుర్రాడు ఆస్ట్రేలియా దేశవాళీ క్రికెట్‌లో 11 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌ల్లో 42.23 సగటుతో 718 పరుగులు చేశాడు. ఇందులో 2 శతకాలతో పాటు 3 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. టాపార్డర్‌లో బ్యాటింగ్ చేయడంతో పాటు ఆఫ్ స్పిన్ బౌలింగ్ కూడా చేయగలడు.



సామ్ కోన్‌స్టాస్‌తో పాటు జై రిచర్డ్‌సన్, బ్యూ వెబ్‌స్టర్ ఆసీస్ జట్టులో చోటు దక్కించుకున్నారు. గాయంతో జోష్ హాజెల్ వుడ్ ఈ సిరీస్ మొత్తానికి దూరమయ్యాడు. అతని స్థానాన్ని జై రిచర్డ్‌సన్ భర్తీ చేస్తాడని క్రికెట్ ఆస్ట్రేలియా ధీమా వ్యక్తం చేసింది. తొలి మూడు మ్యాచ్‌ల్లో టాపార్డర్ తడబడటం తోనే మార్పులు చేశామని క్రికెట్ ఆస్ట్రేలియా చీఫ్ సెలెక్టర్ జార్జ్ బెయిలీ తెలిపాడు. చివరి రెండు మ్యాచ్‌ల్లో విభిన్నమైన లైనప్‌ను ప్రయత్నించాలనుకుంటున్నామన్నాడు. నాథన్ మెక్‌స్వీనీ గత 6 ఇన్నింగ్స్‌ల్లో 10, 0, 39, 10నాటౌట్, 9, 4 పరుగులతో దారుణంగా విఫలమయ్యాడు. ఈ 6 ఇన్నింగ్స్‌ల్లో మెక్‌స్వీనీ ఐదు సార్లు బుమ్రా బౌలింగ్‌లోనే ఔటవ్వడం గమనార్హం. డిసెంబర్ 26 నుంచి మెల్ బోర్న్ వేదికగా నాలుగో టెస్ట్ ప్రారంభం కానుండగా.. జనవరి 3 నుంచి సిడ్నీ వేదికగా చివరి టెస్ట్ జరగనుంది. మెల్ బోర్న్ వేదికగా జరిగే బాక్సింగ్ డే టెస్ట్‌తో ఆస్ట్రేలియా యువ ఓపెనర్ సామ్ కోన్‌స్టాస్ అరంగేట్రం చేసే అవకాశం ఉంది. గత మూడు మ్యాచ్‌ల్లో ఇరు జట్లు చెరో మ్యాచ్ గెలిచి 1-1తో సమంగా నిలిచాయి.

**చివరి రెండు టెస్ట్‌లకు ఆస్ట్రేలియా జట్టు**
ప్యాట్ కమిన్స్(కెప్టెన్), ట్రావిస్ హెడ్ స్టీవ్ స్మిత్, సీన్ అబాట్, స్కాట్ బోలాండ అలెక్స్ క్యారీ, జోష్ ఇంగ్లీస్, ఉస్మాన్ ఖవాజా, సామ్ కోన్‌స్టాస్, మార్నస్ లబుషేన్, నాథన్ లయన్, మిచెల్ మార్ష్, జై రిచర్డ్‌సన్, మిచెల్ స్టార్క్, బ్యూ వెబ్‌స్టర్.

# చెలరేగిన తెలుగమ్మాయి.. ఫైనల్ చేరిన భారత్!



అండర్ 19 మహిళల ఆసియా కప్ టీ20 టోర్నీలో భారత్ ఫైనల్ చేరింది. శుక్రవారం ఆతిథ్య శ్రీలంకతో జరిగిన సూపర్ 4 చివరి మ్యాచ్‌లో భారత్ 4 వికెట్ల తేడాతో విజయం సాధించింది. తెలుగు తేజం గొంగడి త్రిష(24 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్స్‌లతో 32)దూకుడుగా ఆడి భారత విజయంలో కీలక పాత్ర పోషించింది.
ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన శ్రీలంక అండర్ 19 మహిళల జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 98 పరుగులే చేసింది. భారత బౌలర్లలో ఆయుషి శుక్లా(4/10) నాలుగు వికెట్లతో సత్తా చాటగా.. షబ్నమ్ షకిల్, ద్రితీ కేసరి తలో వికెట్ తీసారు. అనంతరం భారత మహిళల జట్టు త్రిష సూపర్ బ్యాటింగ్‌తో 14.5 ఓవర్లలోనే 6 వికెట్లకు 102 పరుగులు చేసి గెలుపొందింది. త్రిషతో పాటు కమలిని(26 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 28) రాణించింది. ఈ గెలుపుతో మూడు విజయాలు, ఒక డ్రాతో సూపర్4 పాయింట్స్ టేబుల్‌లో అగ్రస్థానంలో నిలిచిన భారత్.. ఫైనల్‌కు అర్హత సాధించింది. మూడు విజయాలు ఒక ఓటమితో రెండో స్థానంలో నిలిచిన బంగ్లాదేశ్‌తో భారత్ ఫైనల్ మ్యాచ్ ఆడనుంది. ఆదివారం కౌలాలంపూర్ వేదికగా ఈ ఫైనల్ మ్యాచ్ జరగనుంది.

## ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీలో షమీ రీఎంట్రీ.. తెలుగోడికి ఛాన్స్!

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 నిర్వహణకు మార్గం సుగుమమైంది. హైబ్రిడ్ మోడల్‌లో ఈ టోర్నీ జరుగుతుందని ఐసీసీ గురువారం ప్రకటించింది. భారత్ మ్యాచ్‌లు తటస్థ వేదికగా జరుగుతాయని వెల్లడించింది. టీమిండియా స్టార్ పేసర్ మహమ్మద్ షమీ పూర్తి ఫిట్‌నెస్ సాధిస్తే ఈ టోర్నీ ఆడుతాడు. ఇంగ్లండ్‌తో టీ20, వన్డే సిరీస్‌లకే అతన్ని ఎంపిక చేసే అవకాశం ఉంది. ఆ సిరీస్‌లో సత్తా చాటితే ఛాంపియన్స్ ట్రోఫీకి ఎంపికవుతాడు. ఓపెనర్లుగా శుభ్‌మన్ గిల్‌తో పాటు రోహిత్ శర్మ ఆడనుండగా..విరాట్ కోహ్లీ, రిషభ్ పంత్, శ్రేయస్ అయ్యర్ మిడిలార్డర్‌లో బరిలోకి దిగనున్నారు. దేశవాళీ క్రికెట్‌లో నిలకడగా ఆడుతున్న శ్రేయస్ అయ్యర్ భారత జట్టులోకి రీఎంట్రీ ఇచ్చే అవకాశం ఉంది. ఆల్‌రౌండర్లుగా రవీంద్ర జడేజా, హార్దిక్ పాండ్యా, నితీష్ కుమార్ రెడ్డిలు జట్టులో చోటు దక్కించుకోనున్నారు. హార్దిక్ పాండ్యాకు బ్యాకప్‌గా నితీష్ కుమార్ రెడ్డిని ఎంపిక చేసే అవకాశం ఉంది. బ్యాకప్ ఓపెనర్‌గా, వికెట్ కీపర్‌గా కేఎల్ రాహుల్‌కు చోటు దక్కనుంది. స్పెషలిస్ట్ స్పిన్నర్లుగా అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్ ఎంపికయ్యే ఛాన్స్ ఉంది. పేసర్లుగా జస్‌ప్రీత్ బుమ్రా, మహమ్మద్ షమీతో పాటు సిరాజ్, అర్ష్‌దీప్ సింగ్‌లకు చోటు దక్కనుంది.

**ఛాంపియన్స్ ట్రోఫీ 2025కి ఎంపికయ్యే భారత జట్టు(అంచనా):**
రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ, రిషభ్ పంత్, కేఎల్ రాహుల్, హార్దిక్ పాండ్యా, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, జస్‌ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్, మహమ్మద్ షమీ, అర్ష్‌దీప్ సింగ్, నితీష్ కుమార్ రెడ్డి, శ్రేయస్ అయ్యర్

# రీల్




## కిరణ్ అబ్బవరం కొత్తసినిమా 'దిల్ రూబా'

యంగ్ టాలెంటెడ్ హీరో కిరణ్ అబ్బవరం కొత్త చిత్రానికి 'దిల్ రూబా' అనే టైటిల్ ఖరారు చేశారు. ఈ సినిమాలో రుక్సర్ ధిల్లాన్ హీరోయిన్‌గా నటిస్తోంది. 'దిల్ రూబా' చిత్రాన్ని శివమ్ సెల్యులాయిడ్స్ మరియు ప్రముఖ మ్యూజిక్ లేబుల్ సారెగమ తమ నిర్మాణ సంస్థ అయినటువంటి ఏ యాన్డ్ ఫిలిం సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.రవి, జోజో జోస్, రాకేష్ రెడ్డి,సారెగమ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. విశ్వ కరుణ్ దర్శకత్వం వహిస్తున్నారు. 'దిల్ రూబా' సినిమా టైటిల్ అనౌన్స్ మెంట్ సందర్భంగా రిలీజ్ చేసిన పోస్టర్ ఇంట్రెస్ట్ క్రియేట్ చేస్తోంది. ఈ పోస్టర్ లో కిరణ్ అబ్బవరం యూనిక్ స్టైల్, యాటిట్యూడ్ తో కనిపిస్తున్నారు. 'హిస్ లవ్, హిస్ యాంగర్..' అనే కొటేషన్ కిరణ్ అబ్బవరం క్యారెక్టర్ ను రిఫ్లెక్ట్ చేస్తోంది. లవ్, రొమాంటిక్ యాక్షన్ ఎంటర్ టైనర్ గా 'దిల్ రూబా' సినిమా ప్రేక్షకుల్ని ఆకట్టుకోనుంది. ఈ చిత్రానికి సామ్ సీఎస్ సంగీతాన్ని అందిస్తుండగా, డానియేల్ విశ్వాస్ సినిమాటోగ్రాఫర్ గా వ్యవహరిస్తున్నారు. ప్రవీణ్ కేఎల్ ఎడిటర్ గా పనిచేస్తున్నారు. 'క' సూపర్ హిట్ తర్వాత కిరణ్ అబ్బవరం చేస్తున్న చిత్రంగా 'దిల్ రూబా'పై హై ఎక్స్‌పెక్టేషన్స్ ఉన్నాయి. ఈ సినిమా ను ఫిబ్రవరి లో రిలీజ్ చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.




## ఏప్రిల్‌లో సిద్దు 'జాక్'

సిద్దు జొన్నలగడ్డ ప్రస్తుతం మంచి ఫాంలో ఉన్నారు. డీజే టిల్లు, టిల్లు స్క్వేర్ అంటూ యూత్, మాస్ ఆడియన్స్‌లో క్రేజీ ఫాలోయింగ్‌ను సంపాదించుకున్నారు. ఈయన కథానాయకుడిగా బ్లాక్ బస్టర్ డైరెక్టర్ బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో రూపొందుతోన్న తాజా చిత్రం 'జాక్'. 'కొంచెం క్రాక్' అనేది ట్యాగ్ లైన్. శ్రీవేంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్‌పై సీనియర్ ప్రొడ్యూసర్ బీవీఎస్ఎన్ ప్రసాద్ ఈ మూవీని నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో సిద్దు జొన్నలగడ్డ సరసన బేబీ ఫేమ్ వైష్ణవి చైతన్య నటిస్తున్నారు. కీలక పాత్రలో ప్రకాష్ రాజ్, నరేష్, బ్రహ్మాజీ వంటి వారు కనిపించనున్నారు. ఇప్పటికే సినిమా షూటింగ్ 80 శాతం పైగానే పూర్తయింది. శరవేగంగా షూటింగ్ చేస్తున్న చిత్రయూనిట్ తాజాగా ఓ అప్డేట్ ఇచ్చింది. ఈ చిత్రానికి సంబంధించిన రిలీజ్ డేట్‌ను మేకర్లు రిలీజ్ చేశారు. వచ్చే ఏడాది ఏప్రిల్ 10న ఈ మూవీని గ్రాండ్‌గా విడుదల చేయబోతోన్నారు. సమ్మర్ కానుకగా రాబోతోన్న ఈ సినిమా షూటింగ్ త్వరలోనే పూర్తి కానుంది. ఈ చిత్రంలో సిద్దు పాత్ర అందరినీ ఆకట్టుకునేలా ఉండబోతోంది. పూర్తి వినోదాత్మకంగా రాబోతోన్న ఈచిత్రానికి అచ్చు రాజమణి సంగీతాన్ని అందిస్తున్నారు. త్వరలోనే సినిమా ప్రమోషన్స్‌లో యూనిట్ ప్రారంభించనుంది.



## కశ్మీర్‌లో ప్రారంభమైన నాని 'హిట్-3'

నేచురల్ స్టార్ నాని సినిమా 'హిట్-3' లో మోస్ట్ ఇంటెన్స్ క్యారెక్టర్ లో కనిపిస్తున్నారు. డాక్టర్ శైలేష్ కొలను దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని యునానిమస్ ప్రొడక్షన్స్ తో కలిసి వాల్ పోస్టర్ సినిమా పై ప్రశాంతి తిపిర్నేని నిర్మిస్తున్నారు. నాని హిట్ ఆఫీసర్ గా కనిపించనున్న ఈ చిత్రం క్రైమ్ థ్రిల్లర్ గా ఉండనుంది. ఈ మూవీ న్యూ షూటింగ్ షెడ్యూల్ కాశ్మీర్‌లో ప్రారంభమైంది, ఇక్కడ టీం ఇతర కీలక సన్నివేశాలతో పాటు నాని, ఫైటర్స్ టీంతో కూడిన ఇంటెన్స్ యాక్షన్ సన్నివేశాన్ని చిత్రీకరిస్తుంది. ఇప్పటికే నిర్మాతలు సినిమా విడుదల తేదీని అనౌన్స్ చేయడమతో ప్రొడక్షన్ పనులు సజావుగా సాగుతున్నాయి. ఈ చిత్రంలో శ్రీనిధి శెట్టి కథానాయికగా నటిస్తోంది. నాని క్యారెక్టర్ ఇటీవలి గ్లింప్స్ లో చూపినట్లుగా, ఇంటెన్స్, ఫెరోషియస్ గా ఉంటుంది. తన పాత్ర టఫ్, డైనమిక్ పర్సోనకి సరిపోయేలా నాని అద్భుతంగా మేక్‌ఓవర్ అయ్యారు. మిక్కీ జె. మేయర్ సంగీతం అందిస్తున్నారు

# నిరసనలు, ఆందోళనలు
(మొదటి పేజీ తరువాయి)

పాల్గొన్నారు. కాంగ్రెస్ సభ్యురాలు ప్రియాంక గాంధీ వాద్రా సభకు హాజరయ్యారు.

**57.87 శాతం ఉత్పాదకత**

లోక్‌సభ శీతాకాల సమావేశాలు 57.87 శాతం ఉత్పాదకత జరిగినట్లు వర్గాలు తెలిపాయి. జమిలి ఎన్నికలకు సంబంధించి రెండు బిల్లులతో పాటు ఇతర ముఖ్య బిల్లులను సభలో ప్రవేశపెట్టారు. ఈ రెండు బిల్లులను శుక్రవారం పరిశీలన, విస్తృత సంప్రదింపుల నిమిత్తం సంయుక్త పార్లమెంటరీ కమిటీకి సిఫార్సు చేశారు. గత వారం భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్ల పూర్తయిన సందర్భంగా చర్చ జరిపారు. చర్చ నేపథ్యంలో అధికార, ప్రతిపక్ష బెంచీలు ఒకరునొకరు వరుసగా దాడులు చేసుకున్నారు. రాజ్యాంగంపై చర్చించేందుకు గత వారం లోక్‌సభ ఒక రోజు అదనంగా పనిచేసింది. రాజ్యాంగంపై రా జ్యాసభలో 16 గంటలు, లోకసభలో 17 గంటల పాటు చర్చ జరిగిం ది. అయితే, అరగంట లేదా తక్కువ వ్యవధిలో చర్చలు జరగలేదు. ఈ చర్చల్లో సభ్యులు లేవనెత్తిన సమస్యలపై మంత్రులు స్పందించాల్సి ఉంది. లెజిస్లేటివ్ థింక్ ట్యాంక్ పిఆర్ఎస్ ఇండియా ప్రకారం, లోక్‌సభలో 20 రోజులలో 12 రోజుల్లో 10 నిమిషాలకు మించి ప్రశ్నోత్తరాల సమయం పనిచేయలేదు. లోక్‌సభలో వాయిదా తీర్మానాల కో సం పలుసార్లు నోటీసులు అందగా, ఏ ఒక్కటీ ఆమోదించలేదు.

**అర్థవంతమైన చర్చ, విచ్ఛిన్నకర అవరోధం మధ్య తేడా గుర్తించాలన్న ధన్‌ఖడ్**

రాజ్యసభ కూడా శుక్రవారం నిరవధికంగా వాయిదా పడింది. శాసనపరమైన కార్యకలాపాల కన్నా ఎక్కువ గలభా దృశ్యాలతోనే సభ సెషన్‌ను ముగించవలసి వచ్చింది. సభ్యులు తమ ప్రవర్తనను ఒకసారి అవలోకించుకుని. అర్థవంతమైన చర్చ, విచ్ఛిన్నకర అవరోధం మధ్య తేడాను గుర్తించాలని రాజ్యసభ చైర్మన్ జగ్దీప్ ధన్‌ఖడ్ విజ్ఞప్తి చేశారు. దేశంలో జమిలి ఎన్నికల నిర్వహణకు సంబంధించిన రెండు బిల్లుల పరిశీలించే జెపిసికి రాజ్యసభ సభ్యులు 12 మందిని నామినేట్ చేయడానికి ఒక తీర్మానాన్ని ఆమోదించిన తరువాత సభ నిరవధికంగా వాయిదా పడింది. చైర్మన్ ముగింపు ఉపన్యాసం ఇస్తూ, 'మనం రాజకీయ విభేదాలు విడనాడి పార్లమెంటరీ చర్చ పవిత్రతను పునరుద్ధరించాలని మన ప్రజాస్వామ్య వారసత్వం కోరుతోంది' అని చెప్పారు. నవంబర్ 25న మొదలైన శీతాకాల సమావేశాల్లో సభ కేవలం 43 గంటల 27 నిమిషాలు పని చేసిందని, కేవలం 40.03 శాతం ఉత్పాదకత నమోదైందని ఆయన తెలియజేశారు. సభా నాయకుడు జెపి నడ్డా, ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున్ ఖర్గే, ఎన్‌డి గుప్తా, తిరుచ్చి శివ, జైరామ్ రమేష్ సహా ఇతర నేతల సూచనను పరిగణనలోకి తీసుకుని తాను ముగింపు వ్యాఖ్యలు చేస్తున్నట్లు ధన్‌ఖడ తెలిపారు. 'మన రాజ్యాంగం 75వ వార్షికోత్సవంతో ఈ సెషన్‌ను మనం ముగిస్తున్నందున తీవ్ర పునరాలోకనం చేసుకోవలసిన స్థితిని ఎదుర్కొంటున్నాం. చారిత్రక సంవిధాన్ సదన్‌లో సంవిధాన్ దివస్‌ను మనం వేడుకగా జరుపుకోవడం ప్రజాస్వామిక విలువలను పునరుద్ఘాటించడానికి ఉద్దేశించినదని, కానీ ఈ సభలో మన చర్యలు విభిన్న కథనాన్ని చెబుతున్నాయి. ఈ కఠోర వాస్తవం ఇబ్బందికరమైంది. ఈ సెషన్ ఉత్పాదకత కేవలం 40.03 శాతంగా ఉన్నది. కేవలం 43 గంటల 27 నిమిషాలు పని చేసింది. పార్లమెంటేరియన్లుగా మనం దేశ ప్రజల నుంచి తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్నాం. అది సరైనది కూడా. ఈ నిరంతర అంతరాయాలు మన ప్రజాస్వామ్య వ్యవస్థలపై ప్రజల నమ్మకాన్ని క్రమంగా హరిస్తున్నాయి' అని ధన్‌ఖడ అన్నారు. ఎగువ సభ చమురుక్షేత్రాల సవరణ బిల్లును, బాయిలర్ల బిల్లు 2024ను ఆమోదించిందని, భారత, చైనా సంబంధాలపై విదేశాంగ శాఖ మంత్రి ప్రకటన చేశారని, కానీ ఆ విజయాలను 'మన వైఫల్యాలు' క్రీనీడలోకి చేర్చాయని ఆయన పేర్కొన్నారు. 'పార్లమెంటరీ పరిశీలనకు ముందే మీడియా ద్వారా నోటీసులు అంతకంతకు ప్రచారం అవుతున్న ధోరణి, 267 నిబంధనకు పట్టుబట్టడం మన వ్యవస్థాగత గౌరవాన్ని మరింత దెబ్బ తీస్తున్నది' అని ధన్‌ఖడ చెప్పారు. ఉదయం సభ సమావేశమైనప్పుడు ప్రతిపక్ష సభ్యుల నిరసనలు చోటు చేసుకున్నాయి. ఆ గలభా నడుమ సభ వాయిదా పడింది. సభలో ప్రతిష్టంభన అంతం చేయడానికి చైర్మన్ సభా నాయకుడు జెపి నడ్డా, ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున్ ఖర్గే, వివిధ ప్రతిపక్షాల నేతలతో కూడా సమావేశం జరిపారు. సభ మధ్యాహ్నం 12 గంటలకు తిరిగి సమావేశమైనప్పుడు జమిలి ఎన్నికల బిల్లులను పరిశీలించే జెపిసికి ఎగువ సభ సభ్యులను నామినేట్ చేసేందుకు ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టవలసిందిగా న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్‌ను చైర్మన్ కోరారు. తీర్మానాన్ని సభ మూజువాణి వోటుతో ఆమోదించింది.

# ఆరోగ్యబీమా ప్రీమియంపై పన్ను కోత?
(మొదటి పేజీ తరువాయి)

బీమా ప్రీమియంపై కూడా జిఎస్‌టి మినహాయించాలని ప్రతిపాదించారు. ఐనప్పటికీ రూ.5 లక్షలకుపైగా ఎవరైనా ఆరోగ్యబీమా పాలసీలకు ప్రీమియంలు చెల్లించదలిస్తే వాటిపై మాత్రం 18 శాతం జిఎస్‌టిని కొనసాగించాలని మంత్రలబృందం నిర్ణయించింది. వీటిపై ప్రధానంగా ఈ కౌన్సిల్ సమావేశంలో చర్చ జరుగుతుంది. అత్యంత ఖరీదైన, లగ్జరీ వాచీలపై పన్నులు పెంచాలని భావిస్తున్నారు. అదేసమయంలో షూలు, ఖరీదైన రెడీమేడ్ దుస్తులపై కూడా విడిగా 35 శాతం పన్ను శ్లాబ్ వేసే ఆలోచన ఉంది. రూ.10,000 కంటే ఎక్కువ ఖరీదైన గార్మెంట్స్‌పై 28 శాతం జిఎస్‌టి విధించే అవకాశం ఉంది. ప్రస్తుతం రూ.1,000లు ఖరీదైన గార్మెంట్స్‌పై ఐదూ శాతం జిఎస్‌టి వేస్తున్నారు. అంతకంటే ఎక్కువ ఖరీదైన వస్తువులపై 12 శాతం పన్ను వేస్తున్నారు. రూ.15,000 కంటే ఎక్కువ ఖరీదైన షూ జతపై ప్రస్తుతం వసూలు చేస్తున్న 18 శాతం జిఎస్‌టిని 28 శాతానికి పెంచాలని ప్రతిపాదించారు. అదేవిధంగా సమాజానికి హాని కలిగించే టుబాకో, మద్యం, డ్రగ్స్, సాఫ్ట్ డ్రింక్స్, ఫాస్ట్ ఫుడ్స్, కాఫీ, సుగర్, గ్యాంబ్లింగ్ వంటి సమాజానికి హాని కలిగించే వస్తువులపై కూడా భారీగా పన్ను విధించే విషయంపై కూడా ఈ సమావేశంలోనే నిర్ణయం తీసుకుంటారు. అదేవిధంగా అతి ముఖ్యంగా పౌరవిమానయాన పరిశ్రమలో నిర్వహణా వ్యయంలో ఎక్కువగా ఉండే ఎవియేషన్ టర్బైన్ ఫ్యుయల్ (ఎటిఎఫ్)ను జిఎస్‌టి పరిధిలోకి తీసుకురావాలా? వద్దా? అనే విషయంపై కూడా చర్చ జరుగుతుంది. స్విగ్గీ, జొమాటో వంటి ఫుడ్ డెలివరీ ఫ్లాట్‌ఫామ్‌లపై కూడా జిఎస్‌టి రేటులో ఐదూశాతం మేరకు కోత విధించే ప్రతిపాదన ఉంది. వ్యక్తులు కొనుగోలు చేస్తే వస్తువులు, వ్యాపారావసరాలకు కొనుగోలు చేసే వస్తువులపై పన్నుతోసహా ప్రస్తుతం 18 శాతం జిఎస్‌టిని ఈ ఫుడ్ డెలివరీ ఫ్లాట్‌ఫామ్‌ల నుండి వసూలు చేస్తున్నారు. ప్రస్తుతం రోడ్లమీద తిరుగుతున్న ఎలక్ట్రికల్ వెహికిల్స్‌తోపాటు వాటి విక్రయాలపై చిన్నతరహా డీజిలు, పెట్రోలు వాహనాలపై ప్రస్తుతం ఉన్న 12 శాతం పన్నును 18 శాతానికి పెంచాలని కేంద్రం, రాష్ట్రాల నుండి సభ్యులుగా ఉన్న ఆఫీసర్ల ఫిట్‌మెంట్ కమిటీ ప్రతిపాదించే అవకాశం ఉంది. దీనివల్ల ప్రస్తుతం వినియోగంలో ఉన్న ఇవిలు, చిన్న కార్లతో సమానంగా పాత పెద్ద వాహనాలపై వసూలు చేసే జిఎస్‌టి సమానమైపోతుందని వర్గాలు తెలియజేశాయి. వస్తుసేవల పన్ను నష్టపరిహార సుంకంపై కసరత్తు చేస్తున్న మంత్రుల బృందం (జిఓఎం) నివేదికను పూర్తిచేసి తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించడానికి వీలుగా 2025 జూన్ వరకూ జిఓఎం పదవీకాలాన్ని పొడిగిస్తారు. 2026 మార్చినెలతో కేంద్రం నుండి రాష్ట్రాలకు నష్టపరిహార సుంకం చెల్లింపులు ఆగిపోతాయి. 2026 తర్వాత భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్దేశించడంకోసం కేంద్ర ఆర్థికశాఖ సహాయమంత్రి పంకజ్ చౌధరి నాయకత్వాన మంత్రులతో ఒక కమిటీని ఏర్పాటు చేస్తారు. జిఎస్‌టి అమలువల్ల రాష్ట్రాలకు జరిగే ఆదాయనష్టాన్ని భర్తీ చేయడంకోసం ఈ నష్టపరిహార సుంకాన్ని 2022 జూన్ నెల నుండీ కేంద్రం చెల్లిస్తూ వస్తోంది.

# అప్పులే తప్ప నీళ్లు రాలే...
(మొదటి పేజీ తరువాయి)

ప్రాజెక్టును ఇంజనీర్లు సైతం వ్యతిరేకించారని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అనేక నిబంధనలు తుంగలో తొక్కారని కాగ్ స్పష్టం చేసిందన్నారు. 'బిఆర్ఎస్ నాయకులు మేమే కట్టినం అంటున్నారు. కానీ, కట్టినవి పనిచేయాలి కదా?' అని కోదండరామ్ ప్రశ్నించారు. మేడిగడ్డ పనికిరాదని సిడబ్ల్యూసి ఇ ప్పటికే తేల్చిచెప్పిందని, తుమ్మిడి హట్టి వద్ద నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చే శారు. కాళేశ్వరం పనికిరాదని నిపుణులు చెప్తున్నారని ఆయన వెల్లడించారు.

**ఫార్ములా వన్ రేస్ కోసం ప్రజాధనాన్ని దుర్వినియోగం**

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఫార్ములా వన్ రేస్ కోసం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడం తప్పిదమని ప్రొఫెసర్ కోదండరామ్ విమర్శించారు. మంత్రివర్గం అనుమతి లేకుండా అలాంటి నిర్ణయం తీసుకోవడం తగదని, అప్పటి మంత్రి కె.తారకరామారావుపై చర్యలు తప్పక తీసుకోవాల్సిన అవసరముందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో టీజేఎస్ నేతలు బైరీ రమేష్, సర్దార్ వినోద్ కుమార్, రవికాంత్, నాగరాజు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.






# ఎఐఎస్‌ఎఫ్ యత్నం
(మొదటి పేజీ తరువాయి)

చేసేంతవరకు ఎఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కార్పొరేట్ కళాశాలల్లో జరుగుతున్న విద్యార్థుల ఆత్మహత్యలపై విచారణ జరిపించి ఆయా కళాశాలలను సీజ్ చేయాలన్నారు. అదేవిధంగా గురుకులాలు,సంక్షేమ హాస్టళ్లలో జరుగుతున్న ఫుడ్ పాయిజన్ లను నివారించాలని, సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేసి, భద్రతతో కూడిన పే స్కేల్ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం పోలీసులు విద్యార్థి నాయకులను అరెస్ట్ చేసి వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బానోత్ రఘురాం నాయక్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మడుపల్లి లక్ష్మణ్, బాషాబోయిన సంతోష్,ముదిగొండ మురళీ,మచ్చ రమేష్,ఎం డి అన్వర్,ప్రేమ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చైతన్య యాదవ్, అంజి, శరత్, దత్తురెడ్డి,లోకేష్, పార్థసారథి, శివ,అభిరామ్,ప్రణీత్ శ్రావణి,హరీష్,రవితేజ తదితరులు పాల్గొన్నారు.

**వామపక్ష ప్రజాసంఘాల నేతలపై పోలీసులు దాష్టీకం**




రాష్ట్రంలో ఎవరూ ఆందోళనకు పిలుపునిచ్చినా పోలీసులు మాత్రం ముందస్తు 'అక్రమ' అరెస్టులంటూ వామపక్ష ప్రజాసంఘాల నేతలపై దాష్టీకం కొనసాగిస్తూ రాజ్యాంగ హక్కులను కాలరాస్తున్నారని అఖిల భారత యువజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ధర్మేంద్ర అగ్రహం వ్యక్తం చేశారు. అక్రమ అరెస్ట్ లపై డిజిపికి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. శుక్రవారం నాచారం పోలీసులు ధర్మేంద్రను మల్లాపూర్ లో తన నివాసంలో ముందస్తు పేరుతో అరెస్ట్ చేశారు. దీంతో ధర్మేం ద్ర మాట్లాడుతూ ఎఐవైఎఫ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ఎటువం టి ప్రభుత్వ కార్యాలయాల ముట్టడి కార్యక్రమాలకు పిలుపు ఇవ్వకున్నా తనను ముందస్తూ అరెస్టు చేయడం ఏమిటాని ప్రశ్నించారు. వామపక్ష కమ్యూనిస్టు పార్టీ సిపిఐ వాటి అనుబంధ ప్రజా సంఘాలు సమాజ హితాన్ని, ప్రజా వ్యతిరేక విధానాలపై కేంద్ర, రాష్ట్ర పాలకుల తీరును నిరసిస్తూ నిరంతరం పోరాటాలు, ఉద్యమాలు నిర్వహిస్తుందని, రాజీలేని పోరాటాలు చేపడుతాయని అన్నారు. పోరాట హక్కులను గౌరవించాలని, అరెస్టులతో అణచివేత ధోరణిని కట్టడి చేయవచ్చనే దృక్పథంను మార్చుకోవాలని ధర్మేంద్ర డిమాండ్ చేశారు.




Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at D.No 1- 6-75, Suravaram Venkataram Reddy Bhavan, Subhashnagar, Mahabubnagar - 509001, Telangana State, RNI TELTEL /2018/76758 **Editor : Makkena Subbarao,** E-mail : editorprajapaksham@gmail.com